www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్




తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 307 శుక్రవారం, జూలై 18, 2025 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

# విలన్ల అరెస్ట్ క్లైమాక్స్‌లోనే

## ఢిల్లీలో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి



కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుని మాట్లాడుతోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి తగిన సూచనలు ఇవ్వాలని.. వాటిని స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులతో జరిగిన సమావేశాల అనంతరం మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.

- కెసిఆర్ కుటుంబం కడుపునిండా విషమే
- ఢిల్లీకి వెళ్లకుండా ఫామ్‌హౌజ్‌కు వెళ్లాలా
- కేంద్రంతో చర్చించకుంటే సమస్యలకు పరిష్కారమెలా
- పక్క రాష్ట్ర సిఎంతో చర్చలు జరపకుంటే ఎలా
- తుమ్మడిహట్టికోసం మహాసిఎంతో మాట్లాడుతా
- కేంద్రమంత్రికిషన్ రెడ్డి లేఖలుకాదు..ప్రణాళికతో రావాలి
- అన్ని కేసులపైనా పక్కా విచారణ జరుగుతోంది
- సిబిఐ పేరుతో రాజకీయం చేయాలనుకుంటున్న బిజెపి
- తన సవాల్ కెసిఆర్‌కే తప్ప కెటిఆర్‌కు కాదు

**న్యూఢిల్లీ,జూలై17:** పలు అంశాలపై స్పష్టత ఇచ్చారు. తన పాలనపై విమర్శలు చేసే ప్రత్యర్థులపై సూటిగా వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా బీజేపీ, బీఆర్ఎస్ నేతలపై ఘాటైన పదజాలంతో ప్రస్తావించారు. కేంద్రంతో చర్చలు జరుపకుంటే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు సీఎం. రాష్ట్రానికి సంబంధించి పలు ముఖ్యమైన అంశాలను ఢిల్లీలో కేంద్ర మంత్రులతో చర్చించామని తెలిపారు. ఇండియా, పాకిస్తాన్ మధ్యే నీటి పంపిణీపై చర్చలు జరుగుతుంటే, నేను పక్క రాష్ట్రం సీఎంతో మాట్లాడితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానని సీఎం తెలిపారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చి తీరుతామన్నారు. బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్ తప్ప పాత పథకాలన్నీ అమల్లోనే ఉన్నాయని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖలు రాయడం కాదని.. ప్రణాళికతో ముందుకు రావాలని సూచించారు. ఆయనతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు రేవంత్ తెలిపారు. నదుల అనుసంధానం కోసం కేంద్రం ప్రయత్నిస్తోంది.

మిగతాది 2లో...




## ఫోన్ ట్యాపింగ్ కేసులో నోటీసులు..



స్పందించిన బండి సంజయ్

కేసీఆర్ చేసిన పాపాల వల్ల నోటీసులు వచ్చాయన్న బండి సంజయ్

తనతో పాటు కుటుంబ సభ్యుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆరోపణ

తనకు తెలిసిన సమాచారాన్ని పోలీసులకు తెలియజేస్తానన్న బండి సంజయ్

2లో.

# క్షమాపణలు చెప్పకుంటే కోర్టుకు

## సిఎం రేవంత్‌కు కెటిఆర్ ఘాటు హెచ్చరిక

- అసత్య ఆరోపణలకు మూల్యం తప్పదు
- తనకు డ్రగ్స్ కేసులతో సంబంధాలు ఉన్నట్లు ఆధారాలు ఉన్నాయా అని ప్రశ్న
- ఆధారాలు ఉంటే బయటపెట్టాలని డిమాండ్
- అసత్య ఆరోపణలు చేసిన రేవంత్ రెడ్డిని కోర్టుకు లాగుతానని హెచ్చరిక



హైదరాబాద్,జూలై17

:తనపై అసత్య ఆరోపణలు చేసిన సిఎం రేవంత్ రెడ్డిపై కేసు వేస్తానని కెటిఆర్ అన్నారు. మీడియాతో చిట్‌చాట్ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి తనపై అసత్య ఆరోపణలు చేశారని కేటీఆర్ అన్నారు. దిల్లీలో సీఎం చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు

మిగతాది 2లో...

## హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి ఊరట

### గచ్చిబౌలి పిఎస్ కేసు కొట్టివేత




**హైదరాబాద్,జూలై17:**

తెలంగాణ హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట దక్కింది. రేవంత్ రెడ్డిపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఓ కేసును హైకోర్టు కొట్టేసింది. కాగా, సొసైటి స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించారని 2016లో రేవంత్ రెడ్డి, ఆయన సోదరుడు కొండల్ రెడ్డిపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లో పెద్దిరాజు అనే వ్యక్తి ఫిర్యాదు చేశాడు. పెద్దిరాజు ఫిర్యాదు మేరకు రేవంత్ రెడ్డి, కొండల్ రెడ్డిపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టేయాలని రేవంత్ రెడ్డి 2020లో తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు జూన్ 20న తీర్పు రిజర్వ్ చేసింది. తాజాగా గురువారంఈ కేసు తీర్పు వెల్లడించింది హైకోర్టు. ఫిర్యాదుదారుడు చేసిన ఆరోపణల్లో సరైన సాక్ష్యాధారాలు లేకపోవడంతో రేవంత్ రెడ్డిపై గచ్చిబౌలి పీఎస్‌లో నమోదైన కేసును హైకోర్టు కొట్టేసింది.

# ఆమోదయోగ్యమే

## బిసి ఆర్డినెన్స్‌పై కవిత సంచలన వ్యాఖ్యలు

- న్యాయనిపుణలుతో చర్చించే వ్యాఖ్యానిస్తున్నట్లు వెల్లడి
- బిఆర్ఎస్ వాళ్లు బిసి ఆర్డినెన్స్‌పై మొహం చాటేశారని విమర్శలు
- తీన్మార్ మల్లన్న విమర్శలను ఖండించకపోవడంపై ఆగ్రహం



**హైదరాబాద్,జూలై17:** బీఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్సీ కవిత ఊహించని షాక్ ఇచ్చారు. ఇంటిపార్టీపై కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ కరెక్టే అని.. బీఆర్ఎస్ వాళ్ళు ఆర్డినెన్స్ వద్దని చెప్తున్నారు..

మిగతాది 2లో...

# ప్రాజెక్టుకలు అసవరమైన భూ సేకరణకు మద్దతు

- పునరుత్పాదక ఇంధనాలపై సహకారం
- సౌరవిద్యుత్ ఉత్పత్తి జోన్‌లను గుర్తించాలి
- సిఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ

హైదరాబాద్,జూలై17

పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలకు తెలంగాణ ప్రభుత్వం సహకారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. తెలంగాణలోని అధిక సౌర విద్యుదుత్పత్తి సామర్థ్యం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు- చేయాలన్నారు. గ్రిడ్ స్టెబిలిటీ-, ఎనర్జీ రిలయబిలిటీలను

మిగతా 2లో...



## హెచ్‌సీఏలో అక్రమాల వెనుక బీఆర్ఎస్ నేతలు

తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సంచలన ఆరోపణలు

హెచ్‌సీఏలో అక్రమాల వెనుక బీఆర్ఎస్ నేతలు ఉన్నారన్న టీసీఏ

ఈ మేరకు సీఐడీ డీజీ చారుసిన్హాకు ఫిర్యాదు




2లో.

# విలన్ల అరెస్ట్ క్లైమాక్స్‌లోనే

(మొదటి పేజీ తరువాయి)
ఇచ్చంపల్లి నుంచి కావేరికి అనుసంధా నించాలనే ప్రతిపాదన ఉంది. ప్రతిపక్షనేత పదవి ఇవ్వాలని కేసీఆర్‌ను కేటీఆర్ అడుగుతున్నారు. దానికి కేసీఆర్ అంగీకరించడం లేదు. సొంత వివాదాలతోనే ఆ కుటుంబానికి సరిపోతోంది. కేటీఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవడం లేదు. కేంద్రం పిలిచినప్పుడు వెళ్లకుండా.. కేసీఆర్ ఫాంహౌస్‌కు వెళ్లాలా?అక్కడికి వెళ్తే సమస్యలు ఎలా పరిష్కారమవుతాయి?హైదరాబాద్‌లో లోకేశ్‌ని కేటీఆర్ చీకట్లో ఎందుకు కలిశారు? కేదార్ అనే వ్యక్తితో కలిసి కేటీఆర్ దుబాయ్‌లో డ్రగ్స్ తీసుకున్నారు. డ్రగ్స్ కలగలిపి తీసుకోవడం వల్లే కేదార్ మరణించాడు. ఆయన మరణంపై పూర్తినివేదిక ఉంది. మద్యంలో కాక్టెయిల్ విన్నాం.. డ్రగ్స్‌లో తొలిసారి కాక్‌టెయిల్ అని వింటు-న్నాం. అవసరమైనప్పుడు కేదార్ మరణానికి గల కారణాల రిపోర్టును బయటపెడతాం. ఆ రిపోర్టును అసెంబ్లీలో పెట్టడానికి సిద్ధమే. నేను చర్చిస్తానంటోంది ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో మాత్రమే.. కేటీఆర్‌తో కాదని స్పష్టం చేశారు. ఢిల్లీకి వెళ్లడం నేరంగా మాట్లాడుతున్నారు.. కేంద్రానికి సంబంధించిన అంశాలపై కేంద్రంతోనే మాట్లాడాలన్నారు. ఢిల్లీకి వెళ్లకుండా ఎక్కడికి వెళ్లాలి.. ఫామ్ హౌస్ కి వెళ్ళాలా? అని ఫైర్
అయ్యారు. 33, 34 సార్లు ఢిల్లీకి వచ్చానని.. 48 సార్లు వచ్చానని మాట్లాడుతున్నారన్నారు. తన ప్రియారిటి రాష్ట్రమని.. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ , వివాదాలను పరిష్కరించుకోవడం ముఖ్యమన్నారు. వ్యూహంతో పని చేస్తున్నామని.. గత ప్రభుత్వం సాధించనివి ఎన్నో.. తాను సాధించానన్నారు. ఢిల్లీలో కేంద్రం ఉన్నప్పుడు, ఇక్కడికి వచ్చే రాష్ట్రం కోసం మాట్లాడాలన్నారు. తాను ఎవరికైనా భయపడితే రేవంత్ రెడ్డిని కాదని ఫైర్ అయ్యారు.. రాష్ట్ర అవసరాల కోసం ఢిల్లీతోపాటు, అవసరమైతే రాష్ట్రాలకు కూడా వెళ్లాల్సి ఉంటుందన్నారు. త్వరలోనే మహారాష్ట్రకు వెళ్తామని.. నీటి ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై అక్కడ మాట్లాడుతామన్నారు.బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర జలశక్తి శాఖ ఎలాంటి చర్చలు జరగలేదని ప్రకటించిందని సీఎం తెలిపారు. అయితే, తాను ఇప్పటికే మూడు సమస్యలను పరిష్కరిం చానని పేర్కొన్నారు. మిగిలిన సమస్యలపై అధికారులు, సాంకేతిక నిపుణుల కమిటీ- చర్చిస్తుందని వివరించారు. నేను ఇంజనీర్ కాదు... సాంకేతిక అధ్యయనం తర్వాతే నిర్ణయం తీసుకుంటాం అని పేర్కొన్నారు. ప్రజలు నాకు అధికారం ఇచ్చారు.. రాష్ట్ర సమస్యలను కేంద్రానికి తీసుకెళ్లడం నా బాధ్యతని సీఎం స్పష్టం చేశారు. ఢిల్లీకి కాకుండా ఫామ్ హౌస్‌కు వెళ్తే సమస్యలు పరిష్కారం కావు అని పరోక్షంగా కేసీఆర్‌పై విమర్శలు చేశారు. నెలకు ఖచ్చితంగా రెండు సార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులతో సమన్వయం చేసుకుంటానని హామీ ఇచ్చారు.ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో అసెంబ్లీలో చర్చకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్ నాయకత్వాన్ని చెల్లెలే అంగీకరించడం లేదు. గతంలో సవాల్ విసిరితే పారిపోయారని అంటూ తీవ్ర విమర్శలు చేశారు. గంజాయి బ్యాచ్‌కి నేను భయపడను. భయపడి ఉంటే నేను రేవంత్ రెడ్డి అవుతానా? అంటూ విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్లపై మా వ్యూహం మాకుందని, కేటీఆర్ డ్రగ్స్ కేసుపై, గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుందన్నారు. విలన్లు క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారని, కేటీఆర్ లోకేష్ ల మీటింగ్ సంగతేంటని ఆయన ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి బీసీ రిజర్వేషన్లపై సవాల్ విసిరిన రేవంత్.. ఫోన్ ట్యాపింగ్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంతో కలిసి పని చేస్తామని, కేసీఆర్ సభకు రావాలన్నారు. తనపై ఉన్న కేసులపై హడావుడి చేయడం లేదని, చట్టం తన పని తాను చేసుకుంటుందన్నారు. నేను హడావుడి చేస్తే మళ్లీ మీడియానే ప్రశ్నిస్తుంది అంటూ వ్యాఖ్యానించారు. బీజేపీ సీబీఐ కేసుల పేరుతో రాజకీయాలు చేయాలని చూస్తోందని ఆరోపించారు. రెండేళ్ల తర్వాత కార్పొరేషన్ నామినే-టె-డ్ పోస్టులను మళ్లీ భర్తీ చేస్తామని సీఎం ప్రకటించారు. గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుంది. విలన్లు ఎప్పుడైనా క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారు. కాళేశ్వరం, ఫోన్ టాపింగ్, హెచ్ఎండిఏ ఎన్నో కేసులో విచారణ జరుగుతుంది. ఫోన్ టాపింగ్ కేస్ హైకోర్టు పర్యవేక్షణలో జరుగుతుంది. కేసుల వివరాలను ఎప్పటికప్పుడు హైకోర్టుకు వివరిస్తున్నాం. ప్రభాకర్ రావు ఇండియాకు ఆలస్యంగా రావడానికి కారణం కేంద్ర ప్రభుత్వమే.. కేంద్రం ఎందుకు ప్రభాకర్ రావును తీసుకురాలేదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కేసును సీబీఐకి ఇవ్వాలని కొందరు అడుగుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తులో ఏం తప్పులున్నాయో ఎత్తి చూపించండి. రాష్ట్రంలో దర్యాప్తు జరుగుతున్న పలు కేసులను ఈడీ తీసుకుంది. ఈ కేసుల విచారణలో పురోగతి ఎందుకు లేదో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పాలి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ దిల్లీకి వెళ్లవచ్చు. రాష్ట్రం కోసం ఆయన పనిచేస్తానంటే ఎవరూ అడ్డుకోరు. గతంలో డ్రగ్స్ కేసులో హైకోర్టు నుంచి స్టే తెచ్చుకుంది నేను కాదు. ఛాలెంజ్ చేయడం.. కోర్టుకెళ్లి స్టే తెచ్చుకోవడం కేటీఆర్‌కు అలవాటే. శాఖాపరమైన విచారణలు రాత్రికి రాత్రి పూర్తికావని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై మాకు వ్యూహం ఉంది. 50 శాతం రిజర్వేషన్లు వద్దని 2018లో పంచాయతీరాజ్ చట్టంలో కేసీఆర్ మార్పులు చేశారు. 2014కు ముందు
34 శాతం ఉన్న రిజర్వేషన్లను 23 శాతానికి కుదించారు. రిజర్వేషన్ల కుదింపును సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. దీనిపై అవగాహన లేకుండా చాలా మంది మాట్లాడుతున్నారు. ముస్లిం రిజర్వేషన్లు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచే ఉన్నాయి. భాజపా పాలిత రాష్ట్రాల్లోనూ వారికి రిజర్వేషన్లు అమలవుతున్నాయి. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేసిన తర్వాతే కిషన్‌రెడ్డి మాట్లాడాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

# ప్రాజెక్టుకలు అసవరమైన భూ సేకరణకు మద్దతు

(మొదటి పేజీ తరువాయి)
పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలు అధ్యయనం చేయాలని తెలిపారు. ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం ప్రభుత్వ మద్దతు అవసరమని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థలు ప్రతిపాదించిన పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలపై తెలంగాణ ప్రభుత్వ సహకారం కోరుతూ లేఖ రాశారు. బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు, ముఖ్యంగా కోల్ ఇండియా లిమిటెడ్, నేవేలీ లిగ్నయిట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం కుదుర్చుకుని, సౌర, పవన విద్యుత్ ఎ÷-లాంట్లు-, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు , బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ వంటి కీలకమైన పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులు వచ్చే మూడేళ్లలో దాదాపు రూ.10 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించనున్నాయన్నారు. తెలంగాణలోని అధిక సౌరవిద్యుదుత్పత్తి సామర్థం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను అభివృద్ధి చేయడం గురించి ప్రస్తావించారు. గ్రిడ్ స్టెబిలిటీ-, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ను అభివృద్ధి చేయడం ముఖ్యమని అన్నారు. ఈ ప్రతిపాదనలు, ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు అవసరమని కేంద్రమంత్రి లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు విజయవంతంగా అమలుకావడానికి రాష్ట్ర ప్రభుత్వం, సీపీఎస్‌యూల మధ్య నిర్మాణాత్మక భాగస్వామ్యం, సరైన సమన్వయం అత్యంత అవసరమని వెల్లడించారు. ఇందుకోసం ముఖ్యమంత్రి ప్రత్యేకమైన చొరవతీసుకోవాలని కోరుతున్నామన్నారు. పునరుత్పాదక విద్యుదుత్పత్తిలో తెలంగాణ సామర్థ్యాన్ని గుర్తిస్తూ రాష్ట్రంలో హరితాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణమైన చిత్తశుద్ధితో సహకారం అందిస్తోందని చెప్పారు. ఇది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. భారతదేశ సుస్థిర విద్యుత్ వ్యవస్థలో తెలంగాణ పాత్ర కీలకం కానున్న సందర్భంలో ఈ ప్రాజెక్టుల ప్రాధాన్యత మరింత పెరగనుందన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు-గా ఆత్మనిర్భరతతో కూడిన భవిష్యత్‌ను ఏర్పర్చుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిర్మాణాత్మక సహకారం అవసరమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.

## క్షమాపణలు చెప్పకుంటే కోర్టుకు లాగుతా

.సీఎం క్షమాపణ చెప్పకపోతే పర్యవసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని కేటీఆర్ హెచ్చరించారు. నాపై ఏదైనా డ్రగ్స్ కేసు నమోదైందా దానితో నాకు సంబంధమున్నట్లు- ఆధారాలున్నాయా దమ్ముంటే బయటపెట్టాలని సీఎంను సవాల్ చేస్తున్నానని అన్నారు. నేరుగా నా ముందు నిలబడే ధైర్యం లేక చిట్‌చాట్లు చేస్తున్నారు. ఇలా వ్యక్తిత్వ హననానికి పాల్పడటం సీఎంకు కొత్తకాదు. రేవంత్‌రెడ్డి.. మిమ్మల్ని కోర్టుకు లాగుతా. తప్పుడు ఆరోపణలకు మూల్యం చెల్లించుకోక తప్పదు. కేటీ-ఆర్‌పై సీఎం చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి హరీశ్‌రావు ఖండించారు. బనకచర్లపై సీఎం అడ్డంగా దొరికారని.. చిట్‌చాట్ పేరుతో తప్పును కప్పిపుచ్చు కునేందుకు యత్నించారని ఆరోపించారు. బనకచర్లపై తాను చేసిన సవాల్‌ను సీఎం రేవంత్ స్వీకరించలేదన్నారు. ఈ అంశంలో ఏపీకి వత్తాసు పలకడాన్ని తప్పుపడుతున్నట్లు- హరీశ్ చెప్పారు.

# బిసి ఆర్డినెన్స్ ఆమోదయోగ్యమే

(మొదటి పేజీ తరువాయి)
అది తప్పు అని కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ వాళ్ళు మెల్లగా తన దారికి రావాల్సిందే అని చెప్పారు. తాను న్యాయపరంగా అందరినీ సంప్రదించే కాంగ్రెస్ తెచ్చిన ఆర్డినెన్స్‌ను సమర్థిస్తున్నానని చెప్పుకొచ్చారు. ఇందుకోసం వారు నాలుగు రోజులు టైం తీసుకుంటారేమో అంతే అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. 2018 చట్ట సవరణ చేసి ఆర్డినెన్స్ తేవడం సబబే అని రేవంత్ సర్కార్ కు బహిరంగ మద్దతును ప్రకటించారు. న్యాయనిపుణులతో చర్చించిన తర్వాతే ఆర్డినెన్స్‌కు తాను మద్దతు ఇస్తునట్లు చెప్పారు. తనపై తీన్మార్ మల్లన్న చేసిన కామెంట్స్ కు బీఆర్ఎస్ పార్టీ రియాక్ట్ కాలేదని.. దానిని వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. హైదరాబాద్ లోని తన నివాసంలో మీడియా చిట్ చాట్ లో ఎమ్మెల్సీ కవిత ఈ వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే ఎమ్మెల్సీ కవిత, కేటీఆర్ మధ్య దూరం పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. అన్నాచెల్లాల మధ్య గ్యాప్ రావడానికి కారణాలు ఏంటి అనేది ఇప్పటికి ఇంకా తెలియరాలేదు. ఇదిలా ఉంటే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్.. కవితకు షాక్ ఇచ్చారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఇంఛార్జ్‌గా ఉన్న కవిత స్థానంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నియమించారు. కేటీఆర్ తీసుకున్న ఈ నిర్ణయం గులాబీ పార్టీలో, రాజకీయవర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కవితకు పార్టీలో, అనుబంధ సంఘాల్లోనూ ప్రాధాన్యం తగ్గుతోందంటూ సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం జరుగుతోంది. తాజాగా ఎమ్మెల్సీ కవిత.. బీఆర్ఎస్ పార్టీపై చేసిన ఆరోపణలతో ఆ పార్టీకి, ఆమెకు దూరం పెరిగినట్లు కనిపిస్తోంది. అన్నపై ఉన్న కోపంతో కవిత ఈ వ్యాఖ్యలు చేశారనే చర్చ రాష్ట్ర రాజకీయాల్లో జోరందుకుంది. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై బిఆర్ఎస్ నేతలు స్పందించకపోవడమనేది దారుణమని ఎంఎల్‌సి కవిత మండిపడ్డారు. ఈ విషయం బిఆర్ఎస్ నేతల విజ్ఞతకే వదిలివేస్తున్నానని, తన దారికి భారత రాష్ట్ర సమితి నేతలు రావాల్సిందేనని స్పష్టం చేశారు. న్యాయ నిపుణులతో చర్చించిన తరువాతనే బిసి రిజర్వేషన్ ఆర్డినెన్స్ ఒక నిర్ణయానికి వచ్చామన్నారు. రెండు బిల్లులు పెట్టాలని తొలుత డిమాండ్ చేసింది కూడా తానేనని తెలియజేశారు. బనకచర్లపై చర్చకు వెళ్లనని సిఎం రేవంత్ రెడ్డి మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారని, బుధవారం ఢిల్లీ సమావేశంలో ఎజెండాలో మొదటి అంశమే బనకచర్ల అని పేర్కొన్నారు. బనకచర్లపై చర్చే జరగలేదని రేవంత్ రెడ్డి బుకాయించడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ఎపి, తెలంగాణ ముఖ్యమంత్రుల మధ్య బనకచర్ల ప్రాజెక్టుపై చర్చలు జరిపారని తెలియజేశారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తే గోదావరి జలాలు హక్కులు తెలంగాణ రాష్ట్రం కోల్పోతుంద న్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు గోదావరి జలాలను ఎపి సిఎం చంద్రబాబు నాయుడు చేతిలో పెట్టారని దుయ్యబట్టారు. బనకచర్లతో తెలంగాణకు జరుగుతున్న నష్టం గురించి చెప్పడం లేదని కవిత చురకలంటించారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తే తెలంగాణ ఏడారిగా మారే అవకాశం ఉందన్నారు. తెలంగాణ హక్కులను చంద్రబాబు నాయుడు కాళ్ల దగ్గర తాకట్టు పెట్టారని, దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిపాలించే హక్కులేదని, తక్షణమే రాజీనామా చేయాలని కవిత డిమాండ్ చేశారు. గోదావరి రివర్ మెనేజ్‌మెంట్ బోర్డు హైదరాబాద్‌లో ఉంటే కృష్ణా రివర్ మెనేజ్‌మెంట్ విజయవాడలో ఉంటుందని విభజన చట్టంలో ఉందని చెప్పారు. రెండు నదులకు సంబంధించిన బోర్డు విషయంలో రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని చురకలంటించారు. మన భూభాగంలో ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ రిపేర్లు తెలంగాణ ప్రభుత్వం చేయాలని, ఎపి భూభాగంలో ఉన్న శ్రీశైలం ప్రాజెక్ట్ రిపేర్లు చంద్రబాబు ప్రభుత్వం చేయాలని విభజన చట్టంలో ఉందన్నారు. నదులు అనుసంధానం విషయంలో కమిటీలు ఉన్నాయని, ఇప్పుడు కొత్తగా తీసుకొచ్చింది ఏమీ లేదని కవిత మండిపడ్డారు.

# హెచ్‌సీఏలో అక్రమాల వెనుక బీఆర్ఎస్ నేతలు

**తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సంచలన ఆరోపణలు**

**హెచ్‌సీఏలో అక్రమాల వెనుక బీఆర్ఎస్ నేతలు ఉన్నారన్న టీసీఏ**


**ఈ మేరకు సీఐడీ డీజీ చారుసిన్హాకు ఫిర్యాదు**

హైదరాబాద్,జూలై17:
మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) సంచలన ఆరోపణలు చేసింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)లో అక్రమాల వెనుక వీరి హస్తముందని ఆరోపించింది. ఈ మేరకు సీఐడీ డీజీ చారుసిన్హాకు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కార్యదర్శి గురువారెడ్డి ఫిర్యాదు చేశారు. హెచ్‌సీఏ అక్రమాల్లో మరికొందరి పాత్ర ఉందని వారు ఈ ఫిర్యాదులో పేర్కొన్నారు. విచారణ జరిపి జాన్ మనోజ్, విజయానంద్, పురుషోత్తం అగర్వాల్, సురేందర్ అగర్వాల్, వంకా ప్రతాప్‌లపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో పెద్దల అండదండలతో జగన్‌మోహన్ రావు హెచ్‌సీఏ ప్రెసిడెంట్ అయ్యారని ఫిర్యాదులో పేర్కొన్నారు. క్రికెట్‌కు సంబంధం లేని రాజకీయ నేతల ప్రమేయంపై విచారణ చేయాలని సీఐడీని టీసీఏ అధికారులు కోరారు. హెచ్‌సీఏ అక్రమాల వ్యవహారంపై సీఐడీతో పాటు ఈడీకి కూడా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఫిర్యాదు చేసింది. మనీలాండరింగ్ కోణం ఉందని విచారణ జరపాలని టీసీఏ ఫిర్యాదులో తెలిపింది. ఇప్పటికే హెచ్‌సీఏ అక్రమాలపై పూర్తి వివరాలు అందజేయాలని సీఐడీనీ ఈడీ కోరింది.

# నాటో ద్వంద్వ ప్రమాణాలు

(మొదటి పేజీ తరువాయి)
రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఉక్రెయిన్‌తో శాంతి చర్చలను సీరియస్‌గా తీసుకోకపోతే ఈ ఆంక్షలు విధిస్తామని ఆయన తెలిపారు. ఈ హెచ్చరికలు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల రష్యాతో వాణిజ్యం కొనసాగించే దేశాలపై కఠిన సుంకాలు విధిస్తామని చేసిన వ్యాఖ్యలకు అనుగుణంగా ఉన్నాయి.భారత్, రష్యా నుంచి డిస్కౌంట్ ధరలకు చమురు కొనుగోలు చేస్తూ, దేశీయ ద్రవ్యోల్బణాన్ని నియంత్రణలో ఉంచడంతో పాటు, ఆర్థిక వృద్ధిని నిలకడగా కొనసాగిస్తోంది. భారత్ 80 శాతం చమురు మరియు 50 శాతం సహజవాయువు దిగుమతులపై ఆధారపడుతుంది. ఈ నేపథ్యంలో, భారత్‌కు ఇంధన భద్రత కీలకం. అయితే, నాటో సభ్య దేశాలైన టర్కీ, హంగరీ, స్లోవాకియా వంటి దేశాలు కూడా రష్యా నుంచి ఇంధన దిగుమతులు చేస్తున్నాయని, వీటిపై నాటో మౌనంగా ఉంటోందని భారత్ గుర్తు చేసింది. ఈ ద్వంద్వ ప్రమాణాలపై జైస్వాల్ ప్రత్యేకంగా హెచ్చరించారు.కేంద్ర ఇంధన మంత్రి హర్దీప్ సింగ్ పురీ గతంలో, రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడం వల్ల

# సచివాలయ పోచమ్మ ఆలయంలో ఘనంగా బోనాలు



**హైదరాబాద్,జూలై17:**
డా.బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సంఘం, నల్ల పోచమ్మ దేవస్థానం ఆలయ కమిటీ- ఆధ్వర్యంలో ఉత్సవ ఊరేగింపు, బోనాల సమర్పణ తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సచివాలయం సమీపంలో ఉన్న నల్ల పోచమ్మ దేవాలయంలో పలువురు సచివాలయ అధికారులు, సచివాలయ సిబ్బంది పూజలు నిర్వహించారు. సచివాలయం ప్రాంగణం నార్త్ గేట్ నుండి ప్రారంభమైన ఉత్సవాల ఊరేగింపు బాహుబలి గేట్, సౌత్ గేట్ ద్వారా పోచమ్మ దేవాలయం వరకు కొనసాగింది. ఈ ఊరేగింపులో డప్పు విన్యాసాలు, పోతరాజుల ప్రదర్శనలతో పలు కళారూపాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో తెలంగాణ సెక్రటేరియట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షులు గిరి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు నవీన్ కుమార్, లావణ్య లత, జనరల్ సెక్రటరీ ప్రేమ్, అదనపు కార్యదర్శి రాము భూక్య, ఆలయ కమిటీ- అధ్యక్షులు శ్రీనివాస రావు తదితరులు హాజరయ్యారు.



# ఫోన్ ట్యాపింగ్ కేసులో నోటీసులు..



హైదరాబాద్,జూలై17:
మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన పాపాల కారణంగానే ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ (ప్రత్యేక దర్యాప్తు బృందం) నుంచి తనకు నోటీసులు వచ్చాయని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ నెల 24న ఫోన్ ట్యాపింగ్ కేసులో వాంగ్మూలం ఇవ్వాలంటూ జూబ్లీహిల్స్ ఏసీపీ ఆయనకు లేఖ రాశారు. స్టేట్‌మెంట్ ఇవ్వడానికి హైదరాబాద్‌లోని లేక్ వ్యూ అతిథి గృహానికి రావాలని సూచించారు.
ఈ లేఖపై బండి సంజయ్ స్పందిస్తూ, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పోలీసుల నుంచి తనకు నోటీసులు వచ్చినట్లు

# నేడు మంత్రి-సీతక్క పర్యటనను విజయవంతం చేయగలరు

**వెంకటాపూర్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేస్తున్న మంత్రి కి స్వాగతం సుస్వాగతం.**
**వెంకటాపూర్ మండల పార్టీ అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ**



**ములుగు( వెంకటాపూర్ ) ప్రతినిధి జూలై 17 ,(పీపుల్స్ న్యూస్):**నేడు వెంకటాపూర్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు 1)9. గంటలకు జవహర్ నగర్ సిసి రోడ్ ఓపెనింగ్. 2)లక్ష్మీదేవిపేట గ్రామంలో ఉదయం:10 గం.లకు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం 3) 11.గం.బురుగుపేట మారేడు కొండ నీటి విడుదల కార్యక్రమం.5) 11.30గం. నారాయణపూర్ గ్రామంలో సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడానికి విచ్చేస్తున్న తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ–శిశు సంక్షేమశాఖ మంత్రి .Dr.దనసరి. అనసూయ (సీతక్క) కి మండలంలోని అన్ని గ్రామాల నాయకులు,కార్యకర్తలు, మహిళా సోదరీమణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాము.

# మృతుల కుటుంబాలకు మంత్రి సీతక్క పరామర్శ



**ములుగు (వెంకటాపూర్) ప్రతినిధి జూలై 17 (పీపుల్స్ న్యూస్):** వెంకటా పూర్ మండలం రామాంజాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ బుర్ర సమ్మయ్య తల్లి ప్రథమ వర్ధంతితో పాటు అదే గ్రామానికి చెందిన డాక్టర్ రాజమౌళి తండ్రి రాగుల రాజయ్య దశ దినకర్మ సైతం గురువారం జరిగాయి.కాగా, వేరు వేరుగా జరిగిన ఈ కార్యక్రమాలకు మంత్రి సీతక్క హాజరై చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క వెంట భద్రాచలం ఏమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్ రావు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి మల్లాడి రాం రెడ్డి ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, బ్లాక్ కాంగ్రెస్ ములుగు అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, వెంకటాపూర్ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్ తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, వేముల చంద్రాకర్ రెడ్డి, దొంతరవేన కుమార్, మిల్కూరి ఐలయ్య, మామిడి శెట్టి కోటి, మారం సుమన్ రెడ్డి, కట్టేకోళ్ల వెంకటేష్, నల్ల కోటి, చెన్నోజు శ్రీను, జంగిలి రవి, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు చేపట్టే లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ములుగు ప్రతినిధి జూలై 17 (పీపుల్స్ న్యూస్ ):**గురువారం ఒక ప్రకటన లో తెలిపారు.జిల్లా లోని ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు చేపట్టే లబ్దిదారులు ఉచిత ఇసుక కోసం సంబంధిత పంచాయితి సెక్రటరీల ద్వారా ఎం పి డి ఓ కార్యాలయం లో బుక్ చేసుకోవాలని, ఒక ఇంటి నిర్మాణం కోసం 25 క్యూబిక్ మీటర్ల ఇసుకను ఉచితంగా పొందవచ్చని కలెక్టర్ తెలిపారు.ఇసుక తోలకాలకు సంబంధించి కొంత మంది ట్రాక్టర్ల యజమానులు రిజిస్ట్రేషన్ ను చేసుకున్నారని, వాళ్ల ద్వారా లేదా స్వంత ట్రాక్టర్ ద్వారా ఇసుక తొలకాలు జరపాల్సి ఉంటుందని తెలిపారు. ఇతర వ్యక్తుల ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తే వాహనాన్ని సీజ్ చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఎక్సైజ్ సూపరింటెండెంట్ దంపతుల పూజలు





**ములుగు (ఘనపూర్) ప్రతినిధి జూలై 17 (పీపుల్స్ న్యూస్):**కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో గురువారం భూపాలపల్లి, ములుగు జిల్లాల ఎక్సైజ్ సూపరింటెండెంట్ వేముల శ్రీనివాస్ రజిని దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అర్చకులు నాగరాజు వారిని శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

**పలు వ్యాపారుల్లో మహిళలు ఆర్థికంగా ఎదుగాలి.**
**మహిళల పేరు మీదే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు.**
**మహిళా సంఘాలలో నూతన సభ్యులను చేర్పించాలి.**
**మంత్రి సీతక్క**











**ములుగు ప్రతినిధి జూలై 1(పీపుల్స్ న్యూస్) :**రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ రూపొందించి ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తున్నదని, మహిళలు ఆర్థికంగా లబ్ధి పొందడానికి ప్రతి మహిళను సంఘాలలో సభ్యులుగా చేర్పించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్‌లో రాష్ట్ర పంచాయ తీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క , భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అదనపు సి ఈ ఓ సేర్ఫ్ పి. కట్యాయని దేవి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలిసి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద చెక్కులను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఇందిరమ్మ కళలను నెరవేర్చడానికి పలు పథకాలను అమలు చేయడం జరుగుతుందని,మహిళా జీవితాల్లో వచ్చిన మార్పును గుర్తు చేసుకుంటూ సంబరాలు చేసుకునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నామని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా సంఘాలకు దాదాపు 26 వేల కోట్ల రూపాయలు బ్యాంక్ లింకేజ్ రుణాలు పంపిణీ చేశామని అన్నారు.రాష్ట్రంలోని మహిళా సంఘాలకు లక్షల కోట్లు కేటాయించడంతో పాటు వడ్డీ రుణమాఫీ చేసిన ఘనత తమదేనని, మహిళలు అన్ని రంగాలలో రాణించడానికి పలు సంక్షేమ ఫలాలను అమలు చేయడంతో పాటు పలు రంగాలలో రాణించడానికి ప్రత్యేక కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల కన్నా ప్రైవేట్ రంగంలో పలు వ్యాపారంలో మహిళలు రాణించడానికి అవకాశం ఉందని, ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ములుగు జియోజకవర్గం లో 9 మండల సమాఖ్యలు, 330 గ్రామ సమాఖ్యలు, 6 వేల 904 స్వయం సహాయక సంఘాలు, 69,736 స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొంటున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా కృషి చేయడానికి బ్యాంకు లింకేజీల ద్వారా 2024- 25 ఆర్థిక సంవత్సరంలో 249.07 కోట్ల రూపాయల రుణాలను అందించడం జరిగిందని, 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను 618 స్వయం సహాయక సంఘాలకు 54.79 కోట్ల రుణాలను అందించడం జరిగిందని వివరించారు. బ్యాంకుల ద్వారా రుణాలు పొందిన 5109 స్వయం సహాయక సంఘాల లోని సభ్యులకు మహిళా 884.53 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను అందించడం జరిగిందని, 5212స్వయం సహాయక సంఘాల లోని 52615 మంది సభ్యులకు 10 కోట్ల 74 లక్షల వడ్డీ లేని రుణాలను మహిళా శక్తి సంబరంలో అందించడం జరిగిందని తెలిపారు. మహిళల ఆర్థిక స్వలంబం కోసం ఇప్పటికే ఆర్టీసీ బస్సులను అందజేయడంతో పాటు లోన్ బీమా పథకం, ప్రమాద బీమా పథకం ఏర్పాట్లు, కొత్త సంఘాల ప్రారంభం, స్త్రీ నిధి రుణాలు అందజేయడం, మైక్రో ఎంటర్ప్రైజెస్, పాడి గేదెల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, పౌల్ట్రీ మదర్ యూనిట్, సంచార చేపల విక్రయ కేంద్రం, వ్యవసాయ అనుబంధ జీవనోపాధి కల్పన కోసం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లో ఏర్పాటు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాట్లు తదితర కార్యక్రమాలను మహిళా సంఘాల చే నిర్వహించడం జరుగుతుందని వివరించారు. గతంలో ఎన్నడు లేని విధంగా మహిళలు అన్ని రంగాలలో ఆర్థిక అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిక్షత తో ఉందని మంత్రి తెలిపారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ వంటి వివిధ వ్యాపారాలు చేయడం వల్ల నెలకు మహిళలకు అదనపు ఆదాయం లభిస్తుందని అన్నారు. ఆర్టిసి కు పెట్టిన అద్దె బస్సు ద్వారా నెలకు 75 వేల రూపాయల ఇస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు అందించిన రుణాలు 99 శాతం తిరిగి చెల్లిస్తున్నామని అన్నారు. బ్యాంకులు నేడు మహిళా సంఘాలకు క్యూ కట్టి రుణాలు అందిస్తున్నారని మంత్రి తెలిపారు. మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల అందిస్తున్నామని అన్నారు. మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు లోన్ బీమా అమలు అవుతుందని అన్నారు. 60 సంవత్సరాల నిండిన వారిని కూడా మహిళా సంఘాలలో చేర్చాలని, 15 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళ సంఘంలో ఉండేలా చూడాలని అన్నారు. మహిళా సంఘం సామాజిక భరోసాగా పని చేయాలని అన్నారు.మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆ కుటుంబం ఎదగడానికి దోరపడుతుందని ప్రతి మహిళ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం.భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు.మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు.ఈ సందర్భంగా భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డి లేని రుణాలను ప్రజా ప్రభుత్వం లో పునరుద్ధరించామని అన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉండాలని లక్ష్యంతో ఇందిరమ్మ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు.పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. మహిళల ఆశీర్వాదం ఉంటే ప్రభుత్వం చల్లగా ఉంటుందని అన్నారు .ప్రభుత్వ పథకాలతో జిల్లాలో మహిళలు అభివృద్ధి. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం లక్ష రూపాయల ఆర్థిక సాయం.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను జిల్లాలో విజయవంతంగా అమలు చేస్తున్నామని, మహిళా సంఘాల్లో ఉన్న మహిళలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన మహిళలు ఆర్థికంగా పెట్టుబడి పెట్టని పరిస్థితిలో ఉన్న మహిళలకు లక్ష రూపాయల ముందస్తు రుణాలను ముందస్తు అందజేస్తున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి కలెక్టరేట్, రామప్ప, ఐటీడీఏ, బోగత జలపాతం, జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ముందు మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేశామని, రానున్న రోజులలో లక్నవరం, బ్లాక్ బెర్రీ పర్యటక ప్రాంతంలో ఏర్పాటు చేస్తామని అన్నారు. జిల్లాలోని మహిళా సంఘాల మహిళలకు ఇప్పటివరకు 300 కోట్ల రూపాయల రుణాలను మంజూరు చేయగా, 10 కోట్ల రూపాయల వడ్డీ రుణాలను వారి ఖాతాలోని జమ చేయడం జరిగిందని వివరించారు. రానున్న రోజులలో పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న ములుగు జిల్లాలో మహిళలు అన్ని రంగాలలో ఆర్థికంగా ఎదగడానికి వినూత్న కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.అనంతరం ఇంద్ర మహిళా శక్తి సంఘ సభ్యులకు వడ్డీ లేని రుణాల చెక్కులు,లోన్ భీమా, ప్రమాద చెక్కులను పంపిణీ చేసారు.మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో 4 గురికి కుట్టు మిషన్లను మంత్రి సీతక్క అందచేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, సంబంధిత అధికారులు, మండల సమాఖ్య సభ్యులు, ఏ.పి.ఎం.లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల్లో అనుమతులు లేని రోడ్డు నిర్మాణం పనులపై నిలుపుదల చేయాలి








**కుత్బుల్లాపూర్, జూలై 17 , (పీపుల్స్ న్యూస్ ) :** ప్రైవేట్ వెంచర్లైన రుద్ర/జేఎన్ఎస్ కన్స్ట్రక్షన్ కోసం దుండిగల్ మున్సిపల్ కమిషనర్ సర్వే చేసి హొద్దులు గుర్తించాలని ఆకుల సతీష్ అన్నారు. దుండిగల్ మున్సిపల్ పరిధిలో బౌరంపేట, సర్వే నంబర్ 166/1,3 లావణ్య పట్టా భూమి నుంచి రెవెన్యూ అధికారుల నుంచి ఆనుమతులు లేకుండా సుమారు 5 ఎకరాల పైచిలుకలో ప్రవేట్ వెంచర్ 40 ఫీట్ల రోడ్డు నిర్మాణం జరుగుతున్న రెవెన్యూ మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకుండా ప్రత్యక్షంగా పరీక్షంగా సహకరిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని దుండిగల్ ఎంఆర్ఓ , మున్సిపల్ కమిషనర్ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏంబరి ఆంజనేయులు మాట్లాడుతూ ప్రవేటు వెంచర్ల కోసం అధికారులు రోడ్ల నిర్మాణానికి సహకరించడం బాధాకరమని అన్నారు. ప్రజా అవసరాలకు ఇబ్బంది కలిగిస్తున్న మల్లంపేట నుండి బాచుపల్లి వారికి మాస్టర్ ప్లాన్ రోడ్డు వేయడానికి సహకరించరు గాని ప్రైవేట్ రోడ్లకు ఎలా సహకరిస్తారని నిలదీశారు. ఎమ్మార్వో కి లెటర్ రాయడం, రెవెన్యూ అధికారులు సర్వే చేసి సహకరించడంతో ప్రభుత్వ సర్వే నెంబర్లు అయినా 166/1,3 నందు దాదాపు 5 ఎకరాల స్థలంలో కలెక్టర్ ఎన్ఓసి లేకుండానే వెంచర్ వారే రోడ్డు నిర్మాణ పనులు బౌన్సర్ చేస్తున్నారంటే మున్సిపల్ రెవెన్యూ అధికారుల సహకారం లేకుండా ఎలా జరుగుతుందన్నారు. సర్వే నంబర్ 166/3 నందు ఫిబ్రవరిలో రైతులకి చిన్న నిర్మాణానికి నోటీస్ ఇచ్చి కూల్చి వేసిన ఎమ్మార్వో ఇంత పెద్ద రోడ్డు నిర్మాణం జరుగుతుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఆకుల సతీష్ మాట్లాడుతూ మల్లంపేట నుంచి బాచుపల్లి వరకు , బరంపేట్ నుండి ప్రగతి నేర వారికి మాస్టర్ ప్లాన్ రోడ్డు ఉన్న దాని ఏర్పాటు చేయడానికి శ్రద్ధ చూపని కమిషనర్ ప్రవేటు వెంచర్ వారి కోసం ఎమ్మార్వో కి లెటర్ రాయడం అర్థమేంటని ప్రశ్నించారు. అనుమతులు లేని ప్రభుత్వ భూమిలో నుంచి ప్రైవేట్ వెంచర్ రోడ్డు నిర్మాణానికి సీఎంఒ ఆఫీస్ నుంచి ఫోన్లో వచ్చాయని చెప్పుకోవడం విడ్డూరమన్నారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు నిర్మాణ పనులకి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆఫీస్ వారు ఎలా సహకరిస్తారని? ఒకవైపు ముఖ్యమంత్రి ప్రభుత్వ భూములను కాపాడాలని హైడ్రా ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటుంటే మరొకవైపు వెంచర్ రోడ్డు కోసం ఒక కాంగ్రెస్ నాయకుడు సీఎం ఆఫీస్ పేరు చెప్పి పనులు చేయడం విడ్డరంగా ఉందన్నారు. తక్షణమే ప్రభుత్వ భూముల్లో అనుమతులు లేని రోడ్డు నిర్మాణం పనులపై నిలుపుదల చేయడమే కాకుండా రుద్ర , జెఎన్ఎస్ కన్స్ట్రక్షన్ పై చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకుండా సహకరిస్తున్న దుండిగల్ కమిషనర్/ ఎంఆర్ఓ పై శాఖ పరంగా చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలి డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, చందు, రాజు, శ్రీనివాస్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డినగర్ లో ఘనంగా ఆషాడ మాస బోనాలు



**కుత్బుల్లాపూర్, జూలై 17, (పీపుల్స్ న్యూస్ ) :** ఆషాడంమాసం బోనాల పండుగ సందర్భంగా గాజుల రామారం మల్లారెడ్డి నగర్ -1 లోని శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ని రాష్ట్ర ప్రభుత్వ టూరిజం ,. సంస్కృతిక శాఖ సలహాదారులు దరువు అంజన్న దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆషాడ మాస అమ్మవారి బోనాలు తెలంగాణ సంస్కృతి , సంప్రదాయా లకు ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి నగర్ కాలనీ అధ్యక్షులు వై. పద్మగిరి, ప్రధాన కార్యదర్శి, డి సికిందర్ రావు, మల్లారెడ్డి నగర్ కాలనీ ఆలయ కమిటీ సభ్యులు ఎన్ ఓంకార్ రెడ్డి, సి. శివరాజ్, హనుమంత్ రెడ్డి, రామ్ రెడ్డి, కృష్ణారెడ్డి, దయాకర్ రెడ్డి, తెలంగాణ సాయి, ఏ వి రావు, రమేష్, నారాయణ్ణయుడు, రవిచంద్ర, పెంటేష్, తదితరులు పాల్గొన్నారు

# వల్లభనేని వంశీకి సుప్రీం షాక్ ముందస్తు బెయిల్ రద్దు

**హైదరాబాద్:** అక్రమ మైనింగ్ కేసులో వైసిపి మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు పక్కన పెట్టింది. ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ను జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ సతీష్ చంద్రశర్మ ధర్మాసనం అనుమతి ంచింది. రాష్ట్ర ప్రభుత్వ వాదనలు వినకుం డా ముందస్తు బెయిల్ ఇవ్వడాన్ని సర్వోన్నత న్యాయస్థానం తప్పుపట్టింది. ఈ పిటిషన్పై తాజాగా విచారణ చేపట్టాలని ఆదేశించింది. కేసు మెరిట్స్లోకి, పీటీ వారెంట్లోకి వెళ్లడంలేదని పేర్కొంది.

## తిరుపతిలో కల్వర్టు వద్ద తాపీగా కూర్చున్న చిరుత

**తిరుపతి, జులై 17:** తిరుపతిలో చిరుత పులి (సంచారం కలకలం రేపింది. అలిపిరి - జూపార్క్ రోడ్డులో చిరుత సంచరిస్తోంది. తెల్లవారుజామున 5:30 గంటల ప్రాంతంలో కల్వర్టు వద్ద చిరుత కనిపించింది. అటవీశాఖ ఏర్పాటు చేసిన ఇనుప కంచె దాటుకుని మరీ చిరుత రోడ్డుపైకి వచ్చింది. రోడ్డుపై చిరుత ఉండటాన్ని చూసిన వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. దీంతో చిరుత ఉన్న వైపుకు కాకుండా ఒకే రోడ్డుపై మాత్రమే వాహనదారులు రాకపోకలు సాగించారు. చాలా సేపటి వరకు కూడా చిరుత ఆ ప్రాంతంలోనే తాపీగా కూర్చున్నట్లు సమాచారం. మరోవైపు కొందరు వాహనదారులు చిరుతను తమ మొబైల్లో చిత్రీకరించారు. ప్రస్తుతం ఈ వీడియోలు వైరల్గా మారాయి.కొంత మంది ప్రయాణికులు చిరుత సంచారం గురించి పోలీసులకు, అటవీ శాఖ సిబ్బందికి సమాచారం అందించారు. గత వారం రోజులుగా ఎస్వీ యూనివర్సిటీ, వేదిక్ యూనివర్సిటీ, అగ్రికల్చరల్ యూనివర్శిటీ పరిసరాలలో చిరుత సంచరిస్తున్నట్లు గుర్తించారు. దీంతో విద్యార్థులు ఆందోళన చెందారు. ఈ క్రమంలో వేదిక్ యూనివర్సిటీ వద్ద ఓ చిరుత బంధించడంతో విద్యార్థులు కాస్త ప్రశాంతంగా ఉన్నారు. తిరిగి ఇప్పుడు మళ్లీ చిరుత సంచారంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. చిరుతను బంధించాల్సిగా అటవీ శాఖ అధికారులను కోరుతున్నారు. ఈ క్రమంలో చిరుతను పట్టుకునేందుకు ఫారెస్ట్ అధికారులు బోన్ ఏర్పాటు చేశారు.

# విశ్వాసం లేని కుక్క.. ఆ నేతపై బుద్దా వెంకన్న సంచలన వ్యాఖ్యలు

**విజయవాడ:** మాజీ మంత్రి పేర్ని నాని, కొడాలి నానిపై టీడీపీ నేత బుద్దా వెంకన్న తీవ్ర విమర్శలు చేశారు. పేర్ని నాని విశ్వాసం లేని కుక్క అంటూ దూషించారు. రేషన్ బియ్యం బొక్కేసింది నిజం కాదా? స్థలాలను కబ్జా చేసింది వాస్తవం కాదా? అంటూ మండిప డ్డారు. దసరా ఉత్సవాల సమయంలో పులి వేష గాళ్ల తరహాలో పేర్ని నాని వ్యవహారి స్తున్నారని ఫైర్ అయ్యారు. జగన్ డైరెక్షన్లో పేర్ని నాని, కొడాలి నాని, వల్లభనేని వంశీ, జోగి రమేష్ నీచంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.వీరంతా జనాల వద్ద మామూళ్లు వసూళ్లు చేసి కోట్లాది రూపాయలు దోచుకున్న వ్యక్తులు అని నిప్పులు చెరిగారు. రప్పా రప్పా అంటారా.. మీకు సిగ్గు శరం ఏమైనా ఉందా? అని తీవ్ర విమర్శలు చేశారు. మా నాయకుడు అరగంట సమయం ఇస్తే మీ సంగతి ఏమిటో తేలుస్తామని బుద్దా వెంకన్న సీరియస్ అయ్యారు. మీ అరా చకాలను అడ్డుకుని ధైర్యంగా నిలబడ్డ వ్యక్తులం తామని, మీలాగా డబ్బులు పుచ్చుకుని నోరు పారేసుకునే వాళ్లం కాదని అన్నారు. మా నాయకుడి కోసం మా ప్రాణాలు అయినా ఇస్తామని వ్యాఖ్యానించారు.ఇంకొక సారి చంద్రబాబు, లోకేష్ లను అవమానంగా మాట్లాడితే సహించేది లేదని వార్నింగ్ ఇచ్చారు. జగన్ ఇప్పుడు బిసిల మీద కపట ప్రేమ చూపుతున్నాడని, మాచర్లలో నా మీద దాడి జరిగితే అప్పుడు బీసిలు గుర్తు లేదా? అని ప్రశ్నించారు. నా పై దాడి చేసిన కిషోర్కు మున్సిపల్ ఛైర్మన్ ఇచ్చారని అన్నారు. చంద్రయ్యను దారుణంగా చంపితే హంతకులను అరెస్టు చేయలేదే? ఇప్పుడు నువ్వా బీసీల గురించి మాట్లాడేది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఉచిత గ్యాస్ సిలిండర్ల కోసం డబ్బు ముందే కట్టే పనిలేదు

**గుంటూరు జిల్లా :** ఏపీలోని కూటమి సర్కార్ దీపం 2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ విధానంలో కీలక మార్పు తీసుకొచ్చింది. ఇప్పటి వరకూ లబ్ధిదారులు సిలిండర్ బుక్ చేసుకుని ముందుగా డబ్బులు చెల్లించాల్సి వచ్చేది. ఆ తరువాతే రాయితీగా ప్రభుత్వం ఇచ్చే సొమ్ము బ్యాంకు ఖాతాల్లో జమవుతూ ఉండేది. ఇకపై ఆ విధానం పూర్తిగా మారనుంది. లబ్ధిదారులు సిలిండర్ బుక్ చేసిన వెంటనే, తగిన రాయితీ మొత్తం ప్రభుత్వమే లబ్ధిదారుల డిజిటల్ వాలెట్ లేదా బ్యాంక్ ఖాతాలో ముందుగా జమ చేస్తుంది. ఆ డబ్బులతో వారు గ్యాస్ ఏజెన్సీకి చెల్లించవచ్చు. అంటే%Ô% ఇకపై ఒక్క రూపాయి కూడా ముందుగా చెల్లించాల్సిన అవసరం లేదు. ఇది మహిళలకు కొంత మేరకు ఆర్థిక ఊరట కలిగించే మార్గంగా భావిస్తున్నారు.ఈ మార్పును ప్రస్తుతం ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లోని ఆరు గ్యాస్ ఏజెన్సీల పరిధిలో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. ఇది విజయవంతమైతే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న గ్యాస్ ఏజెన్సీల సహకారంతో ఈ పైలట్ ప్రాజెక్ట్ చేపట్టినట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.ప్రస్తుతం అర్హులకు కూటమి ప్రభుత్వం ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు అందిస్తోంది. కానీ రాయితీ జమ కావడంలో ఆలస్యంతో వినియోగదారుల్లో అసంతృప్తి వ్యక్తమైంది. అందుకే కొత్త విధానం ద్వారా చక్కని సేవలందించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. మరి ఈ ఆవిష్కరణ ఎక్కడికీ తీసుకెళ్తుందో చూడాలి.

# ఆషాడ మాస అమ్మవారి బోనాలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిక

## టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం









**కూకట్ పల్లి, జూలై 17, (పీపుల్స్ న్యూస్ ) :** ఆషాడ మాస అమ్మవారి బోనాలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిక అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. ఆషాడమాస బోనాల ఉత్సవాలు పురస్కరించుకొని మూసాపేట్ లోని శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ, పోచమ్మ తల్లి, రేణుక ఎల్లమ్మ తల్లి దేవస్థానం కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారి బోనాల వేడుకలలో ఆయనతో పాటు ఆలయ చైర్మన్ ఆర్కె ఎల్లేష్ యాదవ్ లు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గ్రామా దేవతలకు బోనాలు సమర్పించడం దేశంలోనే మనదైన ప్రత్యేకత అని అన్నారు. బోనాలు సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొందడం వందల ఏండ్ల నుండి వస్తున్న సంస్కృతిక సంప్రదాయ పరంపర భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందని అన్నారు. అమ్మవారి చల్లని దీవెనలతో రాష్టంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని అమ్మవారిని కోరారనన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, గాజుల మహేష్ గౌడ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు జోజోమ్మ, ఐఎన్ టియూసి అధ్యక్షులు నరసింహ యాదవ్, తూము మనోజ్, తూము శైలేష్, రాము, టీంకు, తోట రాజు, సప్పిడి భాస్కర్, మల్లేష్ యాదవ్, సప్పిడి వినీత్, కర్రేమ్మ, సప్పిడి జగన్, వినోద్, సంతోష్, అఖిలేష్, శ్రీను, ఆలయకమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విదేశాలకు యువత అక్రమ రవాణా




**విశాఖపట్నం,:** విదేశాల్లో డేటా ఎంట్రీ ఉద్యోగాల పేరిట యువతను అక్రమంగా తరలిస్తున్న ఇద్దరిని విశాఖపట్నం సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. వారి మాటలు నమ్మి విదేశాలకు వెళ్లేందుకు ఎయిర్‌పోర్టులో ఉన్న ఐదుగురిని కాపాడారు. విలేక రుల సమావేశంలో నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చి ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ నెల 13వ తేదీ రాత్రి తనకు గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేసి గాజువాక ప్రాంతం నుంచి మానవ అక్రమ రవాణాకు సంబంధించిన సమా చారం చెప్పారన్నారు. సైబర్‌క్రైమ్ పోలీసులను అప్రమత్తం చేసి ఈ నెల 14న ఎయిర్‌పోర్టుకు పంపించి, గాజువాకకు చెందిన ఏలేటి సురేశ్, రాజాన ఆదిలక్ష్మి అలియాస్ అను అనే ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారించామని చెప్పారు. కాంబోడియాలో ఉంటున్న విజయ్‌కుమార్ అలియాస్ సన్ని డేటా ఎంట్రీ ఆపరేటర్, సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలిప్పిస్తానని నమ్మించి ఏపీతో పాటు ఇతర రాష్ట్రాల్లో నిరుద్యోగులను కాంబోడియా, మయన్మార్, థాయ్‌లాండ్ వంటి దేశాలకు తరలించేందుకు వీలుగా 150 మంది ఏజెంట్లను నియమించుకున్నాడని వివరించారు. వారంతా నిరుద్యోగులను గుర్తించి విదేశాలకు పంపితే, వారితో నకిలీ పత్రాలు, వివరాల ఆధారంగా తప్పుడు ఫేస్‌బుక్, ఇన్స్టాగ్రామ్‌లో ఐడీలు సృష్టించి వాటి ద్వారా డిజిటల్ అరెస్టు, బ్యాంక్‌ఫ్రాడ్స్, లాటరీ ఫ్రాడ్స్, ఆన్‌లైన్ గేమ్ టాస్క్ పేరుతో అమాయకుల నుంచి డబ్బులు గుంజే పనులు చేయిస్తారన్నారు. ఇప్పటివరకూ కాంబోడియాకు మానవుల అక్రమ రవాణాకు సంబంధించి తొమ్మిది కేసుల్లో 24 మంది నిందితులను అరెస్టు చేసి, 87 మంది బాధితులను రక్షించామన్నారు. విదేశాలకు మనుషులను పంపించే ఏజెంట్లు, సంస్థలకు ఉండాల్సిన అనుమతులు, అర్హతలకు సంబంధించిన వివరాలు ప్రజలకు తెలిపేలా రూపొందించిన రెండు పోస్టర్లను సీపీ ఆవిష్కరించారు. ఎవరికైనా మానవ అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారంగానీ, ఏజెంట్ల గురించి గానీ తెలిస్తే సైబర్‌క్రైమ్ హెల్ప్ లైన్ 1930 నంబర్‌కుగానీ లేదంటే తన వ్యక్తిగత ఫోన్ నంబర్ (7995095799)కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# ఫ్యాక్షన్ బాధిత కుటుంబానికి మంత్రి లోకేష్ అండ



**అమరావతి, జులై 17:** ఫ్యాక్షన్ బారిన పడి సర్వం కోల్పోయిన కుటుంబానికి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారు. రాయలసీమలో బోయ నరసింహులు కుటుంబం ఫ్యాక్షన్ భూతానికి బలి అయ్యింది. ప్రత్యర్థుల చేతుల్లో బోయ నరసింహులు సహా ముగ్గురు కిరాతకంగా హత్యకు గురయ్యారు. ఈ క్రమంలో బోయ నరసింహులు కుటుంబాన్ని మంత్రి లోకేష్.. ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని మాట్లాడారు. కుటుం బానికి అండగా ఉంటానని, అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.కాగా.. రాయలసీమలో ఫ్యాక్షన్ బారిన పడి నష్టపోయిన కుటుంబాలను ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని మాట్లాడారు మంత్రి. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ధర్మవరం నియోజకవర్గం కామిరెడ్డిపల్లికి చెందిన దాసరి నరసింహులు టీడీపీలో మొదటి నుంచి క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. దీంతో ప్రత్యర్థులు దారి కాచి 2011లో ద్విచక్రవాహనంపై వెళ్తున్న బోయ నరసింహులు సహా అతని కుమారుడు, కుమార్తెను దారుణంగా హత్య చేయడం సంచలనం సృష్టించింది. ఫ్యాక్షన్ బారిన పడి బోయ నరసింహులు కుటుంబం ఎంతో నష్టపోయింది. అప్పట్లో పార్టీ అధినేత చంద్రబాబు ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఇప్పుడు మృతుడి కుటుంబ సభ్యులను మంత్రి లోకేష్ ఉండవల్లి నివాసానికి ఆహ్వానించారు. అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నాటి ఫ్యాక్షన్ హత్యా ఘటనలో రెండు నిలల చిన్నారి మృత్యుంజయుడిగా బయటపడ్డాడు. సదరు బాలుడిని మంత్రి ఆప్యాయంగా పలకరించారు. బాలుడి చదువు వివరాలు అడిగి తెలుసుకు న్నారు. బాగా చదువుకుని ఉన్నతస్థాయికి వెళ్లాలని, తాను కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని తమ యోగక్షేమాలు వాకబు చేయడం పట్ల మంత్రి నారా లోకేష్‌కు బోయ నరసింహులు కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# జగన్ హంద్రీనీవా కాలువ గట్టుపై చర్చకు సిద్ధమా పయ్యావుల సవాల్



**నంద్యాల జిల్లా, జులై 17:** సీమ అభివృద్ధిపై దమ్ముంటే జగన్ హంద్రీ నీవా కాలువ గట్టుపై చర్చకు రావాలని మంత్రి పయ్యావుల కేశవ్ సవాల్ విసిరారు. గురువారం నాడు మల్యాల వద్ద హంద్రీనీవా కాల్వలకు సీఎం చంద్రబాబు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ.. రాయలసీమ తలరాతను మార్చడానికి అన్న ఎన్టీఆర్ హంద్రీ నీవాకు శ్రీకారం చుట్టారని.. ఆ బాధ్యత చంద్ర బాబు పూర్తి చేశారని తెలిపారు. రాయలసీమలో జగన్ పాలెగాళ్ల రాజ్యం తేవాలని చూస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేసి అలజడులు సృష్టించాలని చూస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు రాయలసీమలో కరువు, ఫ్యాక్షన్ నిర్మూలించి.. సాగు నీటితో సస్యశ్యామలం చేస్తున్నార న్నారు.'సీమ గడ్డ నుంచే జగన్‌ను నేను ప్రశ్నిస్తున్నాను..జగన్ రాయలసీమకు ఏం చేశాడో చెప్పాలి. హంద్రీనీవా కాలువ గట్టుమీద చర్చకు సిద్ధమా' అంటూ ఛాలెంజ్ చేశారు. జగన్ నీచ భాష మాట్లాడుతున్నారని విమర్శలు గుప్పించారు. చంద్రబాబు ఎగిరిపోయే నాయకుడు కాదని.. ఎదిగి పోయే నాయకుడని రాయలసీమలో జగన్ పాలెగాళ్ల రాజ్యం తేవాలనిస్పష్టం చేశారు. ఎవరు ఎగిరిపోతారో.. ఎవరు ఎదిగిపోతారో చరిత్ర చెబుతోందని అన్నారు. తల్లి చెల్లిని పక్కన పెట్టిన వాడు జగన్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్లు జగన్ రాష్ట్రాన్ని చెడగొడితే.. దానిని మొదటి రోజు నుంచి చక్కబెట్టే పనిలో చంద్ర బాబు ఉన్నారన్నారు. బనకచర్ల గురించి మాట్లాడిన జగన్.. సీమ ద్రోహిగా మిగిలిపోతున్నాంటూ మంత్రి పయ్యావుల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.జగన్ రాయలసీమకు తీరని ద్రోహం చేశారు: మంత్రి నిమ్మలహంద్రీ నీవా రాయలసీమకు జీవనాడి అని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. రాయలసీమ మీద చంద్రబాబుకు ఉన్న చిత్త శుద్ధికి ఇదే నిదర్శనమని చెప్పుకొచ్చారు. 3,850 క్యూసెక్కుల మోటార్లను తాము ఏర్పాటు చేసినా.. జగన్ ఐదేళ్లలో వాటిని ఉపయోగించలేక పోయా రన్నారు. రాయలసీమకు ఏ ముఖ్యమంత్రి చేయని ద్రోహం జగన్ చేశారంటూ మండిపడ్డారు. జగన్ ఐదేళ్లలో చేయని పనిని చంద్రబాబు ఒక్క ఏడాదిలో పూర్తి చేసి చూపిం చారని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి హంద్రీ నీవాకు నీరు ఇచ్చారన్నారు. 3,890 కోట్లు ఖర్చు పెట్టి 8 లక్షల ఆయక ట్టుకు నీరు అందిస్తున్నారని తెలిపారు. జగన్ రప్పా రప్పా నరుకాతాం అంటూ రాక్షసత్వం ప్రదర్శిస్తున్నారంటూ మంత్రి నిమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇంత వరకు ఏ నాయకుడు మల్యాలకు రాలేదని ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. రైతుల కష్టా లు తెలిసిన నాయకుడు చంద్రబాబు అని... అందుకే మొట్ట మొదటి సారిగా సీఎం చంద్రబాబు మల్యాలకు వచ్చి హంద్రీ నీవా ప్రాజెక్ట్ నుంచి నీళ్లు విడుదల చేశారని తెలిపారు. అలగ నూరు రిజర్వాయర్‌ను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయ డం వల్ల మూలన పడిందని విమర్శించారు. గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణం చేపడితే రాయల సీమ నీటి కష్టాలు తీరుతాయని ఎంపీ బైరెడ్డి శబరి పేర్కొన్నారు.

# ఆశ పెడుతున్న వాతావరణ శాఖ జోరుగా వానలంటూ సూచన



**హైదరాబాద్:** నైరుతి రుతుపవనాలు ముందుగానే రావడంలో ఈసారి జోరువానలు ఉంటాయని తెలుగు ప్రజలు భావించారు. అందుకే మేలో తొలకరి జల్లులు కురవగానే పరవశించిపోయారు రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించారు. కానీ ఎప్పటిలాగే వాతావరణం రైతుల ఆశల్ని ఆవిరిచేసింది అసలైన వర్షాకాల ంలో మేఘాలు ముఖం చాటేసాయి%Ô% జూన్ లో అసలు వర్షాలే లేవు. ఇరు తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ నెలలో లోటు వర్షపాతం నమోదయ్యింది. జూన్ పోతేపోయింది.. జులైలో అయినా భారీ వర్షాలుంటాయని ఆశించారు కానీ ఈ నెలలో సగం రోజులు వర్షాలు లేకుండానే పూర్తయ్యాయి. దీంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్న తెలుగు ప్రజలకు వాతావరణ శాఖ గుడ్ న్యూస్ చెబుతోంది.ఇవాళ్టి నుండి తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు ఊపందుకుంటాయని భారీ వర్షాలు మొదలవుతాయని ఇప్పటికే ప్రకటించింది. నైరుతి రుతుపవనాలు చురుగ్గా మారడం అల్పపీడనాలు, ఆవర్తనాలు, ద్రోణి వంటివి ఏర్పడుతూ వాతావరణం వర్షాలకు అనుకూలంగా మారిందని వాతావరణ శాఖ చెబుతోంది. దీంతో తెలంగాణ గురువారం నుండి భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. ఇవాళ మొదలయ్యే వర్షాలు ఈనెలంతా కొనసాగుతాయని భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.తెలంగాణలోనిఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది.

# కారు-బైక్ ఢీ.. ఏడుగురు దుర్మరణం.




**మహారాష్ట్ర :** నాసిక్ జిల్లాలో కారు–మోటార్ సైకిల్ ఢీకొట్టుకున్నాయి. ఈ ఘటనలో ఏడుగురు మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారని పోలీసులు గురువారం తెలిపారు. దిండోరి పట్టణం సమీపంలో ఈ సంఘటన జరిగిందని పోలీసులు పేర్కొన్నారు. వాణి–దిండోరి రోడ్డులోని నర్సరీ సమీపంలో బుధవారం అర్ధరాత్రి సమయంలో ఈ ఘటన జరిగిందని చెప్పారు. సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించినట్లు పేర్కొన్నారు. ప్రమాదం తర్వాత రెండు వాహనాలు రోడ్డు పక్కన ఉన్న కాలువలో పడిపోయాయని.. ఆ తర్వాత వెంటనే సహాయక చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. ప్రమాదంలో మొత్తం ఏడుగురు మరణించారని, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారని పోలీసులు చెప్పారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు వివరించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఎరువుల కోసం రైతు డిమాండ్.. కర్రలతో కొట్టిన పోలీసులు, అతడి తల్లిపైనా దాడి




**లక్నో:** ఎరువుల కోసం డిమాండ్ చేసిన రైతుపై పోలీసులు తమ ప్రతాపం చూపారు. కర్రలతో అతడ్ని కొట్టారు. ఆ రైతు తల్లిపై కూడా పోలీసులు దాడి చేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో పోలీసుల తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. బీజేపీ పాలిత ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్ ఖేరి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బుధవారం ఈ జిల్లాకు చెందిన చిన్న రైతులు ప్రభుత్వ ఎరువుల షాపుల వద్ద బారులు తీరారు. తమకు యూరియా అందలేదని వాపోయారు. ధనిక రైతులకు ఎరువులతో నిండిన లారీలు పంపుతున్నారని ఆరోపించారు. రోడ్డును దిగ్బంధించి నిరసన తెలిపారు. అక్కడకు చేరుకున్న పోలీసులు నిరసనకారులపై లాఠీచార్జ్ చేశారు.కాగా, ఎరువుల కోసం డిమాండ్ చేసిన ఒక రైతుపై పోలీసులు తమ ప్రతాపం చూపారు. కర్రలతో అతడ్ని కొట్టారు. ఆ రైతు తల్లిపై కూడా పోలీసులు దాడి చేశారు. వారిద్దరిని బలవంతంగా పోలీస్ వాహనంలోకి ఎక్కించారు. ఇది చూసిన స్థానికులు పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో రైతును కర్రలతో కొట్టిన పోలీసుల ప్రవర్తనపై వెల్లువెత్తాయి.

# నిమిష ప్రియ మరణశిక్షపై స్పందించిన భారతీయ విదేశాంగ శాఖ



**న్యూఢిల్లీ:** కేరళ నర్సు నిమిష ప్రియ కు చెందిన కేసు చాలా సున్నితమైన అంశం అని, మరణశిక్షను తప్పించేందుకు ప్రభుత్వం వీలైనంత సాయం చేస్తోందని కేంద్ర విదేశాంగ ఇవాళ పేర్కొన్నది. యెమెన్ దేశస్థుడిని హత్య చేసిన కేసులో ఆ దేశం ఆమెకు మరణశిక్ష విధించిన విషయం తెలిసిందే. వాస్తవానికి ఈనెల 16వ తేదీన నిమిష ప్రియను ఉరితీయాల్సి ఉంది. కానీ ఆ నిర్ణయాన్ని యెమెన్ దేశం వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో ఇవాళ భారత విదేశాంగ శాఖ స్పందిస్తూ.. నిమిష ప్రియ కేసు కోసం కొన్ని స్నేహపూర్వక దేశాలతో టచ్‌లో ఉన్నట్లు తెలిపింది. చాలా క్లోజ్‌గా ఆ అంశాన్ని ఫాలో అవుతున్నామని, అన్ని రకాల సాయాన్ని అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు విదేశాంగ శాఖ తెలిపింది. ఈ సమస్యను పరిష్కరించేందుకు స్థాకి అధికారులతో నిత్యం టచ్‌లో ఉన్నట్లు విదేశాంగ శాఖ వల్లడించింది.తలాల్ అబ్దో మెహదీని 2017లో హత్యచేసిన భారతీయ నర్సు నిమిష ప్రియకు క్షమాభిక్ష ప్రసాదించాలని లేదా నష్టపరిహారం తీసుకోవాలని(బ్లడ్ మనీ) వస్తున్న ప్రతిపాదనలను తమ కుటుంబం అంగీకరించే ప్రసక్తి లేదని బాధిత సోదరుడు అబ్దెల్ ఫత్తా మెహదీ స్పష్టం చేశారు. షరియా చట్టం ప్రకారం ప్రతీకార న్యాయం(కిసాస్) కావాలన్న తమ డిమాండును ఆయన మరోసారి పునరుద్ఘాటించారు. చేసిన నేరానికి నిమిషను ఉరితీయాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు.

# గురుగ్రామ్ ల్యాండ్ కేసులో రాబర్ట్ వద్రాపై ఈడీ ఛార్జ్‌షీట్



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ నేత, ఎంపీ ప్రియాంకా వద్రా భర్త రాబర్ట్ వద్రా పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీట్ దాఖలు చేసింది. 2008లో గురుగ్రామ్‌లోని శికోపుర్ ఏరియాలో జరిగిన ల్యాండ్ డీల్ కేసులో ఛార్జ్‌షీట్ దాఖలైంది. వద్రాకు చెందిన స్కైలైట్ హాస్పిటాలిటీ కంపెనీ సుమారు 3.53 ఎకరాల స్థలాన్ని కేవలం 7.5 కోట్లకు ఖరీదు చేసింది. అయితే ఆ భూమిని తర్వాత డీఎల్ఎఫ్ కంపెనీకి సుమారు 58 కోట్లకు అమ్మేసింది. ఎటువంటి డెవలప్ మెంట్ చేపట్టకుండానే ఎక్కువ ధరకు ఆ భూమిని అమ్మేశారు.అయితే అక్రమ రీతిలో రాబర్ట్ వరద్రా సుమారు 50 కోట్లు లాభం పొందినట్లు ఈడీ ఆరోపించింది. ఈ కేసులో 18 గంటల పాటు రాబర్ట్ వద్రాను ఈడీ విచారించింది. హర్యానాలో హూడా నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఈ ల్యాండ్ డీల్ జరిగింది. అక్రమ అమ్మకంలో ఇతర రాజకీయ నేతలు కూడా ఉన్నారు.2012లో అశోక్ ఖేమ్కా అనే ఆఫీసర్ ఆ ల్యాండ్ ముటేషన్‌ను రద్దు చేయడంతో ఈ కేసు బయటకువచ్చింది.

# పాకిస్థాన్‌లో పర్యటించనున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్

**స్లామాబాద్:** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్.. పాకిస్థాన్‌లో పర్యటించనున్నారు. సెప్టెంబర్‌లో ఆయన పాక్‌ను విజిట్ చేసే అవకాశాలు ఉన్నాయి. రెండు స్థానిక టీవీ ఛానళ్లు ఇవాళ ఈ విషయాన్ని ప్రసారం చేశాయి. సుమారు రెండు దశాబ్దాల క్రితం అమెరికా అధ్యక్షుడు పాక్‌లో పర్యటించారు. 2006లో ఆనాటి అధ్యక్షుడు జార్జ్ బుష్ ఆ దేశాన్ని విజిట్ చేశారు. అయితే ట్రంప్ రాకపై తమకు సమాచారం లేదని పాకిస్థాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి వెల్లడించారు.


# 125 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ ఎన్నికల వేళ బీహార్ సీఎం కీలక ప్రకటన



**బీహార్:** బీహార్ లో ఎన్నికల వేడి మొదలైంది. ఈ ఏడాది చివరికల్లా రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించనున్నారు. దీంతో అన్ని ప్రధాన పార్టీలు ఎన్నికలకు సన్నద్ధమవుతు న్నాయి. ఇక ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న నితీశ్ కుమార్ ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో మరోసారి అధికారాన్ని నిలబెట్టుకోవాలని భావి స్తోంది. ఈ క్రమంలో ఓటర్లను ఆకట్టుకు నేందుకు వరాల జల్లు కురిపిస్తోంది. ఇప్పటికే ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 35 శాతం రిజర్వేషన్లు, పింఛన్లు వంటి కీలక హామీలు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా సీఎం నితీశ్ కుమార్ మరో కీలక పథకాన్ని ప్రకటించారు.125 యూనిట్ల లోపు కరెంటు బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేదని వెల్లడి ంచారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రకటన చేశారు. తమ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం లోకి వచ్చినప్పటి నుంచి అందుబాటు ధరల్లోనే విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. గృహ వినియోగదారులు 125 యూనిట్ల వరకూ ఎలాంటి ఛార్జీలు చెల్లించాల్సిన అవ సరం లేదని ప్రకటించారు. ఆగస్టు 1 నుంచి ఈ పథకం వర్తిస్తుందన్నారు. ఈ లెక్కన జులై నెల కరెంటు బిల్లు సైతం చెల్లించాల్సిన అవ సరం లేదని స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని 1.67 కోట్ల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని సీఎం వెల్లడించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో భగవద్గీత పారాయణం

**– ఆదేశాలు జారీ చేసిన ఉత్తరాఖండ్ ప్రభుత్వం**




**ఉత్తరాఖండ్ డెహ్రాడూన్ :** ఇకపై అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో భగవద్గీత పారాయణం తప్పనిసరి అని ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం భగవద్గీత శ్లోకాలను పారాయణం చేయాలని విద్యార్థులను ఆదేశి ంచారు. ప్రతిరోజూ ఒక శ్లోకం పారాయణం చేయడమే కాకుం డా ఒక శ్లోకాన్ని వారపు శ్లోకంగా ప్రకటించి దాని అర్థాన్ని నోటీసు బోర్డులో రాయాలని ఆదేశాల్లో స్పష్టంగా పేర్కొం ది.శ్రీమద్ భగవద్గీత సూత్రాలు మానవ విలువలు, ప్రవర్తన, నాయకత్వ నైపుణ్యాలు, నిర్ణయం తీసుకునే సామర్థ్యం, భావోద్వేగ సమతుల్యత, శాస్త్రీయ ఆలోచనలను ఎలా అభివృద్ధి చేస్తాయో ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించనున్నారు. జాతీయ విద్యా విధానం 2020 కింద భారతీయ సంప్రదాయం, జ్ఞాన వ్యవస్థ ఆధారంగా విద్యార్థులకు వివిధ విషయాలను బోధి స్తామని విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ ముకుల్ కుమార్ సతి తెలిపారు. అంతకుముందు ఉత్తరాఖండ్‌లో రాష్ట్ర పాఠ్యాంశాలకు సంబంధించి జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి శ్రీమద్ భగవద్గీత, రామాయణాన్ని అందులో చేర్చాలని సూచనలు ఇచ్చారు.రాష్ట్ర పాఠ్య ప్రణాళికలో భగవద్గీత, రామాయణాన్ని కూడా చేర్చారు. రాబోయే విద్యా సంవత్సరం నుండి పుస్తకాలు అందుబాటులోకి వస్తాయి. ఉత్తరాఖండ్ మదర్సా విద్యా బోర్డు చైర్మన్ ముఫ్తీ షామూన్ ఖాస్మీ ప్రభుత్వ చొరవను స్వాగతిస్తూ పాఠశాలల్లో భగవద్గీత, రామాయణాన్ని బోధించడం, వాటిని ప్రజలకు పరిచయం చేయడం చాలా మంచి విషయమని అన్నారు . రాముడు, కృష్ణుడు ఇద్దరూ మన పూర్వీకులని, ప్రతి భారతీయుడు వారి గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యమని ఆయన అన్నారు.

# మైనారిటీ ఓట్లు చీల్చేందుకే విజయ్‌కి బీజేపీ పరోక్ష మద్దతు

**– స్పీకర్ అప్పావు ఆరోపణ**



**చెన్నై:** అసెంబ్లీ ఎన్నికల్లో మైనారిటీల ఓట్లను చీల్చేందుకే కేంద్రం లోని బీజేపీ పాలకులు తమిళగవెట్రి కళగంకు మద్దతునిస్తున్నారని, ఆ పార్టీ నాయకుడు విజయ్ తల్లి క్రైస్తవురాలు కావడంతో, ఆ ఓట్లను చీల్చవచ్చునని కలలు కంటున్నారని స్పీకర్ అప్పావు విమర్శించారు. తిరునల్వేలిలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల శివగంగ జిల్లా తిరుభువనం ఆలయ వాచ్‌మన్ లాక్‌పడెత్‌కు నిరసనగా టీవీకే ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో విజయ్ మాట్లాడిన మూడు నిమిషాల ప్రసంగాన్ని విన్నానని,గతంలో జరిగిన లాక్‌పడెత్ కేసుకు సంబంధించి జయరాజ్ ఫెన్నిక్ కేసులో మృతి చెందిన వ్యక్తిపేరు కూడా ఆయనకు తెలియలేదని, ఆ డైలాగులు ఎవరు రాసి చదవమని చెప్పారో తెలియటం లేదన్నారు. జయరాజ్ ఫెనిక్స్ కేసును సరిగా దర్యాప్తు జరుగకపోవడంవల్లే సీబీఐ విచారణకు సీఎం స్టాలిన్ కోరారని చెప్పారు. వాచ్‌మన్ అజిత్‌కుమార్ లాక్‌పడెత్‌తో సంబంధాలున్న వారందరిపైనా కేసులు నమోదయ్యాయయని, ముఖ్యమంత్రి స్టాలిన్ స్వయంగా అజిత్‌కుమార్ కుటుంబీకులకు భేషరతుగా క్షమాపణలు చెప్పుకున్నారని తెలిపారు.ఇటీవల టీవీకే లో ఆదాయపు పన్నుల శాఖకు చెందిన మాజీ అధికారి అరుణ్‌రాజ్ చేరడం వెనుక కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రమేయం ఉందంటున్నారని తెలిసి ందన్నారు. కొన్నేళ్ల క్రితం విజయ్ నివాసాల్లో ఐటీ దాడులు జరిగినప్పుడు అరుణ్‌రాజ్ జోక్యం చేసుకుని సానుకూలంగా వ్యవహరించారని, అందువల్లే ఆయన్ని పార్టీలో చేర్చుకున్నారని అప్పావు ఆరోపించారు. ఇక పుదుచ్చేరికి చెందిన బుస్సీ ఆనంద్‌కు అమిత్‌షాతో చిరకాల సంబంధాలున్నాయని తెలిపారు. విజయ్ అడగకపోయినా ఆయనకు 'వై' కేటగిరీ భద్రత కల్పించడం, ఆయనకంటూ ప్రత్యేకంగా ఓ విమానాన్ని కూడా కొనిచ్చారని ఇదంతా కేంద్రంలోనిబీజేపీ పెద్దల చలువే ఆయన ప్రశ్నించారు.

# పామును పట్టి మెడలో వేసుకుని బైక్‌పై వెళ్లిన వ్యక్తి



భోపాల్: పాములు పట్టే వ్యక్తి ఒక ఇంట్లోకి ప్రవేశించిన పామును పట్టుకున్నాడు. దానిని మెడలో వేసుకుని బైక్‌పై వెళ్లాడు. అయితే ఆ పాము అతడ్ని కాటేసింది. పదేళ్లుగా వందలాది పాములు పట్టిన అతడు మరణించాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మధ్యప్రదేశ్‌లోని గుణా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. రాఘోగఢ్‌లోని కాత్రా మొహల్లా ప్రాంతానికి చెందిన 42 ఏళ్ల దీపక్ మహావర్ పదేళ్లుగా పాములు పడుతున్నాడు. ఎవరైనా తమ ఇల్లు, షాపు లేదా కార్యాలయంలో పాము ఉందని అతడికి ఫోన్ చేయగానే అక్కడి వెళ్లేవాడు. పామును పట్టుకుని సురక్షిత ప్రాంతంలో వదిలేవాడు. ఇలా పదేళ్లకుపైగా వందల సంఖ్యలో పాములు పట్టాడు. ఎవరి నుంచి ఎలాంటి డబ్బులు తీసుకునేవాడు కాదు. ఉచితంగానే పాములు పట్టి సురక్షిత ప్రాంతంలో విడిచి పెట్టేవాడు. జేపీ యూనివర్సిటీలో పాములు పట్టే వ్యక్తిగా పాపురల్ అయ్యా డు.కాగా, జూలై 14న రాఘోగఢ్‌లోని బర్బత్‌పురాలో ఒక ఇంట్లోకి పాము ప్రవేశించినట్లు దీపక్‌కు ఫోన్ వచ్చింది. దీంతో బైక్‌పై అక్కడకు చేరుకున్నాడు. ఆ పామును పట్టుకున్నాడు. అయితే కుమారుడి స్కూల్ ముగిసే సమయం కావడంతో ఆ పామును మెడలో వేసుకుని బైక్‌పై అక్కడకు వెళ్లాడు. కుమా రుడితో కలిసి బైక్‌పై ఇంటికి చేరుకున్నాడు.మరోవైపు దీపక్ మెడలో పాము ఉండటం చూసి అతడి ఇంటి వద్ద కొందరు వీడియో రికార్డ్ చేశారు. ఆ తర్వాత మెడలో ఉన్న ఆ పాము అతడి చేతిపై కాటు వేసింది. దీంతో దీపక్ ఈ విషయాన్ని తన స్నేహితుడికి చెప్పి సహాయం కోరాడు. తొలుత రాఘోగఢ్‌లోని స్థానిక ఆసుపత్రికి అతడ్ని తీసుకెళ్లారు. ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం గుణాలోని జిల్లా ఆసుపత్రికి తరలించారు.కాగా, సోమవారం సాయంత్రం దీపక్ పరిస్థితి మెరుగుపడినట్లు కనిపించింది. దీంతో ఆసుపత్రి నుంచి ఇంటికి చేరుకున్నాడు. అయితే ఆ రాత్రికి అతడి ఆరోగ్యం క్షీణించింది. దీంతో కుటుంబ సభ్యులు దీపక్‌ను ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ తెల్లవారుజామున అతడు మరణించాడు.పోస్ట్‌మార్టం తర్వాత దీపక్ మృతదేహాన్ని కుటుంబానికి అప్పగించారు. పోలీసులు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అమెరికాలో అలా చేస్తామంటే కుదరదు యూఎస్ ఎంబసీ వార్నింగ్




**అమెరికా :** ప్రస్తుతం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని యూఎస్ ప్రభుత్వం అక్రమ వలసదారులను దేశం నుంచి బహిష్కరించే పనిలో పడ్డారు. ఈ క్రమంలో భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం ఆ దేశానికి వెళ్లాలనుకునే వారికి హెచ్చరికలు జారీ చేసింది. అమెరికాలో ఎవరిపైనా దాడి చేసినా దొంగతనాలు, దోపిడీకి పాల్పడితే సదరు వ్యక్తుల వీసా రద్దవుతుందని స్పష్టం చేసింది. నిందితులు మళ్లీ అమెరికాలో కాలు మోపేందుకు అనుమతి ఉండదని పేర్కొంది. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో రాయబార కార్యాలయంలో ఈ హెచ్చరికలు జారీ చేసింది. దాడులు, దొంగతనాలు, దోపిడీతో చట్టపరమైన సమస్యలు ఎదుర్కోవడంతో వీసా రద్దవుతుందని స్పష్టం చేసింది.మళ్లీ భవిష్యత్‌లో యూఎస్ వీసా పొందేందుకు అనర్హులవుతాని ఎతలిపింది. యునైటెడ్ స్టేట్స్ శాంతిభద్రతలకు విలువ ఇస్తుందని, విదేశీ సందర్శకులు అన్ని యూఎస్ చట్టాలను పాటించాలని ఆశిస్తుందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. అమెరికా నుంచి అక్రమ వలసదారులను బయటకు పంపే కార్యక్రమం కొనసాగుతున్నది. ఈ క్రమంలో యూఎస్ రాయబార కార్యాలయం సోషల్ మీడియా వేదిక హెచ్చరికలు చేసినట్లుగా భావిస్తున్నారు. ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల హైకమిషనర్ కార్యాలయం ప్రకారం.. జనవరి 20 నుంచి ఏప్రిల్ 29 వరకు 1.42లక్షల మందిని అమెరికా నుంచి బహిష్కరించారు.అమెరికాలో దొంగతనానికి జరిమానా, జైలు శిక్ష నిబంధనలు ఉన్నాయి. యూఎస్ జస్టిస్ డిపార్ట్‌మెంట్ ప్రకారం.. దొంగిలించబడిన వస్తువుల విలువ 300 డాలర్ల కంటే తక్కువగా ఉంటే నిందితుడిపై కేటగిరీ 'ఎ' నేరం కింద అభియోగాలు మోపుతారు. ఈ కేసులో 2,500 డాలర్ల వరకు జరిమానా, జైలు శిక్ష (సంవత్సరం) వరకు విధించే అవకాశం ఉంటుంది. వస్తువు విలువ 300 డాలర్ల కంటే ఎక్కువగా ఉంటే సదరు వ్యక్తిపై కేటగిరి '4) కింద అభియోగాలు మోపుతారు. 25వేల డాలర్ల జరిమానాతో పాటు ఏడాది నుంచి మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉంటుంది.ప్రస్తుతం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని యూఎస్ ప్రభుత్వం అక్రమ వలసదారులను దేశం నుంచి బహిష్కరించే పనిలో పడ్డారు. ఈ క్రమంలో భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం ఆ దేశానికి వెళ్లాలనుకునే వారికి హెచ్చరికలు జారీ చేసింది. అమెరికాలో ఎవరిపైనా దాడి చేసినా దొంగతనాలు, దోపిడీకి పాల్పడితే సదరు వ్యక్తుల వీసా రద్దవుతుందని స్పష్టం చేసింది. నిందితులు మళ్లీ అమెరికాలో కాలు మోపేందుకు అనుమతి ఉండదని పేర్కొంది. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో రాయబార కార్యాలయంలో ఈ హెచ్చరికలు జారీ చేసింది. దాడులు, దొంగతనాలు, దోపిడీతో చట్టపరమైన సమస్యలు ఎదుర్కోవడంతో వీసా రద్దవుతుందని స్పష్టం చేసింది.మళ్లీ భవిష్యత్‌లో యూఎస్ వీసా పొందేందుకు అనర్హులవుతాని ఎతలిపింది. యునైటెడ్ స్టేట్స్ శాంతిభద్రతలకు విలువ ఇస్తుందని, విదేశీ సందర్శకులు అన్ని యూఎస్ చట్టాలను పాటించాలని ఆశిస్తుందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. అమెరికా నుంచి అక్రమ వలసదారులను బయటకు పంపే కార్యక్రమం కొనసాగుతున్నది. ఈ క్రమంలో యూఎస్ రాయబార కార్యాలయం సోషల్ మీడియా వేదిక హెచ్చరికలు చేసినట్లుగా భావిస్తున్నారు. ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల హైకమిషనర్ కార్యాలయం ప్రకారం.. జనవరి 20 నుంచి ఏప్రిల్ 29 వరకు 1.42లక్షల మందిని అమెరికా నుంచి బహిష్కరించారు.అమెరికాలో దొంగతనానికి జరిమానా, జైలు శిక్ష నిబంధనలు ఉన్నాయి. యూఎస్ జస్టిస్ డిపార్ట్‌మెంట్ ప్రకారం.. దొంగిలించబడిన వస్తువుల విలువ 300 డాలర్ల కంటే తక్కువగా ఉంటే నిందితుడిపై కేటగిరీ 'ఎ' నేరం కింద అభియోగాలు మోపుతారు. ఈ కేసులో 2,500 డాలర్ల వరకు జరిమానా, జైలు శిక్ష (సంవత్సరం) వరకు విధించే అవకాశం ఉంటుంది. వస్తువు విలువ 300 డాలర్ల కంటే ఎక్కువగా ఉంటే సదరు వ్యక్తిపై కేటగిరి '4) కింద అభియోగాలు మోపుతారు. 25వేల డాలర్ల జరిమానాతో పాటు ఏడాది నుంచి మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉంటుంది.

# హద్దుమీరుతున్న నేతల రాజకీయ భాష !

రాజకీయ నాయకుల విమర్శల్లో భాష హద్దు దాటుతోంది. హుందాగా ఉండాల్సిన వారు బజారు భాష మాట్లాడుతున్నారు. విమర్శల కోసం ఏదిపడితే అది మాట్లాడుతున్నారు. ముఖ్యంగా పదేళ్లు అధికారం వెలగబెట్టిన బిఆర్ఎస్ నేతలు, ఐదేళ్లు అధికారం వెలగబెట్టిన వైకాపా నేతలు ఇష్టానుసారంగా విమర్శలు చేస్తున్నారు. పత్రికలు, ఛానళ్లు కూడా వీటిని యదాతథంగా ప్రసారం చేస్తున్నాయి. నాయకుల విమర్శలు చేసే సమయంలో మాట్లాడే భాషపై ఆంక్షలు విధించాలి. లేకుంటే రానురాను అది పరిధి దాటి పోగలదు. మంత్రులుగా చేసిన వారు, ముఖ్యమంత్రులుగా చేసిన వారు సైతం భాషను పరిధి దాటి వినియోగిస్తు న్నారు. సన్నాసి, లుచ్ఛా లఫంగా, ఏం పీకుతావ్, రఫారఫా,సిగ్గులేదు... ఇలా అనేక రకాల పదాలు వాడుతున్నారు. కావాలనే అన్ని పదాలను ఇక్కడ ప్రస్తావించడం లేదు. తెలంగాణలో దాదాపు పదేళ్లు పాలన చేసిన కెసిఆర్ తెలంగాణ ఉద్యమంలో భాషను సాధనంగా చేసుకున్నారు. అధికారంలోకి వచ్చిన తరవాత మార్పు కనిపించింది. మధ్యలో కొంతకాలం మళ్లీ ఎదురుదాడి చేసే సమయంలో దుర్భాషను వాడారు. ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులతో పాటు ఇతర నేతలు కూడా హద్దుమీరి మాట్లాడుతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే కాంగ్రెస్ నేతలే కొంత సంయమనం పాటిస్తున్నారు. ఎపిలో జనగ్ ఆయన అనుచరులు కూడా ఇలాగే తెగించారు. ఇలాంటి భాష మాట్లాడితే ప్రజలు మెచ్చి అధికారం కట్టబెడతారని వారు భావిస్తున్నట్లుగా ఉంది. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత కల్వకుంట్ల కుటుంబ సభ్యులంతా అధికారం అనుభవించారు. వారి చుట్టాలు, పక్కాలు, కులమైతే చాలన్నట్లుగా పదవులను చేపట్టారు. సంతోష్‌తో పాటు సమీప బంధువులు కూడా మంత్రి పదవుల నుంచి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అనేక ఉన్నతస్థాయి నామినేటెడ్ పదవులు పొందారు. ఉద్యమం చేసి ప్రాణత్యాగాలు చేసిన 1400 మంది కుటుంబాలను, ఇతరులను ఉద్యమ నాయకుడు కెసిఆర్ గడ్డిపరకల్లా తీసి అవతల పడేశారు. ప్రొపెసర్ కోదండరామ్ లాంటి వారిని కూడా మర్చిపోయారు. జర్నలిస్టులను గంజిలో ఈగల్లాగా విసిరి పడేశారు. ఇప్పుడు అధికారం పోయేసరికి వారికి పిచ్చెక్కినట్లుగా ఉంది. అందుకే ఏడాదిన్నరకే నిత్యం రంకెలు వేస్తున్నారు. కాంగ్రెస్ మొత్తం ఏదో తప్పిదం చేసిందన్న భావనలో ఉచ్చనీచాలు మరచి విమర్శలు చేస్తున్నారు. ముఖ్యంగా కెటిఆర్ వాడుతున్న భాష జుగప్సాకరంగా ఉంది. ప్రత్యేక తెలంగాణ ఆవిర్భవించా క అధికారం చేబూనిన కల్వకుంట్ల కుటుంబం అసలు ప్రజలను మనుషులగా చూడలేదు. తెలంగాణను తమ సొంత జాగీరుగా భావించారు. ఆడిందే ఆటగా పాలన సాగించారు. అధికారంలో ఉండి లక్షలాది మంది ఉద్యమకారుల త్యాగాలను, ఆశయాలను తుంగలో తొక్కారు. అధికారాన్ని అడ్డంపెట్టుకుని తమ సామాజిక వర్గపు వారి సంక్షేమానికే ప్రాధాన్యం ఇచ్చారు. పోలీసులు,ఇతర అవినీతి అధికారుల అండదండలతో ప్రజాధనాన్ని, హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న వేలాది ఎకరాల భూములను కుటుంబ సభ్యులు, సమీప బంధువులు, కుటుంబానికి వత్తాసు పలికిన నాయకులకు పంచిపెట్టడం జరిగింది. కాళేశ్వరం మొదలు అనేక విషయాల్లో జరిగిన అవినీతి చూస్తుంటే ఎంతగా తెగించారా అని అర్థం అవుతోంది. ఎసిబి దాడులు, ఇడి విచారణలు, కొనసాగుతున్న దర్యాప్తులతో కళ్లు చెదిరిపోతున్నాయి. వందలకోట్లు అధికారులే వెనకేసుకుంటే ఇక అసలు నాయకులు ఎంత వెనకేసుకున్నారో ఊహించుకోవచ్చు. అంతెందుకు ఫార్ములా కేసులో డబ్బులు నేరుగా దాటించిన కెటిఆర్ బరితెగించి మాట్లాడుతున్నారు. లొట్టపీసు కేసు అని అంటున్నారు. అంటే ఎంతగా డబ్బు మదం ఉంటే ఇలా మాట్లాడగలరో అర్థం చేసుకోవాలి. ఇలా లొట్టపీసు కేసు..ఏం పీక్కుంటారో పీక్కోండి అని అనడం ఎంతవరకు సబబో చెప్పాలి. ఎపిలో జగన్ కూడా ఇలాగే నా వెంట్రుక కూడా పీకలేరు అని అనడం చూశాం. ఇలా మంత్రులుగా, సిఎంగా చేసిన వ్యక్తులు మాట్లాడాల్సిన భాషేనా అని ప్రజలు నిలదీసే రోజులు తప్పకుండా వస్తాయి. రావాలి కూడా. అనేక ప్రభుత్వ శాఖలలో కుటుంబ సభ్యులు చేసిన అక్రమాలను ఒక్కొక్కటిగా వెలికితీస్తున్న అనేక దర్యాప్తుల విషయాలను సోషల్ మీడియా ప్రజలకు తెలియజేయడం తప్పు ఎలా అవుతుంది. తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రజలపై మీడియా సంస్థలపై ప్రతిపక్షాలపై నిఘా, నియంత్రణ, అణచివేత కొనసాగిన విషయం కేటీఆర్ మర్చి పోయి ఉంటాడు. అందుకే అసహనంతో విమర్శలు చేసే క్రమంలో ఉచ్చనీచాలు మరచి మాట్లాడుతున్నారు. అధికారం ఉన్నప్పుడు తెలంగాణ నీళు పంపిణీ చేసి రాయలసీమను రతనాల సీమను చేస్తామని ప్రకటించారు. ఇప్పుడేమో సిఎం రేవంత్ రెడ్డి బాబుకు నీళ్ల దానం చేశారని విమర్శలు చేస్తున్నారు. మేడిగడ్డమీద చర్చ పెడతామంటారు. సవాళ్లు విసరుతారు. నిజానికి ప్రభుత్వాలు, ప్రతిపక్షాలు ఉన్నవి సవాళ్లు విసరడానికా లేక పాలన సాగించడానికా అన్నది ప్రజలు చర్చించాలి. ఆనాటి ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని కాళేశ్వరం ప్రారంభోత్సవానికి పిలవడం చూశాం. ఆయన ప్రమాణస్వీకారానికి అమరావతి వెళ్లి సంబురాలు చేసుకోవడం చూశాం. మంత్రి రోజా ఆహ్వానాన్ని అందుకొని నగరి సందర్శించి ఆతిథ్యం పుచ్చుకోవడం కూడా చూశాం. ఇవన్నీ మరచిపోయిన కెటిఆర్, హరీష్ రావులు ఇప్పుడు ఇష్టానుసరాంగా వ్యంగ్యాలు పలుకుతున్నారు. కేవలం ఒక కుటుంబం అధికారానికి, అక్రమాస్తుల కోసం, అహంకారానికి మాత్రమే తెలంగాణ సాధించామా అన్న బాధ కలుగుతోంది. ఇకనైనా తెలంగాణ ప్రజల భాషను, నిజాయితీ, సంస్కృతి, మంచితనం పాటిస్తే మంచిది. జగన్ కూడా తనతండ్రి వైఎస్ లాగా హుందాగా ఉండడం నేర్చుకోవాలి. భాషను తిట్టడానికి ఉపయోగించరాదు. ఇరుపార్టీల నేతలు హుందాగా ప్రతిపక్ష బాధ్యతలు నెరవేర్చాలి. ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపాలి. ప్రజలకు మేలుచేసేలా చర్యలు ఉండాలి. ప్రతిపక్ష పాత్రను క్రమశిక్షణతో,బాధ్యతగా నిర్వహిఒచినప్పుడే ప్రజలు ఆదరిస్తారని గుర్తించి మసలుకుంటే మంచిది.

# బిసి ఆర్డినెన్స్‌పై కవిత సంచలన వ్యాఖ్యలు

**• ఇది ముమ్మాటికీ ఆమోదయోగ్యమేనని ప్రకటన • న్యాయనిపుణలుతో చర్చించే వ్యాఖ్యానిస్తున్నట్లు వెల్లడి • బిఆర్ఎస్ వాళ్లు బిసి ఆర్డినెన్స్‌పై మొహం చాటేశారని విమర్శలు • తీన్మార్ మల్లన్న విమర్శలను ఖండించకపోవడంపై ఆగ్రహం**



**హైదరాబాద్,జూలై17:** బీఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్సీ కవిత ఊహించని షాక్ ఇచ్చారు. ఇంటిపార్టీపై కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ కరెక్టే అని.. బీఆర్ఎస్ వాళ్ళు ఆర్డినెన్స్ వద్దని చెప్తున్నారు.. అది తప్పు అని కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ వాళ్ళు మెల్లగా తన దారికి రావాల్సిందే అని చెప్పారు. తాను న్యాయపరంగా అందరినీ సంప్రదించే కాంగ్రెస్ తెచ్చిన ఆర్డినెన్స్‌ను సమర్థిస్తున్నానని చెప్పుకొచ్చారు. ఇందుకోసం వారు నాలుగు రోజులు టైం తీసుకుంటారేమో అంతే అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. 2018 చట్ట సవరణ చేసి ఆర్డినెన్స్ తేవడం సబబే అని రేవంత్ సర్కార్ కు బహిరంగ మద్దతును ప్రకటించారు. న్యాయనిపుణులతో చర్చించిన తర్వాతే ఆర్డినెన్స్‌కు తాను మద్దతు ఇస్తునట్లు చెప్పారు. తనపై తీన్మార్ మల్లన్న చేసిన కామెంట్స్ కు బీఆర్ఎస్ పార్టీ రియాక్ట్ కాలేదని.. దానిని వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. హైదరాబాద్ లోని తన నివాసంలో మీడియా చిట్ చాట్ లో ఎమ్మెల్సీ కవిత ఈ వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే ఎమ్మెల్సీ కవిత, కేటీఆర్ మధ్య దూరం పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. అన్నాచెల్లాల మధ్య గ్యాప్ రావడానికి కారణాలు ఏంటి అనేది ఇప్పటికి ఇంకా తెలియరాలేదు. ఇదిలా ఉంటే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్.. కవితకు షాక్ ఇచ్చారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఇంఛార్జ్‌గా ఉన్న కవిత స్థానంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నియమించారు. కేటీఆర్ తీసుకున్న ఈ నిర్ణయం గులాబీ పార్టీలో, రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కవితకు పార్టీలో, అనుబంధ సంఘాల్లోనూ ప్రాధాన్యం తగ్గుతోందంటూ సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం జరుగుతోంది. తాజాగా ఎమ్మెల్సీ కవిత.. బీఆర్ఎస్ పార్టీపై చేసిన ఆరోపణలతో ఆ పార్టీకి, ఆమెకు దూరం పెరిగినట్లు కనిపిస్తోంది. అన్నపై ఉన్న కోపంతో కవిత ఈ వ్యాఖ్యలు చేశారనే చర్చ రాష్ట్ర రాజకీయాల్లో జోరందుకుంది. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై బిఆర్ఎస్ నేతలు స్పందించకపోవడమనేది దారుణమని ఎంఎల్‌సి కవిత మండిపడ్డారు. ఈ విషయం బిఆర్ఎస్ నేతల విజ్ఞతకే వదిలివేస్తున్నానని, తన దారికి భారత రాష్ట్ర సమితి నేతలు రావాల్సిందేనని స్పష్టం చేశారు. న్యాయ నిపుణులతో చర్చించిన తరువాతనే బిసి రిజర్వేషన్ ఆర్డినెన్స్ ఒక నిర్ణయానికి వచ్చామన్నారు. రెండు బిల్లులు పెట్టాలని తొలుత డిమాండ్ చేసింది కూడా తానేనని తెలియజేశారు. బనకచర్లపై చర్చకు వెళ్లనని సిఎం రేవంత్ రెడ్డి మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారని, బుధవారం ఢిల్లీ సమావేశంలో ఎజెండాలో మొదటి అంశమే బనకచర్ల అని పేర్కొన్నారు. బనకచర్లపై చర్చే జరగలేదని రేవంత్ రెడ్డి బుకాయించడం మంచి పద్ధతి కాదని హితువు పలికారు. ఎపి, తెలంగాణ ముఖ్యమంత్రుల మధ్య బనకచర్ల ప్రాజెక్టుపై చర్చలు జరిపారని తెలియజేశారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తే గోదావరి జలాలు హక్కులు తెలంగాణ రాష్ట్రం కోల్పోతుంద న్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు గోదావరి జలాలను ఎపి సిఎం చంద్రబాబు నాయుడు చేతిలో పెట్టారని దుయ్యబట్టారు. బనకచర్లతో తెలంగాణకు జరుగుతున్న నష్టం గురించి చెప్పడం లేదని కవిత చురకలంటించారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తే తెలంగాణ ఏడారిగా మారే అవకాశం ఉందన్నారు. తెలంగాణ హక్కులను చంద్రబాబు నాయుడు కాళ్ల దగ్గర తాకట్టు పెట్టారని, దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిపాలించే హక్కులేదని, తక్షణమే రాజీనామా చేయాలని కవిత డిమాండ్ చేశారు. గోదావరి రివర్ మెనేజ్‌మెంట్ బోర్డు హైదరాబాద్‌లో ఉంటే కృష్ణా రివర్ మెనేజ్‌మెంట్ విజయవాడలో ఉంటుందని విభజన చట్టంలో ఉందని చెప్పారు. రెండు నదులకు సంబంధిఒచిన బోర్డు విషయంలో రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని చురకలంటించారు. మన భూభాగంలో ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ రిపేర్లు తెలంగాణ ప్రభుత్వం చేయాలని, ఎపి భూభాగంలో ఉన్న శ్రీశైలం ప్రాజెక్ట్ రిపేర్లు చంద్రబాబు ప్రభుత్వం చేయాలని విభజన చట్టంలో ఉందన్నారు. నదులు అనుసంధానం విషయంలో కమిటీలు ఉన్నాయని, ఇప్పుడు కొత్తగా తీసుకొచ్చింది ఏమీ లేదని కవిత మండిపడ్డారు.




# బీహార్‌లో నితీష్ ఉచిత వల

**• 125 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఆఫర్**

**పాట్నా,జూలై17:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో నితీష్ ప్రభుత్వం ఓటర్లపై ఉచితాల వలను ప్రయోగించింది. ప్రజలకు 125 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితమని గురువారం ప్రకటించారు. మొదటి నుండి రాష్ట్రవ్యాప్తంగా తక్కువ ధరలకు విద్యుత్‌ను అందిస్తున్నాము. ఇప్పుడు ఆగస్ట్ 1 నుండి అంటే జులై బిల్లు నుండే రాష్ట్రంలోని గృహ వినియోగదారులు 125 యూనిట్ల విద్యుత్ వరకు ఎలాంటి నగదు చెల్లించాల్సి అవసరం లేదు. దీంతో రాష్ట్రంలోని మొత్తం 1.67కోట్ల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని ఎక్స్‌లో పేర్కొన్నారు. రాబోయే మూడేళ్లలో గృహాల పైకప్పులపై లేదా ప్రభుత్వ స్థలాల్లో సౌరవిద్యుత్ ఎ÷-లాంట్లను ఏర్పాటు- చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు. కుటీ-ర్ జ్యోతి పథకం కింద అత్యంత పేద కుటు-ంబాలకు, సౌరవిద్యుత్ ఎ÷-లాంట్లకు అయ్యే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని, మిగిలిన వారికి ప్రభుత్వం తగిన మద్దతును అందిస్తుందని తెలిపారు. అంటే గృహ వినియోగదారులు ఇకపై 125 యూనిట్ల వరకు విద్యుత్ కోసం ఎటు-వంటి ఖర్చు భరించాల్సిన అవసరంలేదని, రాబోయే మూడేళ్లలో రాష్ట్రంలో 10,000 మెగావాట్ల వరకు సౌరశక్తి అందుబాటు-లో ఉంటుందని అన్నారు. తాము అధికారంలోకి వస్తే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జెడి) నేత, మాజీ డిప్యూటీ- సిఎం తేజస్వీయాదవ్ ప్రకటించిన సంగతి తెలిసిందే. తమ నేత 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితమని ప్రకటించడంతో బీహార్ సిఎం నితీష్‌కుమార్ దిగిరావాల్సి వచ్చిందని ఆర్‌జెడి అధికార ప్రతినిధి శక్తి సింగ్ యాదవ్ ఏద్దేవా చేశారు.

# కాళ్ల పారాణి ఆరక ముందే కాటికి



ఆధునికంగా ప్రపంచంలో ఎన్నో వినూత్న మార్పులు సంతరించుకుంటున్నా, సాంకేతికంగా, వైజ్ఞానికంగా అద్భుతమైన ఆవిష్కరణలు వెలుగులోకి వస్తున్నా సంప్రదాయ మూఢాచారాలు కుటుంబాల్లో పెనవేసుకుంటున్నాయి. కన్యాశుల్కం అన్న దురాచారం వందేళ్ల క్రితం ఉండేది. కాసులకు కక్కుర్తిపడి పండు ముదుసలికి ముక్కుపచ్చలారని బాలికను ఇచ్చి పెళ్లి చేసేవారు. ఆ విధంగా వృద్ధుడైన వరుడు అప్పగించే కట్నాలు, కానుకలు తమ ఆస్తులుగా బాలిక తల్లిదండ్రులు సంతోషపడేవారు. ఎలాగోలా ఆ దురాచారం సమసిపోయినా, వరకట్న దురాచారం మాత్రం ఇంకా జీవిస్తుండటం అత్యంత శోచనీయం. కాళ్ల పారాణి ఆరకుండానే అత్తింటి ఆరళ్లు, వరకట్న వేధింపులు పీడిస్తున్నాయి. ఈ వేధింపుల కారణంగా వధువు కన్నవారు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. తెలంగాణలో ఎక్కువగా రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాల్లోనే వరకట్న వేధింపు కేసులు నమోదవుతున్నాయి. హైదరాబాద్‌లో వరకట్న మరణాలు 2023లో 11 ఉంటే, గత ఏడాది 2024 లో 12కు చేరాయి. ఈ ఏడాది గత ఐదు నెలల్లో ఆరుకు పైగా చోటుచేసుకోవడం గమనార్హం. కెపిహెచ్‌బి కాలనీకి చెందిన ప్రైవేట్ ఉద్యోగికి ఖమ్మం జిల్లా యువతితో వివాహమైంది. కొద్ది రోజులకే వరుని కిరాతకం బయటపడింది. మరో రూ. 10 లక్షలు కావాలని భార్యను వేధించి, హింసించేవాడు. ఈ సంగతి తెలిసి ఎలాగోలా తర్వాత ఇస్తామని అత్తింటివారు హామీ ఇచ్చినా వేధింపులు ఆగలేదు. చివరకు ఆమె ఆత్మహత్య చేసుకోక తప్పలేదు.అగ్నిసాక్షిగా వివాహం చేసుకున్న అర్ధాంగి వైద్య ఖర్చులకు కూడా కొందరు భర్తలు లెక్కలు కడుతున్నారు. కిడ్నీ సమస్య లేదా గుండె జబ్బులు ఏవైనా వస్తే అవి నయం అయ్యేవరకు పుట్టింటి వద్దనే ఉండాలని బలవంతంగా పంపించేస్తున్నారు. ఆడపిల్ల పుట్టగానే భవిష్యత్తుకు కావాల్సిన డబ్బు పుట్టింటినుంచి తీసుకు రావాలని కొందరు భర్తలు తీవ్ర ఒత్తిడి చేస్తున్నారని కూడా ఫిర్యాదులు అందుతు న్నాయని పోలీసులు చెబుతున్నారు. ఈ పరిస్థితి ఒక్క తెలంగాణ లోనే కాదు దేశం మొత్తం మీద కనిపిస్తోంది. దేశంలో గత మూడు నెలలుగా వరకట్నం చావులు ధారావాహికంగా కొనసా గాయి. ఉత్తరప్రదేశ్‌లోని అలిగఢ్‌లో కాల్చిన ఇనుపకడ్డీ శరీరం నిండా వాతలు పెట్టడంతో ఓ వివాహిత చనిపోయింది.రోజూ వరకట్నం కోసం ఆమె వేధింపులకు గురయ్యేదని ఆమె తల్లిదండ్రులు చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లోని పిలిభిత్‌లో అత్తవారు కోరినంత వరకట్నం ఇవ్వలేదని కోడలిని సజీవ దహనం చేశారు. ఛండీగఢ్‌లో నవవధువు వరకట్నం వేధింపుల కారణంగా ఆత్మహత్య చేసుకుంది. తమిళనాడులోని పొన్నేరి సమీపాన పెళ్లైన నాలుగు రోజులకే వరకట్నం వేధింపులకు నవవధువు ఆత్మహత్య చేసుకుంది. తమిళనాడులోని తిరుప్పూర్‌లో పెళ్ళైన రెండు నెలలకే వరకట్నం వేధింపులకు బలి అయింది. ఈ కేసులన్నీ వరకట్న దురాచారం దేశంలో ఇంకా కొనసాగుతోందనడానికి ఉదాహరణ. నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో ప్రకారం 2017 నుంచి 2022 మధ్యకాలంలో ఏటేటా సరాసరిన 7000 వరకట్నం చావుల కేసులు నమోదయ్యాయి. ఇవి కేవలం నమోదైన కేసులే. నమోదుకాని సంఘటనలు ఇంకా ఎన్నో ఉంటాయి.దర్యాప్తు పూర్తయినా, ఛార్జిషీట్లు దాఖలైనా, కోర్టుకు చేరే కేసుల్లో శిక్షపడినవి కొన్ని మాత్రమే. మిగతావి కోర్టు ప్రక్రియల్లో ఇరుక్కుంటున్నాయి. లేదా ఎత్తివేయడం జరుగుతోంది. ఎందుకంటే ఆ కేసులు ఉపసంహరించుకోవడమో లేక రాజీపడడమో జరుగుతోంది. లేదా వ్యాజ్యం సంప్రదింపులతో ముగిసిపోతుంది. కొన్ని కేసుల్లో నిందితుడు సరైన సాక్ష్యం లేక విడుదలవుతున్నాడు. ఏటా సరాసరిన 6500 కేసులు విచారణ అవుతున్నాయి. వీటిలో 100 కేసుల్లో మాత్రమే శిక్షలు పడుతున్నాయి. మిగతా 90% కోర్టులో పెండింగ్‌లో ఉంటున్నాయి. మిగతావి పరిశీలిస్తే కొంతమంది దోషులు విడుదలైపోతున్నారు. కొన్ని కేసులు విచారణకు ముందే ఉపసంహరింపబడుతున్నాయి.మరికొన్ని క్వాష్ అవుతున్నాయి.

# బీఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్సీ కవిత షాక్



హైదరాబాద్, జులై 17: బీఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్సీ కవిత ఊహించని షాక్ ఇచ్చారు. ఇంటిపార్టీపై కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ కరెక్టే అని.. బీఆర్ఎస్ వాళ్ళు ఆర్డినెన్స్ వద్దని చెప్తున్నారు.. అది తప్పు అని కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ వాళ్ళు మెల్లగా తన దారికి రావాల్సిందే అని చెప్పారు.ఇందుకోసం వారు నాలుగు రోజులు టైం తీసుకుంటారేమో అంతే అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. 2018 చట్ట సవరణ చేసి ఆర్డినెన్స్ తేవడం సబబే అని రేవంత్ సర్కార్ కు బహిరంగ మద్దతును ప్రకటించారు. న్యాయనిపుణులతో చర్చించిన తర్వాతే ఆర్డినెన్స్ కు తాను సపోర్ట్ చేసినట్లు చెప్పారు. తనపై మల్లన్న చేసిన కామెంట్స్ కు బీఆర్ఎస్ పార్టీ రియాక్ట్ కాలేదని.. దానిని వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. ఈరోజు హైదరాబాద్ లోని తన నివాసంలో మీడియా చిట్ చాట్ లో ఎమ్మెల్సీ కవిత ఈ వ్యాఖ్యలు చేశారు.అన్నపై జంక్ సైరన్..?ఎమ్మెల్సీ కవిత, కేటీఆర్ మధ్య దూరం పెరు గుతున్నట్లు కనిపిస్తోంది. అన్నాచెల్లాల మధ్య గ్యాప్ రావడానికి కారణాలు ఏంటి అనేది ఇప్పటికి ఇంకా తెలియరాలేదు. ఇదిలా ఉంటే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న కేటీఆర్.. కవితకు షాక్ ఇచ్చారు. తెలంగాణ బొగ్గగని కార్మిక సంఘం ఇంఛార్జ్‌గా ఉన్న కవిత ప్లేసులో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నియమి ంచారు. కేటీఆర్ తీసుకున్న ఈ నిర్ణయం గులాబీ పార్టీలో, రాజకీయవర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కవితకు ఆ పార్టీలో, అనుబంధ సంఘాల్లోనూ ప్రాధాన్యం తగ్గుతోందంటూ సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం జరుగుతోంది. తాజాగా ఎమ్మెల్సీ కవిత.. బీఆర్ఎస్ పార్టీపై చేసిన ఆరోపణలతో ఆ పార్టీకి, ఆమెకు దూరం పెరిగినట్లు కనిపిస్తోంది. అన్నపై ఉన్న కోపంతో కవిత ఈ వ్యాఖ్యలు చేశారనే చర్చ రాష్ట్ర రాజకీయాల్లో జోరందుకుంది.


# మందుబాబులు బీ కేర్‌ఫుల్ ఇక పట్టపగలు కూడా చుక్కలే



హైదరాబాద్: నగరంలో రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల దృష్ట్యా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. మందేసి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమయ్యే డ్రైవర్ల పనిపట్టేందుకు ఇకపై పగటి పూట కూడా డ్రంక్ అండ్ డ్రైవ్‌లు టెస్ట్‌లు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగానే బుధవారం హైదరాబాద్‌లోని మింట్ కాంపౌండ్ ప్రాంతంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌లు నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో నగర ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ సైతం పాల్గొని డ్రంక్ అండ్ డ్రైవ్‌లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు, మందుబాబులను పట్టుకునేందుకు? సిటీ ట్రాఫిక్? పోలీసుల ఆధ్వర్యంలో ఈ ఆకస్మిక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీసు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ప్రమాదాల నివారణకు చర్యలు డ్రంక్ అండ్ డ్రైవ్ అంటే వీకెండ్స్ నైట్ మాత్రమే చేసారు అనే భావనలో నగరవాసులు ఉన్నారని ఆయన అన్నారు. ట్రాఫిక్ సమస్యల కారణంగా రాత్రి పూటల్లో ఈ టెస్ట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. కానీ కొందరు పగటి పూట కూడా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారని ఆయన వివరించారు. అయితే, గత జూన్ నెలలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ స్కూల్ బస్సు డ్రైవర్ మద్యం సేవించి పట్టుబడ్డారని ఆయన తెలిపారు ఇదొక్కటే కాదు ఇలా మొత్తం 35 మంది పాఠశాల బస్సు డ్రైవర్లు ఈ తనిఖీల్లో పట్టుబడటం తమను ఆశ్చర్యానికి గురిచేసిందని ఆయన వివరించారు. ఈ క్రమంలోనే డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలనే ఆలోచనతోనే డేటైంలో కూడా ఈ తనిఖీలు చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా.. వాహనాల రద్దీ తక్కువగా ఉండే ప్రాంతాల్లో మాత్రమే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటితో పాటు ఇలాంటి కేసులను తగ్గించేందుకు రాబోయే రోజుల్లో మరిన్ని చర్యలు చేపడతామన్నారు.మైనర్లు డ్రైవింగ్‌లో దొరికితే.. 25 ఏళ్ల వరకు నోలైసెన్స్‌మరోవైపు మైనర్?లు డ్రంక్ ఎండ్ డ్రైవ్?లో పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగరంలో మైనర్ డ్రైవింగ్?పై స్పెషల్ ఫోకస్ పెట్టినట్లు ఆయన తెలిపారు. గడిచిన కొన్ని రోజులుగా ఇప్పటి వరకు సుమారు 4,500 మైనర్ డ్రైవింగ్ కేసులను నమోదు చేసినట్టు ఆయన తెలిపారు. 2,800 వాహనాల రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని ఆర్టీవో అధికారులకు సమాచారం ఇచ్చామన్నారు. 863 వాహనాల రిజిస్ట్రేషన్‌లను రద్దు చేశామన్నారు. మైనర్ డ్రైవింగ్?లో పట్టుబడితే వాళ్లకు 25 ఏళ్ల వరకు డ్రైవింగ్ లైసెన్స్ రాకుండా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. నగరంలో ఇప్పటివరకు సుమారు 30వేల డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయని.. అందులో వెయ్యి మందికి పైగా జైలుకి వెళ్లి వచ్చారని ట్రాఫిక్ సీపీ వెల్లడించారు.

# జీవ్ యువ వికాసం వికసించెనా సందిగ్ధంలో లబ్ధిదారులు

హైదరాబాద్ జూలై 17: నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 3 నెలల క్రితం రాజీవ్ యువ వికాసం పథకానికి శ్రీకారం చుట్టింది. పథకం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, మైనార్టీలకు రూ.50 వేల నుంచి మొదలుకొని రూ.4 లక్షల వరకు వివిధ రకాల యూనిట్ల కొనుగోలుకు బ్యాంకు లింకేజీతో కూడిన రుణాలు అందించాలని నిర్ణయించింది. రూ.50 వేల యూనిట్‌కు 100 శాతం సబ్సిడీ, రూ.2 లక్షల రుణాలకు 80 శాతం సబ్సిడీ, రూ.2లక్షల పైనుంచి రూ.4 లక్షల యూనిట్ల కోసం 70 శాతం సబ్సిడీ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం రేషన్ కార్డు కలిగిన ప్రతి నిరుపేద కుటుంబంలోని ఒక్కరికి మాత్రమే దరఖాస్తు చేసుకు నేందుకు అవకాశం కల్పించింది. ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్ పద్ధతిలో దరఖాస్తులు స్వీకరించారు.రంగారెడ్డి జిల్లాలో 78,789 మంది దరఖాస్తులు..రాజీవ్ యువ వికాసం పథకానికి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 27,828 యూనిట్లు లక్ష్యం కాగా జిల్లాలో వివిధ వర్గాలకు చెందిన నిరుద్యోగులు 78,789 మంది దరఖాస్తు చేసుకున్నారు. అయితే లబ్ధిదారుల ఎంపిక కోసం మం డలాల వారీగా రుణ లక్ష్యాలను ఖరారు చేశారు. దీంతోపాటుగా అధికారులు దరఖాస్తుదారులకు సంబంధిత బ్యాంకు సిబ్బందితో కలిసి ఇంటర్వ్యూలు సైతం నిర్వహించారు. దీంతో లబ్ధిదారుల్లో ఆశలు మొదలయ్యాయి. ఇందుకు అనుగుణంగానే ఈ పథకాన్ని గత నెల జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం నుంచి ప్రారంభిస్తామని ప్రభుత్వం ప్రకటన చేసింది. కానీ నేటికీ పథకం అమలుకు నోచుకోలేదు. నెల రోజులు గడిచినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టత రాకపోవడంతో దరఖాస్తుదారుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ప్రభుత్వం ఈ పథకాన్ని




కొనసాగిస్తుందా..? లేదా అని నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారు. కాగా పథకం ఎప్పుడు ప్రారంభమవుతుంది. తాము పెట్టుకున్న యూనిట్లు తమకు వస్తాయా అనే ఆశతో లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు. రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 27,828 యూనిట్ల లక్ష్యానికి ఏకంగా 78,789 యూనిట్ల కోసం దరఖాస్తులు రావడంతో మండల స్థాయిలో ఎంపిక చేయాలని అధికారులు నిర్ణయించారు.కొలిక్కిరాని జాబితాలు రుణాల కోసం వచ్చిన దరఖాస్తుల నుంచి మండల స్థాయిలోనే అర్హుల జాబితాలను సిద్ధం చేయాల్సి ఉంది. జాబితాలను జిల్లా స్థాయికి పంంపిస్తే.. అక్కడ బడ్జెట్ అంచనాలను రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాల్సి ఉంది. కానీ మండల లెవె ల్ కమిటీలు తుది జాబితాలను పూర్తి చేయడంలో ఇబ్బం దులు పడుతున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా ఈ కమిటీలో ఎంపీ డీవో, మండల స్థాయి డీఆర్డీఓ సిబ్బంది, బ్యాంక్ ఉండాలిరాష్ట్ర ప్రభుత్వం అధికారులు ఉండగా.. అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్ళ కారణంగానే ఇంకా తుది జాబితాలు సిద్ధం కాలేదని సమాచారం. ఈ నేపథ్యంలో జాబితాలు ఎప్పుడు పూర్తవుతాయి..? మంజూరు పత్రాలు ఎప్పుడు ఇస్తారు అని దరఖాస్తుదారులు ఎదురుచూస్తున్నారు. మండలాల వారీగా దరఖాస్తులు .ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావాల్సి ఉంది.. రాజు యువ వికాసం పథకానికి సంబంధించి ప్రభుత్వం నుండి ఎలాంటి ఆదేశాలు రాలేదని డీఆర్డీఏపీడీ శ్రీలత అన్నారు.. ఇంకా తుది జాబితా కూడా పూర్తి కాలేదు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వస్తే లబ్ధిదారులకు మంజూరు పత్రాలు ఇస్తాం. ప్రభుత్వం ఆదేశాను కోసం ఎదురు చూస్తున్నాం కటింగ్ షాప్ కోసం దరఖాస్తు చేసుకున్న..రాజీవ్ యు వికాసం పథకంలో కులవృత్తి కావడంతో కటింగ్ షాప్ కోసం దరఖాస్తు చేసుకున్నానని యాచారం మండలం మొండిగౌరెల్లికి చెందినరుణాల కోసం వచ్చిన దేవరకొండ మహేష్ అనే యువకుడు చెప్పారు. జూన్ 2 నుంచి రుణాలు ఇస్తామని చెప్పారు. నేటికీ ఇవ్వలేదు ఎవర్ని అడిగిన వివరాలు చెప్పడం లేదు. ప్రభుత్వం వెంటనే స్పందించి రుణాలు అందచేయాలన్నారు.ప్రభుత్వం హామీకి కట్టుబడి ఉండాలిరాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువకుల కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండి రుణాలు మంజూరు చేయాలి. నిరుద్యోగ యువకులను మోసం చేయాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు.

# తెలంగాణ వాదులు భయపడుతున్నదే నిజం అవుతున్నదని: మాజీమంత్రి జగదీష్ రెడ్డి




హైదరాబాద్: తెలంగాణ వాదులు భయపడుతున్నదే నిజం అవుతున్నదని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. తెలంగాణ హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా ఏపీకి దారాదత్తం చేస్తున్నదని విమర్శించారు. కేసీఆర్ ఏ నీళ్ల కోసమైతే పోరాడారో ఆ నీళ్లను రేవంత్ రెడ్డి ఏపీకి కట్టబెడుతున్నారని మండిపడ్డారు. మన నదులు మనకు కాకుండా చేసే కుట్ర జరుగుతున్నదని ఆరోపించారు. ముందు ఢిల్లీకి వెళ్లేది లేదన్న రేవంత్ రెడ్డి.. అక్కడి నుంచి వచ్చిన ఒక్క ఫోన్ కాల్‌తో హుటాహుటిన పయణమయ్యాడని విమర్శించారు. హొటల్లో ఉండి రహస్య ఒప్పందాలు కుదుర్చుకున్నాడని చెప్పారు. మాజీ ఎమ్మెల్యేలు భాస్కర్ రావు, గాదరి కిషోర్ కుమార్‌తో కలిసి తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఢిల్లీ మీటింగ్‌కు సంబంధించి ఓ పత్రిక తెలంగాణలో ఒకలా, ఏపీలో మరోలా హెడ్ లైన్ పెట్టిందన్నారు. జలవివాదాలపై కమిటీ అని తెలంగాణలో, గోదావరి-బనకచర్లపై కమిటీ అని ఏపీ ఎడిషన్‌లో పెట్టారని చెప్పారు. తెలంగాణకు చేస్తున్న ద్రోహమేమిటో తెలుసుకోవడానికి ఇదొక్కటి చాలన్నారు.'రేవంత్ తెలంగాణ ప్రజలకు మోసం చేస్తున్నాడో, చంద్రబాబు ఏపీ ప్రజలకు ద్రోహం చేస్తున్నాడా ఈ వార్తపై చర్చతో తేలిపోవాలి. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావుపై బూతులు కాదు.. కాంగ్రెస్ నేతలు ఈ అంశంపై మాట్లాడాలి. తెలంగాణ సోయి, తెలంగాణ ఆత్మలేని వాళ్ల పాలన నడుస్తోందని తాము మొదట్నుంచి చెబుతున్నది నిజమైంది. సీఎం ఎవరికి భయపడుతున్నాడు, ఎందుకు భయపడుతున్నాడో?. ఒక్క ఫోన్ కాల్‌కు భయపడుతాడా? . తెలంగాణ ప్రజలు రేవంత్‌కు అధికారం ఇచ్చింది చీకటి ఒప్పందాలు చేసుకోవడానికా?. బనకచర్లపై ఇంత పచ్చి అబద్ధం మాట్లాడిన రేవంత్‌కు సీఎం పదవిలో కొనసాగే అర్హత లేదు. అపెక్స్ కౌన్సిల్ మీటింగ్‌కు డిమాండ్ చేయకుండా నిన్నటి మీటింగ్‌కు సీఎం ఎందుకు వెళ్లాల్సి వచ్చింది?. నీ ఒక్కడి పదవి కోసం కోట్లాది ప్రజల హక్కులను బలి పెడతావా. ఎందుకు భయపడుతున్నావ్ రేవంత్ రెడ్డి, మళ్లీ జైలుకు వెళ్లాల్సి వస్తుందని భయపడ్తున్నావా?. తన తప్పు కప్పిపుచ్చుకునేందుకు రేవంత్ రెడ్డి మళ్లీ కేటీఆర్‌కు నోటీసు ఇచ్చి డైవెర్షన్ రాజకీయాలకు తెర తీసే అవకాశముంది.సీఎం చేసిన ద్రోహానికి తెలంగాణ వాదుల రక్తం మరిగిపోతోంది. వెనుకటి కాలంలో రాజులు ద్రోహులుగా ఉండే వారు. స్వతంత్ర పోరాటంలో కూడా ద్రోహం చేసిన వారు ఉన్నారు. ఇప్పుడు తెలంగాణకు రెండో ముఖ్యమంత్రి అయ్యి ప్రజలకు ద్రోహం చేస్తున్నారు. మీడియా రూపాలను తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలి. గోదావరి నదిని ఏపీకి తాకట్టు పెట్టిన సీఎం రేవంత్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలి. కాళేశ్వరం, మేడిగడ్డ దగ్గర పంపులు ఆన్ చేయకుండా గోదావరి జలాలను కిందకు వదిలే కుట్రను రేవంత్ ఇప్పటికే విజయవంతంగా అమలు చేస్తున్నారు. చంద్రబాబుకు వంత పాడుతూ బీజేపీ నేతలు తెలంగాణకు ద్రోహం చేస్తున్నారు.బాధ్యత కలిగిన నాయకులు ప్రతి అక్షరాన్ని జాగ్రత్తగా వాడాలి. జ్ఞానం లేని వాళ్లే గోదావరిపై హక్కులు ఏపీకి కట్టబెట్టే విధానాన్ని సమర్థిస్తూ మాట్లాడుతారు. చంద్రబాబు సహాయకులు రాసిచ్చిన స్క్రిప్టును రేవంత్ చదువుతున్నారు. రేవంత్ గురువులు మోదీ, చంద్రబాబు. వారు చెప్పినట్టు నడుచుకుంటున్నారు. ఏడాదిలో రాహుల్‌ను కలవలేదు కానీ, వారిద్దరిని రేవంత్ ఎన్నో సార్లు కలుస్తున్నారు. రాయలసీమకు నీళ్లిచ్చే ప్రణాళికను కేసీఆర్ చెప్పినట్టు ఇప్పటికీ అమలు చేయవచ్చు. రేవంత్ తీరు దొంగే దొంగ అని అరిచినట్టు ఉంది. రాహుల్ గాంధీకి మూటలు పంపినా మాకు అభ్యంతరం లేదు. కానీ నీళ్ల విషయంలో రేవంత్ తెలంగాణకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోం' అని జగదీష్ రెడ్డి హెచ్చరించారు.

# డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా కొట్టిన లారీ.. రోడ్డుపై పడిపోయిన టమాటాలు



బండ్లగూడ, జూన్ 17: హైదరాబాద్ శంషాబాద్ సమీపంలో టమాటాల లోడ్‌తో వెళ్తున్న లారీ బోల్తా పడింది. శంషాబాద్ నుంచి గుడిమల్కాపూర్ కూరగాయల మార్కెట్‌కు వెళ్తున్న సమయంలో లారీ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. లారీ బోల్తా కొట్టడంతో అందులో ఉన్న టమాటాలు మొత్తం రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయాయి.పీవీ నరసింహారావు ఎక్స్‌ప్రెస్ వే డైరీ ఫార్మ్ చౌరస్తా వద్ద ఈ ప్రమాదం జరిగింది. అయితే టమాటాల లోడ్‌తో వెళ్తున్న రైతులు ఎవరికీ ఏ ప్రమాదం జరగకపోవడం విశేషం. కాగా, ఈ ఘటనతో రహదారిపై చాలాసేపటి వరకు ట్రాఫిక్ స్తంభించింది. దీంతో ఘటనస్థలికి చేరుకున్న పోలీసులు క్రేన్ సాయంతో లారీని పక్కకు తీశారు. అనంతరం రోడ్డుపై పడిన టమాటాలను తొలగించి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చేశారు.

# మైనంపల్లిని నిద్ర లేపితే

## బావా బావమరిదికి చుక్కలు చూపిస్తా



మెదక్ : బీఆర్ఎస్ దుకాణం బంద్ అయ్యిందని, మైనంపల్లిని నిద్ర లేపితే బావా బావమరిదికి చుక్కలు చూపిస్తానని మాజీ మంత్రులు కేటీఆర్ , హరీష్ రావు (లను ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఘాటు వ్యాఖ్యలు చేశారు.గురువారం మెదక్ జిల్లా కేంద్రంలో చందన బ్రదర్స్నూతన షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా మాట్లాడారు. టిఆర్ఎస్ బంద్ చేసి బిఆర్ఎస్ ఏర్పాటు చేశారని, ఇప్పుడు ఆంధ్ర, తెలంగాణ ఫీలింగ్ తెస్తున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్ ను వీడి సర్పంచ్ లు, ఎంపిటిసిలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈనెల 19న గాంధీ భవన్ లో పెద్ద ఎత్తున చేరికలు ఉంటాయని, మైనంపల్లిని నిద్ర లేపితే ఎలా ఉంటదో బావా బావమరిదికి చూపిస్తానని చెప్పారు.మైనంపల్లిని ఎదుర్కోవాలంటే ఫీల్డ్ లోకి రావాలన్నారు. కులం మతం.ఫీలింగ్ తమకు లేదని, పిచ్చి పిచ్చిగా చేస్తే ఏరేస్తామన్నారు. మీడియా సంస్థలు, న్యూస్ ఛానెల్ ఆఫీస్ ల పై బిఆర్ఎస్ నేతలుదాడులకుతెగబడుతున్నారనిమేం దాడులకు పాల్పడితే ఊహించుకోలేరని హెచ్చరించారు.

# గురుకుల పాఠశాల విద్యార్థులను అభినందించిన యోగితా రాణా



మరికల్, జూలై 17: మహబూబ్‌నగర్ జిల్లా మరికల్ మండలంలోని పసుపుల కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో గురువారం రాత్రి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా బస చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. పలు పాఠ్యాంశాలపై విద్యార్థులను ప్రశ్నించి విద్యార్థుల నుండి సరైన జవాబు రావడం పట్ల విద్యార్థులను అభినందించారు. కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉన్నత స్థాయిలో నిలిచే విధంగా ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులతో కలిసి గురువారం ఉదయం అల్పాహారాన్ని స్వీకరించారు.అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురుని ఆకట్టుకున్నాయి. పాఠశాల కార్యదర్శి కేజీబీవీలో బస చేసి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. విద్యార్థులు పాఠశాల కార్యదర్శి అడిగిన ప్రతి ప్రశ్నకు జవాబులు చెప్పడం పట్ల విద్యార్థులను దగ్గర తీసుకొని ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని అభినందించారు.ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, జాయింట్ డైరెక్టర్లు వెంకట నరసమ్మ, మదన్, ఆర్జెడి విజయలక్ష్మి, రాష్ట్ర జిసిడిఓ శిరీష, జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, జి సి డి ఓ నర్మదా, తాసిల్దార్ రామకోటి, ఎంపీడీవో కొండన్న, ఎంపీ ఓ పావని, పాఠశాల ఎస్ఓ రాజ్యలక్ష్మి,ఆర్ఐసుధాకర్‌రెడ్డిఏఎంఓవిద్యాసాగర్, సెక్టోరియల్ ఆఫీసర్‌శ్రీనివాసులు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు



జూలూరుపాడు, జూలై 17 : చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ అన్నారు. గురువారం ఎస్పీ రోహిత్ రాజు ఆదేశానుసారం జూలూరుపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని మాచినపేటతండాలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంట్లో సోదాలు చేపట్టారు. ఈ తనిఖీల్లో రూ.4 వేల విలువ గల గుడుంబా, రూ.15 వేల విలువ గల మద్యం బాటిళ్లు, రూ.3,500 విలువ గల గుట్కా ప్యాకెట్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. అలాగే సరైన పత్రాలు లేని 65 వాహనాలకు రూ.8,900 జరిమానా విధించినట్లు చెప్పారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. మట్కా, జూదం, బెట్టింగ్, గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలోజూలూరుపాడు సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐ రవి, పోలీస్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పారదర్శకత పాటించాలి



దామరచర్ల, జూలై 17 : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జిల్లా స్థాయి మొదలుకుని గ్రామస్థాయి వరకు అధికారులు, సిబ్బంది పారదర్శకత పాటించాలని, ఎలాంటి విమర్శలు, ఆరోపణలకు తావు లేకుండా చూసుకోవాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం దామరచర్ల ఎంపీడీఓ కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఎంపీడీఓ, తాసీల్దార్, మండల ప్రత్యేక అధికారి, గృహ నిర్మాణ శాఖ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సమీక్షించారు. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇండ్లు నిర్మించుకునేలా చూడాలన్నారు.ఇండ్లు నిర్మించుకున్న వారికి నిబంధనల మేరకు వివిధ స్థాయిల్లో చెల్లింపులు చేయాలని, ఇళ్ల నిర్మాణంలో విమర్శలు, ఆరోపణలకు ఆస్కారం ఇవ్వవద్దని చెప్పారు. లబ్ధిదారులు ఇంటి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. నిబంధనలకు లోబడి ఇల్లు నిర్మించుకున్న వారికి మాత్రమే బిల్లుల చెల్లింపు జరుగుతుందన్నారు. ఈ విషయంలో లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, మండల ప్రత్యేక అధికారి, డీసీఓ పత్యా నాయక్, తాసీల్దార్ జావహర్‌లాల్ పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగను కలిసిన అడ్వకేట్ నక్క ప్రమోద్...



**కరీంనగర్ :** పద్మ శ్రీ అవార్డు గ్రహీత , ఎంఆర్పీఎస్ , వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవ స్థాపకులు మంద కృష్ణ మాదిగ ని కరీంనగర్ లో అడ్వకేట్ నక్క ప్రమోద్ మర్యాద పూర్వకంగా కలిసి , సత్కరించారు. ఈ సందర్భంగా దివ్యాంగులు పాఠశాలల, కళాశాలలలో ఎదుర్కొంటున్న సమస్యలను నక్క ప్రమోద్ ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ దృష్టికి తీసుకువెళ్లారు . మౌలిక వసతులు, ప్రత్యేక టాయిలెట్లు, రాంపులు, లిఫ్టలతో పాటు, అందుబాటులో బస్సులు వంటి సౌకర్యాల ఏర్పాటు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆయన కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో 15 శాతం ఎస్సీ రిజర్వేషన్, మాదిగ వర్గీకరణ శాతం అమలు జరిగేలా చూడాలని మందకృష్ణ మాదిగ ను కోరారు.

## చింతలపూడి శాసనసభ్యులు వారి సంచలనాత్మకమైన నిర్ణయం



**ఏలూరు జిల్లా :** కార్యకర్తలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలి అలాగే ఆయనను కలవడానికి వచ్చే వారిని ఆప్యాయంగా పలకరించాలి,వారి సమస్య వినాలి అనేటువంటి ఆలోచనతో శాసనసభ్యు లు గారు ఒక మంచి నిర్ణయం తీసుకున్నారు .రేపటి నుంచి ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు కార్యకర్తలు ఎవరైనా ఆయనను కలవడానికి రావచ్చును అని తెలియజేశారు,అలాగే నాయకులు శాసనసభ్యుల వారిని కలవడానికి సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల లోపు కలవాలని సూచించారు, ఒకవేళ అత్యవసరంగా శాసనసభ్యులతో మాట్లాడాలి అనుకుంటే కనుక ఫోన్ కాల్ ద్వారా సంప్రదించవచ్చు అని చెప్పి తెలియజేశారు. ఈ సదవకాశాన్ని అందరూ సమయానుగుణంగా వినియోగించు కోవాలని అందరికీ కూడా తెలియజేస్తున్నాము.

## మిత్రదీప్ ఫౌండేషన్ చేయూత

**సంస్థ వ్యవస్థాపకులు సొంగా సందీప్ ex లిడ్ క్యాప్ డైరెక్టర్**
**మా ద్రుష్టి కి ఏ సమస్య వచ్చిన సకాలంలో స్పందిస్తాం.**



**ఏలూరు జిల్లా :** మిత్రదీప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సొంగా సందీప్ గారి ఆదేశాలతో ఈరోజు ఆ సంస్థ సభ్యులు శిఖా నాగరాజు ధర్మాజీగూడెం కు చెందిన కాట్రూ భవాని అనే నిండు గర్భిణీ ఏలూరు గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా బ్లడ్ తక్కువ అవుతుందని డాక్టర్ లు ఆమె భర్త కు తెలుపడంతో, భర్త వినోద్ సంస్థ వ్యవస్థాపకుడు, రాష్ట్ర మాజీ లిడ్ క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్ కు తెలియపరచగా వెంటనే స్పందించి తమ సభ్యుడికి ఫోన్ ద్వారా సమాచారం తెలుపగానే ఓ పాజిటివ్ బ్లడ్ ను దానం చేశాడు. సకాలంలో బ్లడ్ అందించినందుకు సంస్థ వారికీ భవానీ వినోద్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. మా మిత్రదీప్ ఫౌండేషన్ కు ఏ సమస్య తీసుకువచ్చిన మేము సహాయ చర్యలు చేస్తామని సందీప్ వారి టీం మెంబెర్స్ తెలిపారు.

## స్థానిక ప్రభుత్వా డిగ్రీ కళాశాలలో ఒప్పంద ప్రతిపాదికర పని చేయుచున్న అధ్యాపకులకు రెన్యువల్ కు దరఖాస్తులు

**ఏలూరు జిల్లా :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులకు రెన్యువల్చింతలపూడి 2025-26 విద్యా సంవత్సరమునకు ఒప్పంద ప్రాతిపదికన పనిచేయుచున్న అధ్యాపకులను రెన్యువల్ చేయుటకు దరఖాస్తులు కోరుతున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.పి. శ్రీనివాసరావు తెలియజేయుచున్నారు. ఈ నోటిఫికేషన్ ప్రకారం జోన్-II నందు 178 పోస్టులకు రెన్యువల్ జరుపబడునని మరియు 2024- 25 విద్యా సంవత్సరంలో ది 30-04-2025 నాటికి ఒప్పంద అధ్యాపకులుగా పనిచేసిన వారు మాత్రమే అర్హులని వారి రెన్యువల్ ఈ క్రింది షెడ్యూల్ ప్రకారం జరుపబడినని తెలియజేయడమైనది. దరఖాస్తులు స్వీకరించుటకు చివరి తేదీ19-07-2025 మరియు 01-06-2025 నాటికి 60 సంవత్సరాల వయసు నిండినవారుఈ యొక్క రెన్యూవల్ కు అర్హులు కారు అని కూడా తెలియజేయడమైనది.

## రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే అమిలినేని





**అనంతపురం :** ఎన్నో ఏళ్లుగా గుంతల రోడ్డుతో ఇబ్బంది పడ్డ ప్రజలకు నేడు విముక్తి 1.20 కోట్లతో వేపులపర్తి నుంచి పోలేపల్లి వరకు తారు రోడ్డు నిర్మాణం అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండలం వేపులపర్తి నుంచి పోలేపల్లి వరకు నాబార్డు నిధులు 1.20 కోట్లతో తారు రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు స్థానిక నాయకులు ఆర్ అండ్ బీ, అధికారులతో కలసి భూమిపూజ చేశారు.ఎన్నో ఏళ్లుగా గుంతలు పడిన రోడ్డులోనే నానా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు నేడు విముక్తి కలగనుంది. గత ఐదేళ్ల నిర్లక్ష్యానికి గురైన రహదారులకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తిరిగి వాటిని నిర్మిస్తున్నారు.. రోడ్డుకు భూమి పూజ చేయడం త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇవ్వడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# ఆఫ్రికాలో ఉద్యమించిన నల్లజాతి సూర్యుడు

**(18 జూలై "అంతర్జాతీయ నెల్సన్ మండేలా దినోత్సవం" సందర్భంగా)**

దక్షిణ ఆఫ్రికా జాతి వివక్ష వ్యతిరేక పోరాటయోధుడు, న్యాయ వాది, ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ (ఏఎన్‌సి) నాయకుడు, దాణశీలి, ప్రజాసేవకుడు, ప్రజాస్వామ్యయుతంగా ఏర్పడిన దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వంలో తొలి నల్లజాతి దేశాధ్యక్షుడు (1994-99), 27 ఏండ్ల పాటు జైలు జీవితం అనుభవించిన అవిశ్రాంత నల్లజాతి ప్రతినిధి అయిన నెల్సన్ మండేలా పుట్టిన రోజు (18 జూలై 1918) సందర్భంగా ఐరాస చొరవతో ప్రతి ఏట 18 జూలై రోజున "అంతర్జాతీయ నెల్సన్ మండేలా దినం" లేదా "ఇంటర్నేషనల్ డే ఆఫ్ నెల్సన్ మండేలా"ను పాటించడం 18 జూలై 2010 నుంచి ప్రారంభం అయ్యింది. దక్షిణ ఆఫ్రికాలోని "మ్వెజో" గ్రామంలోని "తెంబూ రాయల్" కుటుంబంలో జన్మించిన మండేలా వంశంలో తొలి విద్యావేత్తగా పోర్ట్‌హేర్, విట్‌వాటర్స్రాండ్ యూనివర్సిటీల్లో బిఏ, న్యాయ పట్టాలు పొంది ఉన్నత విద్యావేత్తగా పేరు తెచ్చుకొని, లాయర్‌లా పని చేశారు. పాఠశాల ఉపాధ్యాయుడు తన పేరు ముందు నెల్సన్‌ను చేర్చడంతో నెల్సన్ మండేలా అనే పేరు ఖ్యాతిలోకి వచ్చింది.

**ఉద్యమాలే ఊపిరిగా సాగిన జీవితం:**

1943లో వర్ణవివక్ష వ్యతిరేక పోరాటాలు ప్రారంభించిన మండేలా ఏఎన్‌సి పార్టీలో చేరి శ్వేతజాతి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలు ప్రారంభించారు. వర్ణ వివక్ష పోరాటంలో చురుకుగా పాల్గొనడంతో అరెస్టు కూడా అయ్యారు. ఇదే క్రమంలో మర్క్సిజం వైపు ఆకర్షితులై దక్షిణ ఆఫ్రికా కమ్యూనిస్టు పార్టీలో చేరి రహస్యంగా ఉద్యమాలు చేశారు. శాంతియుతంగా పోరాటం చేస్తూ "ఉమ్కోంటో వీ స్విజ్వే" అనే తీవ్రవాద సంస్థను స్థాపించారు. నాటి శ్వేత జాతి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తూ, 12 జూన్ 1963 రోజున యావజ్జీవ కారాగార శిక్షను విధించడంతో 27 ఏండ్ల పాటు సుదీర్ఘ జైలు జీవితం అనుభవిస్తూ అంతర్జాతీయ మానవాళి దృష్టిని ఆకర్షించారు. జాతీయ, అంతర్జాతీయ ఒత్తిడులకు లొంగిన నాటి ప్రభుత్వం 11 ఫిబ్రవరి 1990న విడుదల చేసింది. జైలులో 466 గదిలో బంధించబడి 63 (1963)లో విడుదల కావడంతో 46663ని మండేలా సంఖ్యగా పిలవబడం జరుగుతోంది.

**తొలి నల్లజాతి దక్షిణ ఆఫ్రికా దేశాధ్యక్షుడు:**

విడుదల అనంతరం నాటి శ్వేతజాతి ప్రభుత్వంతో జరిపిన చర్చల ఫలితంగా 1994లో నిర్వహించిన ఎన్నికల్లో ఏఎన్‌సి పార్టీ నేతృత్వంలో ఏర్పడిన సంకీర్ణ ప్రభుత్వంలో నల్లజాతికి చెందిన తొలి అధ్యక్షుడిగా సేవలు అందించారు. వర్ణ వివక్షను రూపుమాపే కొత్త రాజ్యాంగాన్ని రూపొందించారు. భూసంస్కరణలు, పేదరిక నిర్మూలన, స్వపరిపాలనలకు పట్టం కట్టిన మండేలా నల్లజాతి ఉద్ధారకుడిగా చరిత్రలో నిలిచిపోయారు. 1998-99 మధ్య అలీనోద్యమం సెక్రెటరీ జనరల్‌గా విశిష్ట సేవలు అందించారు. రెండవ దఫా అధ్యక్షుడిగా సేవలు అందించడాన్ని ఇష్టపడకుండా తన పేరున ఒక ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసి పేదరిక నిర్మూలన, హెచ్ఐవి-ఎయిడ్స్ వ్యతిరేక పోరాటాలు చేశారు.

**ఏ లాంగ్ వాక్ టు ఫ్రీడం - మండేలా జీవితం:**

"అంతర్జాతీయ నెల్సన్ మండేలా దినోత్సవం" సందర్భంగా పేదరిక నిర్మూలన కేంద్రంగా అన్నదాన కార్యక్రమాలు, వృద్ధుల పట్ల ఆదరణ, యువతకు ప్రేరణాత్మక కార్యక్రమాలు, స్వచ్ఛంద సేవలు, పరిసరాల పరిశుభ్రత లాంటి కార్యక్రమాలు నిర్వహించవచ్చు. వర్ణ సమానత్వం, స్వేచ్ఛాయుత పౌర సమాజం, సమానావకాశాల కల్పన, సుహృద్భావ వాతావరణం, ప్రజాస్వామ్య పరిరక్షణ, అందరికీ అందుబాటులో విద్య లాంటి కనీస అంశాలకు అంకితభావంతో సేవలు అందించిన నల్లజాతి వెలుగుల సూరీడు మండేలా నేటి యువతకు నిత్య ప్రేరణగా నిలుస్తూ, భవిష్యత్తుకు దారులు చూపే దారి దీపం అవుతున్నారు. "ఏ లాంగ్ వాక్ టు ఫ్రీడం" అనబడే పేరుతో ఆత్మకథను రాసిన మండేలాను "దక్షిణ ఆఫ్రికా గాంధీ"గా పిలవడం సముచితంగా వుంది. మండేలా 67 ఏండ్ల జీవితాన్ని ప్రేరణగా తీసుకొని 67 నిమిషాలు ప్రజాహిత సేవలో అందరం గడిపి ఆయనకు అసలైన నివాళి అర్పించాలి.సామాజిక న్యాయమే ఊపిరిగా జీవించిన ప్రజాస్వామ్య జ్యోతి మండేలాను భారత రత్న, నోబెల్ శాంతి బహుమతి, దక్షిణాఫ్రికా జాతి పిత, జవహర్‌లాల్ నెహ్రూ అంతర్జాతీయ సయోధ్య పురస్కారం లాంటి 250కి పైగా పురస్కారాలు ఆయన్ని వరించి మురిసి పోయాయి. ప్రతిష్టాత్మక 'మడిబా' అనే బిరుదును పొందిన మండేలా 05 డిసెంబర్ 2013న తుది శ్వాస విడిచారు.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# ఆక్రమణలు తొలగించి డ్రైనేజి ఏర్పాటు చేయించి సమస్య పరిష్కరిస్తాం ఎమ్మెల్యే అమిలినేని





**అనంతపురం :** ప్రజల సమస్యలు, సంక్షేమ పథకాలు అందుతున్న తీరు తెలుసుకునేందుకే ఇంటింటికి పర్యటన.ఎమ్మెల్యే అమిలినేని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి ఒక్కరు గ్రామాల్లో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ వారికి ఏ సమస్యలు ఉన్నాయి, వారి ఇంట్లో తల్లికి వందనం వచ్చిందా లేదా, పింఛన్ వస్తుంటే ఎంత వస్తోంది, ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నాయి అంటూ తెలుసుకునేందుకు ఇంటింటికి తెలుగుదేశం చేపట్టామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారునేడు బ్రహ్మసముద్రం మండలం గుండిగానిపల్లి గ్రామంలో సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమంలో ఇప్పటి వరకు అందించిన సంక్షేమ పథకాలు, వారికి ఉన్న సమస్యలు తెలుసుకునేందుకు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మండల పార్టీ నాయకులు, గ్రామస్థులు,కార్యకర్తలతో కలసి పాల్గొనగా గ్రామస్థులు, నాయకులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఎస్సీ కాలనీలో దారి పొడవున ఆక్రమణలు జరిగి మురుగు నీరు బయటకు వెళ్లకుండా రోడ్ల మీద నిలబడిపోయి కాలనీ వాసులు నడిచేందుకు కూడా ఇబ్బంది కరంగా మారిందని వెంటనే సర్వే చేసి ఆక్రమణలు తొలగించాలని తాహసీల్దార్ కు తెలిపారు రోడ్డుకు ఇరువైపులా కాలువ తవ్వి మురుగు నీరు నిలవకుండా చేస్తామని హామీ ఇచ్చారు.ఒక్కో ఇంట్లో నలుగురు, ఐదుగురు చదువుతున్న కుటుంబాలకు కూడా తల్లికి వందనం వంద శాతం వచ్చిందని మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా వారి ఖాతాల్లోకి నగదు జమచేయడం జరుగుతుందన్నారు.. సుపరి పాలనలో తొలి అడుగులో భాగంగా సమస్యలు తెలుసుకునేందుకు ఇంటింటికి వెళుతుంటే ఎమ్మెల్యే, అధికారులతో కలసి తమ ఇంటి దగ్గరికే వచ్చి సమస్యలు తెలుసుకుంటుండడం చూసి సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు.ప్రతి గ్రామంలోనూ పర్యటిస్తామని తెలిపారు.

# ఎంపీ క్యాంప్ కార్యాలయంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన లబ్ధిదారులకు చెక్కులు పంపిణి చేసిన అంబికా




**అనంతపురం :** కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది.

జిల్లాలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన లబ్ధిదారులకు మొత్తం రూ. 10,06,316 విలువైన చెక్కులు నా చేతుల మీదుగా అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని అనంత ఎంపీ ఒకింత భావోద్యోగాలకు లోనై ఆనందం వ్యక్తం చేశారు ఆర్థిక, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న కుటుంబాలకు ఈ సహాయం కొద్దిపాటి ఊరటనిచ్చే ప్రయత్నం.

లబ్ధిదారులు వ్యక్తపరిచిన ధన్యవాదాలు మరియు భావోద్వేగాలు నాకు మరింత బాధ్యతను గుర్తుచేస్తాయని ప్రజల కష్టాన్ని అర్థం చేసుకొని, వారి కోసం నిలవడమే ప్రజానాయకుల ధర్మమని అనంత ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఈ సహాయం అందించినందుకు. కృతజ్ఞతలు తెలియజేశారు

# కర్నూలు ఎయిర్ పోర్ట్ లో ముఖ్యమంత్రికి ఘన స్వాగతం



**కర్నూలు :** కర్నూలు జూలై 17:కర్నూలు ఎయిర్పోర్ట్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.. నంద్యాల జిల్లా మల్యాల పంపింగ్ స్టేషన్ నుండి రాయలసీమ జిల్లాలకు కృష్ణా జలాలను విడుదల కార్యక్రమానికి వెళ్లేందుకు జిల్లాకు విచ్చేసిన ముఖ్యమంత్రి మ. 12.37 నిమిషాలకు కర్నూలు ఎయిర్పోర్ట్ కు చేరుకున్నారు.. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రి వర్యులు గారికి ఘనంగా స్వాగతం పలికారు.. స్వాగతం పలికిన వారిలో ఎమ్ఎల్ సి బిటి నాయుడు, కర్నూల్ ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి, ఎమ్మిగనూరు శాసనసభ్యులు జయనాగేశ్వర రెడ్డి, పత్తికొండ ఎంఎల్ఏ శ్యామ్ బాబు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కురువ సంక్షేమ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, రాష్ట్ర వాల్మీకి సంక్షేమ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, PACS చైర్మన్ రమణ, ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజు, టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కా రెడ్డి, మాజీ ఎంపీ సంజీవ్ కుమార్, మాజీ ఎంఎల్ సి ఇక్బాల్, ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, మంత్రాలయం టీడీపీ ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి, ఆలూరు ఇంచార్జి వీరభద్ర గౌడ్, టీడీపీ నాయకులు తుగ్గలి నాగేంద్ర తదితరులు ఉన్నారు

# తాగునీటి సమస్య తీర్చాలని ఎమ్మెల్యే విరుపాక్షి డిమాండ్ చేశారు



**ఆస్పరి మండలం :** ఆలూరు నియోజకవర్గం ఆస్పరి మండల కేంద్రంలో ఉన్న 33 గ్రామాలకు త్రాగునీటి వసతిని కల్పించాలని ఆస్పరి చౌరస్తాలో రాస్తాలో నిరసన నిర్వహించారు. ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి విలేకరులతో మాట్లాడుతూ..ఆస్పరి మండలంలో ఉండే 33 గ్రామాలకు తీవ్రంగా త్రాగునీటి సమస్య ఉంది అని అన్నారు. నేను ఎలక్షన్ ప్రచారంలో ప్రతి గ్రామంలో వెళ్లినప్పుడు ప్రతి ఒక్క అక్క గారు చెల్లెమ్మ గారు సార్ మాకు త్రాగు నీటి సమస్య ఎక్కువగా ఉందని తెలిప్పారు...వేసవి కాలం వస్తే త్రాగునీరు సమస్య అధికంగా ఉంటుంది..జోలహపురం గ్రామంలో ఎస్ ఎస్ ట్యాంక్ కట్టాలని చాలాసార్లు నేను అధికారులు అడిగాను, కానీ వాళ్లు పట్టించుకోవడం లేదు.. కూటం ప్రభుత్వం దొంగ హామీలు చెప్పి అధికారంలోకి వచ్చారు, కానీ ప్రజల సమస్యల గురించి గాలికి వదిలేశారు.. నేను జిల్లా పరిషత్ మీటింగ్ లో కానీ అన్ని మీటింగ్ లో కూడా ఆస్పరి మండలంలో అన్ని గ్రామాలకు త్రాగునీటి వసతి కల్పించాలని అధికారులను అడిగాను..రాష్ట్ర ఇరిగేషన్ మంత్రివర్యులు మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు ని కూడా చాలాసార్లు నేను మెమోరండం ఇచ్చాను.. ఆస్పరి మండలంలో ఉన్న 33 గ్రామాలకు కూటమి ప్రభుత్వం నీటి సమస్య తీర్చకపోతే కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలపడం జరిగింది..ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ మండల కన్వీనర్, జడ్పీటీసీ, ఎంపీపీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు,తాలూకా కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, కో కన్వీనర్, వైస్సార్సీపీ నాయకులు, కార్య కర్తలు, బీవీర్ అభిమానులు పాల్గొన్నారు

# మేం అడుగుతున్నది గొంతెమ్మ కోరికలు కాదు మీరు ఇచ్చిన హామీలు మంత్రి లోకేష్: ఏఐ ఎస్ ఎఫ్




**అనంతపురం :** పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్లు విడుదల చేయాలని ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేయాలని విద్యారంగ సమస్యలు పరిష్కారానికై విద్యార్థి లోకం పోరాటాలకు సిద్ధం కావాలని గుంతకల్ బిటీ పకీరప్ప భవనం నందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశంఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి డిమాండ్ చేశారు

# తిక్కయ్య స్వామి ఆశ్రయంలో అన్నదానం చేసిన ఆకుల విజయబాబు



**అనంతపురం :**నార్పల మండల కేంద్రంలోని శ్రీ తిక్కయ్య స్వామి ఆశ్రమం నందు గల కోదండ రామస్వామి ఆలయ ప్రాంగణంలో జరుగు శ్రీమద్ మహా భాగవతా పఠనం అంగ రంగ వైభవంగా జరుగుతుంది. కావున ఈరోజు తిక్కయ్య స్వామి ఆశ్రమంలో ఆకుల విజయ్ కుమార్ (బాబు) తన వంతుగా అన్నదానంకార్యక్రమం చేయడం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమంలో ఆకుల బాబు పాల్గొని స్వయంగా ఆయనే అన్నం వడ్డించారు. అన్నదాన కార్యక్రమం జరిపించినందుకు ఆలయ కమిటీ వారు ఘనంగా శాలువాతో సత్కరించి భాగవత పుస్తకాన్ని తీర్థ ప్రసాదాలను ఆయనకు అందజేశారు

# నూతన హాస్టల్ ప్రారంభించడానికి భవనాలను పరిశీలిస్తున్న డి సి ఓ విజయలక్ష్మి



**అనంతపురం :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ను సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొత్త హాస్టల్ను ప్రారంభించమని ప్రభుత్వము నుండి అనుమతులు రావడంతో బాలికల హాస్టలను ప్రారంభించాలని అందుకు అనువైన ప్రభుత్వ భవనాలను ఖాళీగా ఉన్న వాటిని పరిశీలించడానికి డి సి ఓ తో రాప్తాడు మండలం మరూరు గ్రామంలో ఉండే బీసీ హాస్టల్ ను భవనాలను పరిశీలించడానికి వెళ్లడం జరిగింది. విద్యార్థులకు హాస్టలు భవనాలు సౌకర్యవంతంగా ఉన్నాయా లేవని వాటర్ పర్యావరణము పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించడానికి, ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాలు డిమాండ్ మేరకు ప్రభుత్వము కొత్త హాస్టలను ప్రారంభించాలని అనుమతులు మంజూరు చేయడం జరిగింది. విద్యార్థులు అడ్మిషన్లకు కొంతమేరకు డిమాండ్ తగ్గుతుందని దళిత సంఘాలుగా మేము భావిస్తున్నాను అందులో భాగంగానే ఈరోజు ,డి సి ఓతో పాటు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, నేరమెట్ల ఎల్లన్న, మాదిగ విద్యార్థి సంఘా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్, వరప్రసాద్, అప్ప జిల్లా అధ్యక్షులు బంగి ఓబుళపతి. ఎస్సీ ఎస్టీ ఫోరం రాష్ట్ర నాయకులు మీనుగా రామాంజనేయులు, జిల్లా అధ్యక్షులు మరురు వంశీకృష్ణ, ఎమ్మార్పీఎస్ లీడర్ బడిగిరాజు, ఎర్రగుంట్లగంగాధర్, డి సి ఓ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారుద

# సూపర్ కి పాలన తొలి అడుగు పై ఇంటింటి కార్యక్రమం గురించి ఎమ్మెల్యే రోషన్ కుమార్ నాయకులతో చర్చిస్తున్న నియోజకవర్గ ఇన్చార్జి కోళ్ల నాగేశ్వరరావు



**ఏలూరు జిల్లా కాఫ్ :** తలపూడి నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల గురించి, సుపరిపాలనకు తొలి అడుగు ఇంటి - ఇంటి కార్యక్రమం గురించి శాసనసభ్యులు రోషన్ కుమార్ మరియు నాయకులతో చర్చిస్తున్న నియోజకవర్గ పరిశీలకులు కోళ్ల నాగేశ్వరరావు . సంస్థాగత ఎన్నికలు కే.ఎస్.ఎస్, బూత్, క్లస్టర్, యూనిట్ మరియు గ్రామ వార్డు కమిటీలు ఈ ఆదివారం లోపు పూర్తి చేయాలి అని నిర్ణయించడం జరిగింది ఈ సమావేశంలో నియోజకవర్గం సమన్వయకర్తలు కొడాలి వినోద్ గారు, బ్రహ్మరాజు గారు, మరియు మండల అబ్జర్వర్లు పాల్గొన్నారు.

# వృక్షాలే భవిష్యత్ తరానికి వెలుగు... ఫారెస్ట్ మ్యాన్ & పర్యావరణ వేత్త కొమెర అంకారావు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వసలహాదారు ( అడవులు, పర్యావరణం )



**పిడుగురాళ్ల :** జులకల్లు గ్రామ ప్రాథమిక & జిల్లా పరిషత్ హైస్కూల్, పిడుగురాళ్ల మండలం, పల్నాడు జిల్లా పర్యావరణ పరిరక్షణ, మొక్కలు నాటే ఉద్యమంలో భాగంగా పలు పాఠశాలలో మొక్కలు నాటి పరిరక్షణ చేసే కార్యక్రమం ఏర్పాటు చేసినాము. మొక్కలు నాటి పరిరక్షణ చేసిన అదే భవిష్యత్ తరానికి వెలుగు అవుతుంది. ఎక్కడైతే వృక్షాలు ఎక్కువగా ఉంటుందో అక్కడ సంపద బాగుంటుంది. పక్షులు ఆవాసం ఆ ప్రదేశం అవుతుంది. వర్షాలు పడటం, పంటలు బాగా పండటం జరుగుతుంది. ప్రస్తుతం రెడీయేషన్, ఉడుకు, ఎండలు, వేడి గాలులు ఎక్కువ అయిన్నాయి. వీటన్నిటికీ ఒకేఒక్క పరిష్కారం మొక్కలు నాటి పరిరక్షణ చేయడం. జూన్ నుండి ప్రారంభం అయినా ఈ మొక్కలు పండుగ ఉద్యమం సెప్టెంబర్ చివరి వరకు ఉంటుంది. 5 కోట్ల మొక్కలు నాటి పరిరక్షణ చేసే విధంగా ప్రణాళిక ఉంటుంది. ప్రతిఒక్కరు వర్షాకాలంలో మొక్కలు నాటడం ఒక అలవాటుగా, బాధ్యతగా స్వీకరించాలి


# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భోజనశాల ఏర్పాటు చేయాలి విద్యార్థులకు అవసరమైన మరుగుదొడ్లు టాయిలెట్స్ ఏర్పాటు చేయాలి ఎస్ ఎఫ్ ఐ

**తాడిపత్రి :**ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పిడి ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమయం పాత పద్ధతిలోనే కొనసాగించాలని ఎస్ఎఫ్ఐ నూతన తాడిపత్రి పట్టణ కమిటీ 11 మందితో ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది. తాడిపత్రి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్ ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు జైవర్ధన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తాడిపత్రి పట్నంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దాదాపుగా 300 పైబడి విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు మధ్యాహ్న భోజన సమయం సందర్భంగా భోజనశాల లేకపోవడంతో విద్యార్థినీ విద్యార్థులు తరగతి గదుల్లోనూ చెట్ల కింద కూర్చొని భోజనం చేయవలసిన పరిస్థితి ఏర్పడింది జూనియర్ కళాశాలలో భోజనశాల ఏర్పాటు చేయాలని అదేవిధంగా విద్యార్థులకు మరుగుదొడ్లు లేకపోవడం వలన విద్యార్థులు బహిరంగ ప్రదేశాలకు టాయిలెట్ కు వెళ్లవలసిన తీవ్రమైన ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది విద్యార్థులకు అవసరమైన మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని అదేవిధంగా కళాశాల లో విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తులో క్రీడా రంగంలో రాణించాలంటే విద్యార్థులకు క్రీడలు శిక్షణ ఇవ్వడానికి పిడి అవసరం ఉంది వెంటనే ప్రభుత్వం పీడి ను ఏర్పాటు చేయాలని అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ కేంద్రం కి విద్యను అభ్యసించడానికి వస్తున్న విద్యార్థులు కళాశాల ఉదయం 9:00 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ఉండటంవల్ల కళాశాలనికి రావడానికి మరియు ఇంటికి వెళ్లడానికి బస్సు సదుపాయం లేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు గత విద్యా సంవత్సరం కళాశాల సమయంలో ఉందో పాత పద్ధతిలోనే సమయం కొనసాగించాలని అదేవిధంగా విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు పూర్తి కావస్తున్న ఇప్పటివరకు డిగ్రీ కళాశాలలో సంబంధించి ప్రవేశాలు అనుమతి ఇవ్వకపోవడం చాలా దౌర్భాగ్యమైన విషయం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు విద్యార్థులు ప్రవేశాలకు అనుమతించాలని ఆఫ్లైన్ విధానంలోనే అడ్మిషన్స్ ప్రారంభించాలని సందర్భంగా ఎస్ఎఫ్ఐ కోరడం జరిగింది నూతన ఎస్ఎఫ్ఐ తాడిపత్రి పట్టణ అధ్యక్షుడుగా పి.రాజు, పట్టణ కార్యదర్శిగా వరుణ్ కుమార్, ఉపాధ్యక్షుడుగా గంగాధర్, సమీరా, రెడ్డి శిరీష, సహాయ కార్యదర్శులుగా హరీష్ నాయక్,శివకృష్ణ, సుకన్య, సమీరిన్, చరణ్ తేజ్ తదితరులు పంపి సభ్యులుగా ఎన్నికవ్వడం జరిగింది





# ప్రమాదకరమైన వాగుపై..... మనసును హత్తుకునే రూపువే



**అల్లూరు జిల్లా :** రాజోమంగి మండలం కింద్ర గ్రామం వద్ద నిత్యం ప్రవహించే జీవనది మదేరు దీనిపై ఏర్పాటు చేసిన రూప్ -వే ఈ ప్రాంతానికి ఓ ఆకర్షణగా నిలిచింది. తాళ్ల వంతెనలు పర్యాటక ప్రాంతాల్లో వినోదం కోసం ఏర్పాటు చేస్తుంటారు. అయితే ఇక్కడి లోతట్టు గ్రామాల్లోని ప్రజల ఆసుపత్రికి నిత్యవసర సరుకులు కోసం మదేరు దాటి రాజమంగి వచ్చేందుకు సుమారు 15 ఏళ్ల కిందట దీనిని నిర్మించారు. సింగంపల్లి వద్ద కూడా భారీ రూప్- వే ఉంది.

# రంపచోడవరం లో గిరిజన మహిళ మృతి పై నిరసన



**అల్లూరు జిల్లా** రంప చోడవరం ఏరియా ఆసుపత్రి వద్ద గిరిజన సంఘాల నాయకులు గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వైరామవరం మండలానికి చెందిన పార్వతి అనే బాలింత ఇటీవల మృతి చెందింది. ఆమె మృతికి వైద్యులు నిర్లక్ష్యం కారణం అంటూ ధర్నా చేపట్టారు. ఆమె మృతిపై కలెక్టర్ విచారణ చేపట్టాలని సంక్షేమ పరిషత్ నాయకులు డిమాండ్ చేశారు. వైద్యులు ప్రభుత్వంకు వ్యతిరేకంగా వినాదాలు చేశారు.

# విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు




**అల్లూరు జిల్లా .** విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని కలెక్టర్ దినేష్ కుమార్ అధికారులను హెచ్చరించారు. తల్లి జన్మనిస్తూ చనిపోకూడదు శిశు జన్మిస్తూ చనిపోకూడదు,శిశు జన్మిస్తూ చనిపోకూడదని స్పష్టం చేశారు. మదర్ చైల్డ్ ప్రొటెక్షన్ కార్డు నిర్వహణ కీలకమని ఆయన పేర్కొన్నారు. కలెక్టరేట్ లో వైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. మార్చి 2025 నుంచి నేటి వరకు జిల్లాలో జరిగిన మాత శిశు,మరణాలకు కారణాలపై సమీక్ష నిర్వహించారు.

# రైతులకు సాగు నీరు అందించడమే మా ప్రాధాన్యత





**ఏలూరు జిల్లా స్టాఫ్**.కూటమి ప్రభుత్వం వ్యవసాయానికి పెద్దపీట వేస్తుందని పాలవాగు సప్లయ్ చానల్ నీటి సంఘం అధ్యక్షులు మోరంపూడి ప్రసాద్ అన్నారు.పాలవాగు కాలువ పూడిక తీత పనులు గురువారం కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు.గత వైకాపా పాలనలో పంట కాలువలను పట్టించుకున్న దాఖలా లేదన్నారు..కాలువ గత కొన్ని ఏళ్ గా నిర్లక్షానికి గురైయిందని, పూడిక పేరుకు పోవడంతో ఆయకట్టు భూములకు సాగు నీరందడం లేదని స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.ఆయన ప్రోత్సాహం తో పనులు సొంత నిధులతో సుమారు 7 కిలోమీటర్ల మేర పాలవాగు పూడిక తీత పనులు చేపట్టామని సాగునీటి సంఘం అధ్యక్షులు ప్రసాద్ తెలిపారు.కార్యక్రమంలో పాలవాగు సభ్యులు మేకల రాధ, కర్రి సాంబశివరావు, వలసపల్లి నాగేశ్వరరావు, ఉప్పు రాంబాబు ఉప్పలపాటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# వెంకటేశ్వరరావును గౌరవ డాక్టరేట్ తో సత్కరించనున్న గీతం

**పటాన్ చెరు :**భారతదేశ మౌలిక సదుపాయాల అభివృద్ధికి చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఆర్.వీ.ఆర్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు, చైర్మన్ ఆర్.వెంకటేశ్వరరావుకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ను, శనివారం నిర్వహించే 16వ స్నాతకోత్సవంలో ప్రదానం చేయనుంది. మరో ఇద్దరు విశిష్ట వ్యక్తులు- కల్పక్కంలోని ఇందిరాగాంధీ అణు పరి శోధనా కేంద్రం పూర్వ డైరెక్టర్ డాక్టర్ బి.వెంకట్రామన్, ప్రపంచ ప్రఖ్యాత సామాజిక వ్యవస్థాపకుడు, ప్యాడ్ మాన్ గా ప్రసిద్ధి చెందిన అరుణాచలం మురుగనాథం లకు గౌరవ డాక్టరేట్లను ప్రదానం చేయనున్న విషయం విదితమే. ఆర్.వీ.ఆర్ అని ఆప్యా యంగా పిలువబడే వెంకటేశ్వరరావు భారతదేశ మౌలిక సదు పాయాల రంగంలో ఒక మార్గదర్శక శక్తి. తన దార్శనిక నాయ కత్వంలో ఆర్.వీ.ఆర్ ప్రాజెక్ట్స్ జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందిన సంస్థగా ఎదిగింది. నాణ్యత, వినూత్న ఆవిష్కరణ, సకాలంలో పూర్తిచేయడం వంటి నిబద్ధతకు ప్రసిద్ధి చెందింది. రవాణా, శక్తి, నీటి వనరులు, పట్టణ మౌలిక సదుపాయాలు వంటి కీలక రంగాలలో ఆయన కృషి విస్తరించి ఉంది. ఆర్.వీ. ఆర్ పూర్తి చేసిన ప్రతి ప్రాజెక్టు దేశ పురోగతికి అర్థవంతంగా దోహదపడుతోంది అనడంలో అతిశయోక్తి లేదు. అటు వ్యాపార విజయాలతో పాటు, ఇటు ఆర్.వీ.ఆర్ సామాజిక అభివృద్ధికి, ముఖ్యంగా విద్యా రంగంలో లోతైన నిబద్ధతను ప్రదర్శించారు. రామ్ లాల్ ప్రభుజీ ఎడ్యుకేషన్ ట్రస్ట్ కింద నెలకొల్పిన రామా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ చైర్మన్ గా, గ్రామీణ భారతదేశానికి ప్రపంచ స్థాయి విద్యా సౌకర్యాలను తీసుకురావడానికి పరివర్తనాత్మక కార్యక్రమాలకు ఆయన నాయకత్వం వహించారు.

ఈ ప్రయత్నాలలో డిజిటల్ తరగతి గదులు, ఆధునిక అభ్యాస సాంకేతికతలు, విద్యా వాతావరణం యొక్క ఏకీకరణ వంటి వాటి ద్వారా పేద విద్యార్థులు విజయం సాధించడానికి సాధికారత కల్పిస్తున్నారు. గీతం గౌరవ డాక్టరేట్లను ఆయా రంగాలలో శ్రేష్ఠత, నాయకత్వం, సామాజిక ప్రభావాన్ని ప్రదర్శించే వ్యక్తులకు ప్రదానం చేస్తారు. శ్రీ ఆర్. వెంకటేశ్వరరావును ఆయన దార్శనిక నాయకత్వం, దేశ నిర్మాణ ప్రయత్నాలు, విద్య, సమాజ అభివృద్ధి పట్ల అంకితభావాలను గుర్తించి గౌరవిస్తోంది.



# ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు

## - పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**అమీన్ పూర్ :**నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలకు సైతం మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి రక్షిత మంచినీరు అందించేందుకు కృషి చేస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేట రెయిన్బో మెడోస్ కాలనీలో మంచినీటి నల్ల కనెక్షన్లను గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఐలాపూర్ గ్రామంలో పది లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో ఇటీవల విలీనమైన గ్రామాలలో గల కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని



తెలిపారు. మంచినీటి సమస్య పరిష్కారానికి అమీన్ పూర్ పరిధిలో రిజర్వాయర్ల నిర్మాణాలు పూర్తి కావడంతో పాటు పంపిణీ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. విలీన గ్రామాల పరిధిలో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయిస్తున్నామని



తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానంద్, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణ, శ్రీకాంత్, గోవింద్, కాలనీ అధ్యక్షులు జీవన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణలో పర్యవేక్షక సిబ్బందే కీలకం

**అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు**
**వారంలోగా పారిశుద్ధ్యం మెరుగుపరచాలి**
**వాణిజ్య దుకాణాల వద్ద చెత్తకుండీలు తప్పనిసరి**
**4 రోజుల్లో ట్రేడ్ బకాయిలను వసూలు చేయాలి**
**కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ ఆదేశం**



**కర్నూలు :** నగరంలో మెరుగైన పారిశుద్ధ్యాన్ని అందించడంలో పర్యవేక్షక సిబ్బందిదే కీలక పాత్ర అని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ అన్నారు. గురువారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పారిశుద్ధ్య విభాగ పర్యవేక్షక సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజారోగ్యం బాగుండాలంటే పారిశుద్ధ్యం సక్రమంగా ఉండాలని, అదేవిధంగా ప్రజల సహకారం కూడా అంతే అవసరమని పేర్కొన్నారు. వారంలోగా పారిశుద్ధ్యాన్ని గాడిలో పెట్టాలని, పర్యవేక్షక సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పారిశుద్ధ్యం లోపిస్తే ఇకపై సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారానికి ఒకసారి ప్రతి డ్రైనేజీ కాలువలో పూడికతీత పనులు చేపట్టాల్సిందేనని, కార్మికులు యూనిఫాం ధరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాణిజ్య దుకాణాల వద్ద చెత్తకుండీలు తప్పనిసరి ఉండేలా చూడాలని కమిషనర్ ఆదేశించారు. అదేవిధంగా విధంగా ట్రేడ్ లైసెన్స్ బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, నాలుగు రోజుల్లో బకాయిలను పూర్తి స్థాయిలో రాబట్టాలని ఆదేశించారు. మొండి బకాయిదారులపై అవసరమైన చర్యలు తీసుకునేందుకు వెనుకాడొద్దని స్పష్టం చేశారు. త్వరితగతిన బకాయిలను వసూలు చేయడానికి ఆయా సచివాలయంలోని సహచర సెక్రటరీల సహకారం తీసుకోవాలని, బృందంగా ఏర్పడి 4 రోజుల్లో బకాయిల వసూళ్లను పూర్తి చేయాలని ఆదేశించారు. అన్న క్యాంటీన్లలో ఆహారం రుచికరంగా ఉండాలినగర పరిధిలో ఉన్న 5 అన్న క్యాంటీన్లలో మూడు పూటలా ఆహారం రుచికరంగా ఉండాలని, నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాల్సిందేనని కమిషనర్ పి.విశ్వనాథ నిర్వాహకులను ఆదేశించారు. గురువారం ఆయన సెట్కూరు కార్యాలయం సమీపంలోని అన్న క్యాంటీన్ను, అలాగే కృష్ణ నగర్, కల్లూరు, బిర్లా కాంపౌండ్, వెంకటరమణ కాలనీ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను అకస్మిక తనిఖీ చేశారు. పారిశుద్ధ్య పనులను సక్రమంగా నిర్వహించాలని, సమన్వయంతో దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుధ

# మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత

**కర్నూలు నగర మేయర్ బి.వై. రామయ్య**
**22 తీర్మానాలకు స్థాయి సంఘం ఆమోదం**
**రూ.7.31 కోట్ల అభివృద్ధి పనులకు పచ్చజెండా**



**కర్నూలు :** నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేసినట్లు నగర మేయర్ బి.వై. రామయ్య అన్నారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో స్థాయి సంఘ సమావేశం నిర్వహించారు. మొత్తం 22 తీర్మానాలు, రూ.7.31 కోట్ల అభివృద్ధి పనులకు పచ్చజెండా ఊపారు. కార్యక్రమంలో కమిషనర్ పి.విశ్వనాథ, సభ్యులు జుబేర్, యూనూస్, క్రాంతి కుమార్, విక్రంసింహా రెడ్డి, మిద్దె చిట్టెమ్మ, అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఇశ్రాయేలు, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆమోదించిన తీర్మానాల్లో కొన్ని..

1. 200 మంది ప్రత్యేక పారిశుద్ధ్య కార్మికులు కాలపరిమితి మరో 6 నెలలకు పొడిగించి, అందుకు అవసరమైన రూ.1.72 కోట్లు కేటాయించారు.
2. 7వ వార్డు జెండావీధి, సున్నం వీధి ప్రాంతాల్లో సిసి డ్రైన్, రహదారుల నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరు చేశారు.
3. శ్రీ బసవ కూడలి (శ్రీరామ టాకిస్ సర్కిల్) సెంట్రల్ మీడియన్ల అభివృద్ధికి రూ.50 లక్షలు కేటాయించారు.
4. మోక్షగుండం విశ్వేశ్వరయ్య (గాయత్రీ ఎస్టేట్) కూడలి విస్తీర్ణం తగ్గించి, అభివృద్ధి చేయుటకు రూ.25 లక్షలు కేటాయింపు.
5. 46వ వార్డు అశోక్ నగర్ పాలకొట్టాల ప్రాంతంలో డ్రైనేజీ కాలువ నిర్మాణానికి రూ.49.60 లక్షలు కేటాయింపు.
6. 49వ ఎన్.ఆర్. పేట నాయుడు అపార్ట్మెంట్ వద్ద రూ.22 లక్షలతో సిసి రహదారి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.
7. తుంగభద్ర నది వద్ద ఓల్డ్ పంప్ హౌస్ నందు రూ.22.50 లక్షలతో వాహనాల గ్యారేజ్ నిర్మాణానికి పచ్చజెండా ఊపారు.
8. 19వ వార్డు రాంప్రియా నగర్ నందు రూ.45 లక్షలతో బిటి రోడ్డు నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.
9. 20వ వార్డు బిటిఆర్ నగర్ నందు సిసి డ్రైన్, రహదారుల నిర్మాణానికి రూ.49.00 లక్షలు మంజూరు.
10. 31వ వార్డు శరీన్ నగర్ నందు రూ.35.00 లక్షలతో సిసి రహదారి నిర్మాణానికి పచ్చజెండా ఊపారు.
11. పెద్దపాడు నందు రూ.49.90 లక్షలతో సిసి రహదారి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.
12. 29వ వార్డు సాంబశివ నగర్, పార్థసారథి నగర్ ప్రాంతాల్లో రూ.30 లక్షలతో పైప్‌లైన్ నిర్మాణానికి ఆమోదం తెలిపారు.
13. 22 రకాల విద్య, వైద్య సంస్థలకు సంబంధించి 12 సంవత్సరాల క్రితం పెంచిన శానిటేషన్, నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ల జారీ రుసుమను పెంచుతూ ఆమోదం తెలిపారు.
14. సియన్‌జి వ్యర్థాలను ఆగస్టు 1 నుండి ఎక్కడబడితే అక్కడ పాడేయకుండా, నగరపాలక తెలిపిన ప్రైవేటు సంస్థల ద్వారా ట్రాక్టర్‌కు రూ.1,000, టిప్పర్‌కు రూ.2,000 చెల్లించి జొహరపురం సి %డ% డి రీసైక్లింగ్ ప్లాంట్‌కు తరలించుట, నిబంధనలను ఉల్లంఘించిన వ్యక్తులపై రూ.1,000 నుండి రూ.25,000 జరిమానా విధించుటకు కమిషనర్‌కి అధికారాలు బదలాయింపు.
15. 40వ వార్డు సంతోష్ నగర్ నందు రూ.45 లక్షలతో సిసి రహదారులు, డ్రైనేజీ నిర్మాణానికి ఆమోదం తెలిపారు.
16. 18వ వార్డు జొహరపురం అబ్దుల్ సత్తార్ నగర్ నందు రూ.18 లక్షలతో పైప్‌లైన్, రూ.50 లక్షలతో డబ్లూబియం రహదారి నిర్మాణానికి ఆమోదం.
17. 17వ వార్డు జొహరపురం తెలుగు గేరి నందు శిథిలావస్థకు చేరిన పబ్లిక్ టాయిలెట్ల పునః నిర్మాణానికి రూ.38.50 లక్షలు కేటాయింపు

# ఇచ్చిన మాట తప్పను..నూతన అంబులెన్స్ ను ప్రారంభించిన ఎంపీ రఘునందన్ రావు





**రామచంద్రాపురం, :** ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేరుస్తానని మెదక్ పార్లమెంట్ సభ్యులు ఏం. రఘునందన్ రావు అన్నారు. గురువారం తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం వద్ద నూతన అంబులెన్స్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఈ ప్రాంతంలో ప్రచారంలో పాల్గొన్నప్పుడు స్థానిక ప్రజలు, తెల్లాపూర్ నైబర్వుడ్ అసోసియేషన్ ప్రతినిధులు అనేక సమస్యలను తన దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. అందులో ప్రధానంగా ఈ ప్రాంతంలో అంబులెన్స్ లేకపోవడంతో ప్రమాదాలు జరిగినప్పుడు గాయపడిన వారిని ఆసుపత్రి తరలించడానికి అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తన దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. గెలిచిన వెంటనే అంబులెన్స్ అందిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. అందులో భాగంగా నేడు ప్రజలకు మరింత సేవను అందించాలన్న లక్ష్యంతో నూతన అంబులెన్స్ను అందించడం జరిగిందన్నారు. దీనివలన రోడ్డు ప్రమాదంలో ఎవరైనా గాయపడితే సకాలంలో ఆసుపత్రికి తరలించే వీలుంటుందని తెలిపారు. అత్యవసర సమయంలో ఈ అంబులెన్స్ సేవలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన అనేక హామీలను అంచలంచలుగా నెరవేరుస్తూ వస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తెల్లాపూర్ నైబర్వుడ్ అసోసియేషన్ అధ్యక్షులు రమణ పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అనేక కాలనీలో వాసులు డ్రైనేజ్, రోడ్ల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పన్నుచోట్ల వీధి దీపాలు లేక రాత్రి సమయంలో ఇబ్బందులు తప్పడం లేదని తెలిపారు. వర్షాలు పడినప్పుడు రోడ్లపై నీళ్లు నిలుస్తున్నాయని దీని కారణంగా స్థానికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎంపీ రఘునందన్ రావు ఈనెల 26వ తేదీన అన్ని శాఖల అధికారులతో మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తామని తెలిపారు. అన్ని కాలనీలా అధ్యక్షులను ఆ సమావేశానికి పిలిపించి వారి సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ అజయ్, తెల్లాపూర్ నైబర్ వుడ్ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర్ గారి రమణ, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు

# బీడీఎల్ పోలీస్ స్టేషన్ లో స్థల వివాదం




**పటాన్ చెరు :** బీడీఎల్ పోలీస్ స్టేషన్ లో గురువారం ఓ భూమి విషయంలో వివాదం చోటుచేసుకుంది. ఇరు వర్గాల మధ్య జరిగిన భూ వివాదంలో బీడీఎల్ ఎస్ హెచ్ఓ కల్పించు కుని ఒక వర్గానికి మద్దతు పలుకుతున్నారని ఆరోపిస్తూ పోలీసు ఉన్నతాధికారులకు సైతం ఫిర్యాదు చేసిన సదరు భూ యజమాని నల్లగండ్ల నర్సింగ్ గౌడ్ తనకు న్యాయం జరిగేదాకా పోరాడు తానని విలేకరులకు తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ... పాటి గ్రామంలో 186 సర్వే నెంబర్ లో తనకు 38 గంటల భూమి ఉందని తెలిపారు. 185 సర్వేనెంబర్ కు చెందిన ప్లాట్ల యజమానులు తమ స్థలంలోకి వచ్చి తమ భూమి కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని, ఈ భూమిపై ఏడి సర్వే కూడా తమకు అనుకూలంగా ఉన్న తమ భూమి కబ్జా చేయడానికి ప్రయత్నించడం ఇందుకు ఎస్ హెచ్ఓ సహకరించడం తమకు ఇబ్బందిగా మారింది అన్నారు. దీనిపైన ఉన్నతాధికారులు పూర్తి విచారణ చేసి తమకు న్యాయం చేయాలని బాధితుడు కోరాడు. కాగా సివిల్ తగాదాలు కోర్టులో తేల్చుకోవాలని లా అండ్ ఆర్డర్ కాపాడడమే పోలీసుల బాధ్యత అని, ప్రశాంత వాతావరణానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని బీడీఎల్ సీఐ స్వామి గౌడ్ తెలిపారు. ఆయన బీడీఎల్ పోలీస్ స్టేషన్ లో విలేకరులతో మాట్లాడారు. ఎంతటి వివాదమైనా చట్ట పరిధిలోనే వ్యవహరిస్తాం అన్నారు. రాజకీయ పలుకుబడి, బెదిరింపు వ్యవహారాలు పోలీసులను ఏమీ చేయలేవని పాటి భూ వివాదంలో ఇరువర్గాలపై కేసులు నమోదు చేశామన్నారు.

# బోయిని దివాకర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి...

**బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ...**



**తిమ్మాపూర్ :** మండలం రేణిగుంట గ్రామంలో గుండెపోటుతో మృత్యువాత పడ్డ నిరుపేద బోయిని దివాకర్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకులు తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు సొల్లు అజయ్ వర్మ డిమాండ్ చేశారు. బోయిని అకాల మరణం బాధాకరమని , వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని , సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నట్టు చెప్పారు. ఇట్టి బీజేవైఎం మండల అధ్యక్షుడు అరుణ్, బిజెపి నాయకులు రాజు, పుల్లెల రాము ,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, గుడి చైర్మన్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన కర్నూలు జిల్లా ఎస్పీ



**కర్నూలు జిల్లా :** నంద్యాల జిల్లా మల్యాల వద్ద హెచ్ ఎన్ ఎస్ ఎస్ నుండి నీటిని విడుదల చేసే కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు కర్నూలు ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్ కు గురువారం విచ్చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని కర్నూల్ జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు

## బదిలీపై వెళ్లనున్న డిప్యూటీ తాహసిల్దార్ కు, సర్వేయర్లకు ఘన సత్కారం





**యాడికి :** యాడికి మండల తాసిల్దార్ కార్యాలయం నందు పనిచేసి బదిలీపై వెళ్లిన సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ ఎం.కే. సూర్యనారాయణ నలుగురు గ్రామ రెవెన్యూ అధికారులు మరియు పన్నెండు మంది గ్రామ సర్వేయర్లకు ఈరోజు స్థానిక ఎం.పీ.డీ.వో. మీటింగ్ హాల్ నందు ముఖ్య అతిథిగా తహసిల్దార్ గారు విచ్చేసి సన్మాన సభ యందు వీరితో ఉన్న అనుబంధాన్ని మరియు చేసిన సేవలను గుర్తుచేసుకొని ఘనంగా సన్మానించడం జరిగినది..

## సుపరి పాలన తోలి అడుగు కార్యక్రమం లో పాల్గొన్న నియోజకవర్గ ఇన్చార్జి దాసరపల్లి జయచంద్ర రెడ్డి





**మదనపల్లి :** సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా తంబాలపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ దాసరపల్లి జయచంద్ర రెడ్డి కురబలకోట మండలం అధ్యక్షులు సూరి కురబలకోట మండలం తెలుగు యువత అధ్యక్షుడు శెట్టి సీతారాం బాబు ఆధ్వర్యంలో ఇల్లు ఇల్లు తిరిగి ప్రజల సమస్యలు పెన్షన్లు రోడ్లు వీధిలైట్లు కాలువలు పలు అంశాలపై చర్చించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు

## మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ....




**కరీంనగర్ :** కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి వర్యులు , కరీంనగర్ పార్లమెంటు సభ్యులు జన్మదినాన్ని పురస్కరించుకొని మోడీ గిఫ్ట్ పేరు తో అందించిన సైకిలను గురువారం రోజున 1వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో తీగల గుట్టపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు పంపిణీ చేశారు. పదవ తరగతి చదువుతున్న 35 మంది విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ మాట్లాడుతూ పదవ తరగతి నిరుపేద విద్యార్థినీ విద్యార్థుల ప్రయాణ కష్టాలను తీర్చడానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ సైకిలను అందించడం గొప్ప విషయం అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల తరపున కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయు రాలు, ఉపాధ్యాయులు, బిజెపి నాయకులు వోడ్నాల కోటేష్, గాండ్ల శ్రీనివాస్, కైలాస నవీన్, గాండ్ల నరేష్ , కవ్వంపల్లి రవీందర్, గడప భాస్కర్, సురేందర్ రెడ్డి,మూల కిరణ్ కుమార్ , జనుకుటి సుధాకర్, గంగాధర్, కన్నం శేఖర్, వంశీ , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దానిమ్మ పండ్లను తిన్న తరువాత తొక్కను పడేయకండి.. వాటితో కలిగే లాభాలు తెలిస్తే షాకవుతారు..!

దానిమ్మ పండ్లు చూసేందుకు ఎంతో ఆకర్షణీయంగా ఎరుపు రంగులో దర్శనమిస్తుంటాయి. ఈ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. దానిమ్మ పండ్లను చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. కొందరు జ్యూస్ తాగేందుకు ఇష్టం చూపిస్తారు. దానిమ్మ పండ్లను తినడం వల్ల మనకు అద్భుతమైన లాభాలు కలుగుతాయి. పలు వ్యాధులను నయం చేసే శక్తి దానిమ్మ పండ్లకు ఉంటుంది. అయితే దానిమ్మ పండ్లు మాత్రమే కాదు, దాని తొక్క కూడా మనకు ఎంతగానో ఉపయోగపడుతుంది. దీన్ని నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. లేదా తొక్కను ఎండబెట్టి పొడి చేసి దాన్ని కూడా ఉపయోగించుకోవచ్చు. ఇలా దానిమ్మ తొక్కను వాడితే ఎన్నో లాభాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దానిమ్మ తొక్కలతో పలు చిట్కాలను పాటించడం వల్ల వ్యాధులను నయం చేసుకోవచ్చని అంటున్నారు వాపులు, నొప్పులకు..దానిమ్మ తొక్కలో శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. దానిమ్మ గింజల కన్నా అధిక మొత్తంలో యాంటీ ఆక్సిడెంట్లు దాని తొక్కలోనే ఉంటాయి. ముఖ్యంగా ఈ తొక్కలో పాలిఫినాల్స్ అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో ఉండే ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగించడంలో సహాయం చేస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా శరీరంలో అంతర్గత వాపులు తగ్గిపోతాయి. గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. నాడీ సంబంధ వ్యవస్థ సైతం ఆరోగ్యంగా ఉంటుంది. దానిమ్మ పండు తొక్కలో బయో యాక్టివ్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. శరీరంలో ఉండే వాపులను తగ్గిస్తాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. శరీరంలోని నొప్పులు తగ్గిపోతాయి. కండరాల నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. గుండె ఆరోగ్యానికి..దానిమ్మ పండు తొక్కలో యాస్ట్రింజెంట్ గుణాలు ఉంటాయి. ఈ తొక్కలో టానిన్స్ కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి పేగులు, జీర్ణాశయం గోడల మ్యూకస్ పొరను రక్షిస్తాయి. దీంతో విరేచనాల నుంచి ఉపశమనం లభిస్తుంది. పొట్ట, పేగుల్లో ఉండే సూక్ష్మ క్రిములు నశిస్తాయి. మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణశక్తిని మెరుగు పరుస్తుంది. దానిమ్మ పండు తొక్కలో ఉండే పాలిఫినాల్స్ మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. షుగర్ సమస్యకు.. ఈ తొక్కలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ ను తగ్గించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి.

# ఫేవరేట్ జట్టును ప్రకటించిన ఆకాశ్ చోప్రా

## గంగూలీ, మహేంద్ర సింగ్ ధోనీకి దక్కని చోటు








భారత మాజీ క్రికెటర్, వ్యాఖ్యాత ఆకాశ్ చోప్రా తన బెస్ట్ భారత జట్టును ప్రకటించారు. టీమిండియా దిగ్గజ కెప్టెన్లు సౌరవ్ గంగూలీ, మహేంద్ర సింగ్ ధోనీలకు సైతం చోటు కల్పించలేదు. మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్‌ను సైతం పక్కనబెట్టి రవిచంద్రన్ అశ్విన్‌కు తుది జట్టులో చోటిచ్చాడు. ఆకాశ్ చోప్రా బెస్ట్ ప్లేయింగ్ 11 విషయానికి వస్తే.. కెప్టెన్‌గా విరాట్ కోహ్లీని ఎంపిక చేశాడు. కోహ్లీ సైతం టీమిండియా విజయవంతమైన కెప్టెన్‌లలో ఒకడు. అతని కెప్టెన్సీలో టీమిండియా 68 టెస్టుల్లో 40 గెలిచి, 17 మ్యాచుల్లో ఓడిపోయింది. మరో 11 టెస్టులు డ్రాగా ముగిశాయి. సునీల్ గవాస్కర్, వీరేంద్ర సెహ్వాగ్‌లకు ఓపెనింగ్ జోడీగా, మూడోస్థానానికి రాహుల్ ద్రవిడ్, నాలుగో నెంబర్‌లో సచిన్ టెండూల్కర్‌ను ఎంపిక చేశాడు.ఐదోస్థానంలో కెప్టెన్ విరాట్‌ను, వికెట్ కీపర్‌గా రిషబ్ పంత్, ఆల్‌రౌండర్లుగా కపిల్ దేవ్, అశ్విన్‌ను తీసుకోగా.. దిగ్గజ మాజీ స్పిన్నర్ అనిల్ కుంబ్లేతో పాటు ఫాస్ట్ బౌలర్లుగా జస్‌ప్రీత్ బుమ్రా, జహీర్ ఖాన్‌ను ఎంచుకున్నాడు. ఆకాశ్ చోప్రా జట్టులో ఆరుగురు బ్యాట్స్‌మెన్, ఇద్దరు ఆల్ రౌండర్లు, ఓ స్పిన్నర్, ఇద్దరు ఆల్‌రౌండర్లుగా కపిల్ దేవ్, అశ్విన్‌నుఫాస్ట్ బౌలర్లు ఉన్నారు. ఈ జట్టులో ఉన్న సెహ్వాగ్, సచిన్ సైతం బౌలింగ్ చేయగలరు. ప్రస్తుతం భారత జట్టులో ఆడుతున్న బుమ్రా, రిషబ్ పంత్‌కు మాత్రమే ఆకాశ్ చోప్రా చోటిచ్చాడు. ఇదిలా ఉండగా.. విరాట్, రోహిత్ శర్మ ఇద్దరు టెస్టులకు రిటైర్మెంట్ తర్వాత భారత జట్టు తొలిసారిగా ఇంగ్లండ్‌లో పర్యటిస్తున్నది. ఐదు టెస్టుల సిరీస్‌లో టీమిండియా 2-1 తేడాతో వెనుకబడింది. శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని భారత జట్టు ఈ నెల 23 నుంచి ఇంగ్లండ్‌తో మాంచెస్టర్ వేదికగా నాలుగో టెస్టు ఆడనున్నది.

# అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన

## వెస్టిండిస్ విధ్వంసకర బ్యాట్స్‌మెన్ అండ్రీ రస్సెల్




వెస్టిండిస్ ఆల్‌రౌండర్ ఆండ్రీ రస్సెల్ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. వెస్టిండీస్‌తో ఆస్ట్రేలియాతో స్వదేశంలో జరిగే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లోని తొలి రెండు మ్యాచ్‌లు చివరి మ్యాచు లు కానున్నాయి. 37 ఏళ్ల రస్సెల్ ఐదు మ్యాచ్‌ల సిరీస్ కోసం జట్టులో చోటు దక్కించుకున్నాడు. జమైకాలోని సబీనా పార్క్‌లోని హెూంగ్రౌండ్‌లో జరిగే తొలి రెండు మ్యాచులు ఆడి ఇంటరేషనల్ క్రికెట్‌కు వీడ్కోలు పలుకనున్నాడు. విండీస్ క్రికెట్ రిటైర్మెంట్‌ను ధ్రువీకరిస్తూ పోస్ట్ చేసింది. 'దాని అర్థాన్ని పదాలు వివరించలేవు. వెస్టిండీస్‌కు ప్రాతినిధ్యం వహించడం నా జీవితంలో గర్వించదగ్గ విజయాలలో ఒకటి. నేను చిన్నప్పుడు ఈ స్థాయికి చేరుకుంటానని ఊహించలేదు. కానీ , మీరు క్రీడను ఎంత ఎక్కువగా ఆడటం, ప్రేమించడం ప్రారంభిస్తే మీరు ఏమి సాధించగలరో మీరు గ్రహిస్తారు. ఇది నన్ను మెరుగ్గా మారడానికి ప్రేరేపించింది ఎందుకంటే నేను మెరూన్ రంగులో ఒక ముద్ర వేయాలని, ఇతరులకు ప్రేరణగా మారాలని కోరుకున్నాను' అని రస్సేల్ పేర్కొన్నాడు. 'నేను వెస్టిండీస్ తరపున ఆడటం ఇష్టపడతాను. నా కుటుంబం, స్నేహితుల ముందు ఇంట్లో ఆడడం నాకు చాలా ఇష్టం. నా ప్రతిభను ప్రదర్శించడానికి, మరింత ఉత్తమ ప్రదర్శన ఇవ్వడానికి అవకాశం లభిస్తుందికరేబియన్ నుంచి వచ్చే తదుపరి తరం క్రికెటర్లకు రోల్ మోడల్‌గా ఉంటూనే నా అంతర్జాతీయ కెరీర్‌ను ఉన్నతంగా ముగించాలనుకుంటున్నాను' అని పేర్కొన్నారు. రస్సెల్ 2019 నుంచి టీ20 స్పెషలిస్ట్ ప్లేయర్‌గా నిలిచాడు. వెస్టిండిస్ తరపున 84 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. 22.00 సగటు, 163.08 స్ట్రైక్ రేట్‌తో 1,078 పరుగులు చేశాడు. ఇందులో మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అతని అత్యుత్తమ స్కోరు 71 పరుగులు. 30.59 సగటుతో 61 వికెట్లు తీసుకోగా.. అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలు 3/19. వచ్చే ఏడాది భారత్, శ్రీలంక ఆతిథ్యం ఇవ్వనున్న ఐసీసీ టీ20 ప్రపంచకప్‌కు ఏడు నెలల ముందు రస్సెల్ రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇటీవలి కాలంలో రిటైర్మెంట్ ప్రకటించిన రెండో వెస్టిండీస్ విధ్వంసకరమైన ఆటగాడు రస్సెల్. ఇంతకు ముందు నికోలస్ పూరన్ సైతం రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక రస్సెల్ వెస్టిండిస్ తరఫున ఒక టెస్టు మాత్రమే ఆడాడు. 56 వన్డే మ్యాచులు ఆడి 27.21 సగటుతో 1,034 పరుగులు చేశాడు. నాలుగు హాఫ్ సెంచరీలు ఉండగా.. 92 నాటౌట్ అత్యుత్తమ స్కోరు. వన్డేల్లో 31.84 సగటుతో 70 వికెట్లు పడగొట్టాడు. అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలు 4/35. రస్సెల్ 2012, 2016లో ఐసీసీ టీ20 ప్రపంచ కప్‌లను గెలుచుకున్న వెస్టిండీస్ జట్టు సభ్యుల్లో ఒకడు. రస్సెల్ పలు టీ20 లీగ్‌లో కీలకపాత్ర పోషించాడు. 561 మ్యాచ్‌ల్లో 26.39 సగటుతో 9,316 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, 33 అర్ధ సెంచరీలు ఉన్నాయి. అత్యుత్తమ స్కోర్ 121 నాటౌట్. బౌలర్‌గా 25.85 సగటుతో 485 వికెట్లు పడగొట్టాడు. ఉత్తమ గణాంకాలు 5/15. ఇటీవల యూఎస్ఏ లాస్ ఏంజిల్స్ నైట్ రైడర్స్ (%వాూఖ=%) తరఫున మేజర్ క్రికెట్ లీగ్ (%మీూజ%)లో ఆడాడు. తొమ్మిది మ్యాచ్‌లు, ఎనిమిది ఇన్నింగ్స్‌లలో 25.20 సగటుతో 126 పరుగులు చేశాడు. బెస్ట్ స్కోర్ 65 నాటౌట్. 32.90 సగటుతో 10 వికెట్లు కూల్చగా.. 3/30 అత్యుత్తమ గణాంకాలు. అయితే ఈ జట్టు ప్లేఆఫ్స్‌కు చేరుకోలేకపోయింది. పట్టికలో అట్టడుగున నిలిచింది.

# తొక్కిసలాటకు ఆర్సీబీనే కారణం


## కర్ణాటక ప్రభుత్వం సంచలన నివేదిక



బెంగళూరు (ఆర్సీబీ) నిర్వహించతలపెట్టిన విజయోత్సవ ర్యాలీలో తొక్కిసలాట ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా.. సుమారు 50 మంది వరకూ గాయపడ్డారు. ఇక ఈ ఘటనపై కర్ణాటక ప్రభుత్వం సంచలన నివేదికను హైకోర్టుకు సమర్పించింది. ఈ రిపోర్ట్‌లో ఆర్సీబీని సిద్ధరామయ్య ప్రభుత్వం నిందించింది.తొక్కిసలాటకు ఆర్సీబీనే కారణమని పేర్కొంది. విజయోత్సవ పరేడ్ విషయంలో ఆర్సీబీ యాజమాన్యం ఏకపక్షంగా వ్యవహరించిందని ఆరోపించింది. పోలీసులను సంప్రదించకుండా పెద్ద ఎత్తున అభిమానులను ఈవెంట్‌కు ఆహ్వానించినట్లు పేర్కొంది. ఈ మేరకు హైకోర్టులో నివేదిక సమర్పించింది. అయితే, ఈ రిపోర్ట్‌ను గోప్యంగా ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది. ఈ నివేదిక గోప్యతకు ఎలాంటి చట్టపరమైన కారణాలు లేవని పేర్కొంది. ఈ మేరకు ప్రభుత్వం సమర్పించిన రిపోర్ట్‌ను కోర్టు ఆదేశాల మేరకు బహిరంగంగా విడుదల చేశారు.విజయోత్సవ పరేడ్ కోసం ఆర్సీబీ యాజమాన్యం కేవలం సమాచారం మాత్రమే ఇచ్చిందని ప్రభుత్వం పేర్కొంది. నిబంధనల ప్రకారం ఈవెంట్‌కు ఎలాంటి అనుమతులూ కోరలేదని తెలిపింది. ఐపీఎల్‌లో విజయం అనంతరం ఆర్సీబీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో విక్టరీ పరేడ్ గురించి పోస్టు పెట్టినట్లు తెలిపింది. చిన్నస్వామి స్టేడియంలో జరిగే ఈ వేడుకకు ఉచిత ప్రవేశమని ప్రకటించింది. దీంతో స్టేడియం సామర్థ్యానికి మించి 3 లక్షల మందికి పైగా హాజరయ్యారు. ఇలాంటి ఈవెంట్‌ల కోసం కనీసం ఏడు రోజుల ముందే అనుమతులు తీసుకోవాలని ప్రభుత్వం తన నివేదికలో పేర్కొంది. నిర్వాహకులు సరైన ప్రణాళికలు లేకపోవడం, సంబంధిత అధికారులకు ముందస్తు సమాచారం అందించడంలో విఫలం కావడం వల్లే తొక్కిసలాట జరిగిందని ప్రభుత్వం వెల్లడించింది.

## 5 వేల మందిని తొలగిస్తున్నాం

# లేఆఫ్స్ ప్రకటించిన ఇంటెల్




ప్రపంచవ్యాప్తంగా టెక్ ఉద్యోగాల కోత కొనసాగుతున్నది. ఆర్థిక అస్థిరతతో గ్లోబల్ మార్కెట్లలో ఒత్తిడి, లాభాల క్షీణత, ఏఐ వినియోగం పెరగడం.. వెరసి కంపెనీలు ఖర్చులు తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందులో భాగంగా పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగిస్తున్నాయి. తాజాగా చిప్ తయారీ సంస్థ ఇంటెల్‌తన ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. ఈ వారంలో 5 వేల మందికిపైగా ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. కాగా, ఇంటెల్ 4 వేల మంది ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించనున్నట్లు ఇటీవలే అంచనాలు వెలువడిన విషయం తెలిసిందే. అయితే, 4 వేల మంది కాదని, 5 వేల మందిని తొలగిస్తున్నట్లు సంస్థ తాజాగా ప్రకటించింది. ఈ వారంలోనే అమెరికా వ్యాప్తంగా తొలగింపులు ఉంటాయని స్పష్టం చేసింది. ఖర్చులు తగ్గించుకోవడంలో భాగంగా లే ఆఫ్‌లు అమలు చేస్తున్నట్లు వెల్లడించింది. ఒరెగాన్, కాలిఫోర్నియాలో ఎక్కువగా తొలగింపులు ఉంటాయని పేర్కొంది. ఇందులో కాలిఫోర్నియా ఆఫీస్ నుంచి 1,935 మంది, ఒరెగాన్ యూనిట్ నుంచి 2,392 మంది తమ ఉద్యోగాలను కోల్పోనున్నట్లు తెలిసింది. అరిజోనా కార్యాలయం నుంచి 696 మందిపై వేటు పడనున్నట్లు సమాచారం. ఈ ఏడాది మార్చిలో ఇంటెల్ కొత్త సీఈఓగా లిప్-బు టాన్‌బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఆయన ఆధ్వర్యంలో భారీ పునర్వ్యవస్థీకరణ చేపడుతున్న ఇంటెల్, తన ఉద్యోగుల్లో 20 శాతానికి పైగా తొలగించాలని యోచిస్తోంది. భాగంగానే లేఆఫ్స్‌ను ప్రకటించి

# స్వల్ప నష్టాల్లో స్టాక్‌మార్కెట్లు




భారత్‌తో ఇండోనేసియా తరహా వాణిజ్యం ఒప్పందం చేసుకుంటామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొనడం మదు పర్లను కలవరపెడుతోంది. అలా అయితే దేశీయ తయారీ రంగానికి ఇబ్బందులు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలాగే రష్యాతో వ్యాపారం చేస్తే వంద శాతం సుంకాలు విధిస్తామని భారత్, చైనాలకు నాటో దేశాలు హెచ్చరికలు చేయడం కూడా మర్కెట్లను కలవరపరుస్తోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాల్లో కదలాడుతున్నాయి ముగింపు (82, 634)తో పోల్చుకుంటే గురువారం ఉదయం వంద పాయింట్లకు పైగా లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత నష్టాల బాట పట్టింది. ఒక దశలో దాదాపు 100 పాయింట్లు కోల్పయి 82, 532 వద్ద కనిష్టానికి చేరింది. ప్రస్తుతం ఉదయం 10:00 గంటల సమయంలో సెన్సెక్స్ 69 పాయింట్ల నష్టంతో 82, 565 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 22 పాయింట్ల నష్టంతో 25, 189 వద్ద కొనసాగుతోంది.సెన్సెక్స్‌లో బ్లూ స్టార్, ఏంజెల్ వన్, ప్రెస్టీజ్ ఎస్టేట్, సోనా బీఎల్‌డబ్ల్యు, కేఈఐ ఇండస్ట్రీస్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, యూనియన్ బ్యాంక్, మ్యాక్స్ ఫైనాన్సియల్, ఎల్‌టీఐ మైండ్ ట్రీ, ఇండియన్ బ్యాంక్ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 5 పాయింట్ల స్వల్ప నష్టంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 73 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 85.83గా ఉంది.

# టెక్ మహీంద్రా లాభం రూ.1,140 కోట్లు




న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో జూన్‌తో ముగిసిన మొదటి త్రైమాసికం (క్యూ1)లో టెక్ మహీంద్రా ఏకీకృత నికర లాభం రూ.1,140.60 కోట్లుగా నమోదైంది. గత ఆర్థిక సంవత్సరం (2024-25)లో ఇదే కాలానికి ఆర్జించిన రూ.851.5 కోట్ల లాభంతో పోలిస్తే దాదాపు 34 శాతం వృద్ధి కనబరిచింది. కమ్యూనికేషన్స్, రిటైల్, బీఎఫ్ఎస్ఐ విభాగాలు మెరుగైన వృద్ధి సాధించడం ఇందుకు దోహదపడింది. ఈ క్యూ1లో కంపెనీ ఆదాయం వార్షిక ప్రాతిపదికన 2.7 శాతం వృద్ధి చెంది రూ.13,351.2 కోట్లకు పెరిగింది. మార్చితో ముగిసిన త్రైమాసికంతో పోలిస్తే మాత్రం కంపెనీ లాభం 2.2 శాతం, ఆదాయం 0.2 శాతం తగ్గింది. ప్రస్తుతం ఐటీ రంగంలో నెలకొన్న అస్థిర వాతావరణంలో కంపెనీ ప్రణాళికలకు అనుగుణమైన పురోగతిని జూన్ త్రైమాసిక పనితీరు ప్రతిబింబిస్తోందని టెక్ మహీంద్రా సీఈఓ, ఎండీ మోహిత్ జోషి అన్నారు. మరిన్ని ముఖ్యాంశాలు..గడిచిన మూడు నెలల్లో 80.9 కోట్ల డాలర్ల విలువైన కొత్త కాంట్రాక్టులను కంపెనీ దక్కించుకుంది.ఈ క్యూ1లో బీఎఫఎసఐ విభాగం నుంచి ఆదాయంలో వార్షిక ప్రాతిపదికన 4.7 శాతం వృద్ధి నమోదైంది. రిటైల్, లాజిస్టిక్స్, ట్రాన్స్‌పోర్ట్ 3.8 శాతం, కమ్యూనికేషన్స్ 2.5 శాతం వృద్ధి చెందాయి. మాన్యుఫాక్చరింగ్ విభాగ రెవెన్యూ మాత్రం 4 శాతం తగ్గగా.. టెక్నాలజీ, మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ రెవెన్యూ 3.3 శాతం తగ్గింది.ప్రాంతాల వారీగా చూస్తే, యూరప్ మార్కెట్ నుంచి ఆదాయం 11.7 శాతం పెరగగా.. అమెరికా నుంచి రెవెన్యూ 5.9 శాతం తగ్గింది.ఈ జూన్ 30 నాటికి టెక్ మహీంద్రాలో మొత్తం 1,48,517 మంది పనిచేస్తున్నారు. ఏడాది క్రితంతో పోలిస్తే ఉద్యోగులు నికరంగా 897 మంది పెరిగారు. ఐటీ విభాగ సిబ్బంది సంఖ్య మాత్రం 622 తగ్గుదలతో 79,987గా నమోదైంది. ఐటీ విభాగంలో ఉద్యోగుల వలసల (అట్రిషన్) రేటు 12.6 శాతానికి పెరిగింది.బుధవారం బీఎసఈలో కంపెనీ షేరు 1.94 శాతం పెరిగి రూ.1,609 వద్ద ముగిసింది. కంపెనీ త్రైమాసిక ఫలితాలను మార్కెట్ ట్రేడింగ్ ముగిసిన తర్వాత ప్రకటించింది

# బంగారం కొనాలనుకుంటున్నారా.



బంగారం కొనుగోలు చేయాలనుకుంటున్న వారికి ధరలు భారీ ఊరటనిచ్చాయి. వరుసగా రెండో సెషన్‌లో ధరలు పతనమయ్యాయి. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో ధర స్వల్పంగా తగ్గింది. 24 క్యారెట్ల పుత్తడి ధర రూ.500 తగ్గి తులం ధర రూ.98,870కి చేరిందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. అదే సమయంలో 22 క్యారెట్ల పసిడి ధర తగ్గి రూ.400 తగ్గి తులానికి రూ.98,400కి చేరుకుంది. వెండి ధర సైతం రూ.1000 తగ్గడంతో కిలో ధర రూ.1.11లక్షలకు పతనమైంది. ప్రపంచ మార్కెట్లలో స్పాట్ బంగారం ధర ఔన్సుకు 16.41 పెరిగి 3,341.37కి చేరుకుంది. యూఎస్ ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ సుంకాల హెచ్చరికల నేపథ్యంలో గోల్డ్ 3,346కి పెరిగింది. ఈ నెలాఖరు నాటికి ఫార్మారంగంపై సుంకాలు విధించే అవకాశం ఉందని ట్రంప్ పేర్కొన్నారు.దాంతో పాటు సెమీ కండక్టర్లపై అదనపు సుంకాలు విధించే విషయాన్ని అమెరికా పరిశీలిస్తోన్నది. కెనడా, మెక్సికో, యూరోపియన్ యూనియన్‌తో సహా 25 దేశాలపై కొత్త సుంకాలు విధిస్తున్నందున రిస్క్ అపిటైట్ తక్కువగా ఉందని కోటక్ సెక్యూరిటీస్‌లోని కమోడిటీ రీసెర్చ్ ఏవీపీ కైనత్ చైన్వాలా పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా స్పాట్ వెండి దాదాపు 1 శాతం పెరిగి ఔన్సుకు 38.05 డాలర్లకు చేరుకుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. బంగారం బలపడుతుండగా.. వెండి తగ్గుతోంది. అన్నింటికంటే ముఖ్యంగా పెట్టుబడిదారుల ఆసక్తి మళ్లీ పెరుగుతోంది. గత కొన్ని వారాలుగా వెండి ఉత్పత్తులలో పెట్టుబడులు కొనసాగుతున్నాయి. ఫ్యూచర్స్ మార్కెట్‌లో ముఖ్యంగా చైనాలో ఓపెన్ ఇంట్రెస్ట్ కూడా పెరుగుతోంది. ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల గోల్డ్ రూ.99,280 ఉండగా.. 22 క్యారెట్ల పుత్తడి రూ.91వేలుగా ఉన్నది. మరో వైపు వెండి రూ.1.24లక్షలు పలుకుతున్నది.

## ఎట్టకేలకు విడుదల అయిన 'జనకి వీ స్టేట్ ఆఫ్ కేరళ'


గత కొన్నిరోజులుగా వివాదంలో నిలిచిన మలయాళం చిత్రం 'జనకి వీ %జం% స్టేట్ ఆఫ్ కేరళ ఎట్టకేలకు థియేటర్‌లో విడుదలైంది. ఎటువంటి అనౌన్స్‌మెంట్ లేకుండా ఈ సినిమాను మలయాళంలో ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చారు మేకర్స్. పాన్ ఇండియా వైడ్‌గా గత నెల జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ చిత్రం సెన్సార్ బోర్డు వలన వాయిదా పడిన విషయం తెలిసిందే.సురేష్ గోపి, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాకు ప్రవీణ్ నారాయణన్ దర్శకత్వం వహించగా.. కోర్ట్‌రూమ్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కింది. కాస్మోస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై జె. ఫణీంద్ర కుమార్ నిర్మించారు. అయితే ఈ సినిమా విడుదలకు సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ సినిమాలో హీరోయిన్ పాత్ర పేరు జానకి అని ఉండడం వలన అది దేవత సీతకి మరోపేరు అని ఆ పేరుని తొలగించాలని సెన్సార్ బోర్డు కోరింది. దీంతో ఈ వివాదం గత కొన్నిరోజుల ుగా మలయాళం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. అయితే సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్



సర్టిఫికేషన్ సూచనల మేరకు నిర్మాతలు ఈ సినిమా టైటిల్‌ను మార్చడానికి అంగీకరించారు. 'జానకి వర్సెస్ కేరళ' అనే పాత టైటిల్‌ను జానకి వీ %జం% స్టేట్ అఫ్ కేరళ అనే టైటిల్‌తో విడుదల చేయబోతున్నట్లు ప్రకటించారు. దీనికి సంబంధించి ఇటీవలే ట్రైలర్‌ను కూడా విడుదల చేశారు. అయితే విడుదల తేదీ మాత్రం ప్రకటించలేదు. ఇదిలా వుంటే ఎటువంటి అనౌన్స్‌మెంట్ లేకుండా ఈ సినిమా థియేటర్‌లలో విడుదలైంది. ప్రస్తుతం మలయాళంతో పాటు హిందీలో మాత్రమే ఈ సినిమా విడుదల కాగా త్వరలోనే తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు తెలుస్తుంది.

## కీలక డ్యాన్స్ సీక్వెన్స్ కోసం మహేష్ బాబు రిహార్సల్

సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న భారీ ప్రాజెక్ట్ 29. ఈ చిత్రంపై అభిమానుల్లోనే కాదు, ఇండస్ట్రీ వర్గాల్లో కూడా విపరీతమైన ఆసక్తి నెలకొంది. ఇప్పటివరకు మూవీకి సంబంధించిన అధికారిక అప్‌డేట్లు తక్కువగానే వచ్చినప్పటికీ, అప్పుడప్పుడు లీకులు, రూమర్స్ రూపంలో వస్తున్న సమాచారం మాత్రం అంచనాలను పెంచేస్తుంది. ఇన్‌సైడ్ టాక్ ప్రకారం, ప్రస్తుతం రాజమౌళి ఈ సినిమాకు సంబంధించి కీలక సన్నివేశాలని చిత్రీకరించే పనిలో ఉన్నారని తెలుస్తోంది. హాలీవుడ్ స్థాయి విజువల్స్‌తో, పాన్ వరల్డ్ రేంజ్‌లో రూపొందుతున్న ఈ మూవీకి సంబంధించిన ప్రతి ఒక్క సీన్ పర్‌ఫెక్షన్‌తో ఉండాలనే లక్ష్యంతో జక్కన్న పని చేస్తున్నారట. ఇక హీరో మహేష్ బాబు మాత్రం తన కొత్త లుక్ కోసం గట్టిగా వర్కవుట్స్ చేస్తున్నారు. ఈ సినిమాలోకీలక డ్యాన్స్ సీక్వెన్స్ ఉండనుందని, దానికోసం మహేష్ ఇప్పటికే రిహార్సల్స్ ప్రారంభించినట్టు టాక్. రాజమౌళి సినిమాలో ఇది మహేష్‌కు ఛాలెంజింగ్ ఎలిమెంట్‌గా మారనుందని చెబుతున్నారు.29 కోసం దాదాపు వెయ్యి కోట్ల బడ్జెట్ కేటాయించినట్టు సమాచారం. ఇందులో హాలీవుడ్ టెక్నీషియన్లు, విదేశీ నటులు కూడా భాగం కానున్నారు. అడ్వెంచర్ థ్రిల్లర్ నేపథ్యంలో సాగే ఈ చిత్రానికి ఎక్కువ భాగం అడవుల్లోనే షూటింగ్ జరుగనుంది. మొదట కెన్యాలో షెడ్యూల్ ప్లాన్ చేసినప్పటికీ, అక్కడి భద్రతా సమస్యల కారణంగా ఆ ప్లాన్ రద్దు చేయాల్సి వచ్చిందని సమాచారం. ఇక మహేష్ బాబు బర్త్‌డే సందర్భంగా ఆగస్టు 9న ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించిన ఫస్ట్ గ్లింప్స్ విడుదల చేయనున్నారన్న వార్త ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఇది అధికారికంగా ఖరారు కాకపోయినా, ఫ్యాన్స్‌లో హైప్ పెంచుతుంది. గ్లోబల్ స్టాండర్డ్స్‌తో తెరకెక్కుతున్న29 సినిమాపై ఆసక్తి రోజు రోజుకీ పెరిగిపోతుంది. ఇది సాధారణ తెలుగు సినిమా కాదు, హాలీవుడ్ సినిమా స్థాయిలో ఉంటుందని ముచ్చటించుకుంటున్నారు



## పవన్ కళ్యాణ్ బ్లాక్ బస్టర్ మూవీ షూటింగ్‌లో భూమికకి అనుమానం

పవన్ కళ్యాణ్ బ్లాక్ బస్టర్ చిత్రాలలో ఖుషి చిత్రం ఒకటి. ఈ సినిమాని ఎన్ని సార్లు చూసిన బోరింగ్ ఫీల్ రాదు. పవన్ కళ్యాణ్, భూమిక ప్రధాన పాత్రలలో ఎస్ జె సూర్య ఈ చిత్రాన్ని అత్యద్భుతంగా తెరకెక్కించారు. 2001లో వచ్చిన 'ఖుషి' సినిమా, యువతలో క్రేజ్ పెంచిన సినిమా కావడం విశేషం. ఇందులో పవన్ సరసన నటించిన భూమిక చావ్లా ఆ సినిమాతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసింది. ఈ సినిమాకి సినిమాటోగ్రాఫర్ పీసీ శ్రీరామ్ పని చేశారు. అయితే ఈ సినిమాకి సంబంధించి ఓ ఆసక్తికర విషయాన్ని భూమిక ఓ సందర్భంలో పంచుకుంది.ఖుషి మూవీ షూటింగ్ సమయంలో ఒక ఘటన తనను ఎంతో బాధించిందని చెప్పారు. ఒక గుడిలో షూట్ చేస్తున్నాం. అక్కడ దీపం ఆరిపోకుండా, నేను మరియు పవన్ కళ్యాణ్ కలిసి చేతులు పెట్టే సన్నివేశం ఉంది. ఆ సమయంలో నేను మేకప్ చాలా తక్కువగా వేసుకున్నాను. అప్పట్లో నేను ఎక్కువగా మేకప్ వాడే దానిని కాదు. షాట్‌కి సిద్ధమైన తర్వాత పీసీ శ్రీరామ్ గారు నన్ను చూసి ఏంటీ మేకప్? వెళ్లి ముఖం కడుక్కొని రా! అంటూ అందరి సమక్షంలో అన్నారు. తక్కువ మేకప్ అని చెప్పినా వినకుండా, ఆయనే స్వయంగా ఫేస్ వాష్ ఇస్తూ ముఖం క్లీన్ చేసుకుని రావాలని ఆదేశించారని తెలిపింది.ఆ సమయంలో చాలా బాధపడ్డానని చెప్పిన భూమిక, "కాస్త తక్కువ



మేకప్ వేసుకున్నప్పటికీ అది ఆయనకు నచ్చలేదు అని పేర్కొంది. అయితే సినిమా చూసినప్పుడు మాత్రం చాలా హ్యాపీగా ఫీల్ అయ్యాను. పీసీ శ్రీరామ్ గారు నన్ను ఎంతో అందంగా చూపించారు. నన్ను చూసి నేనే ఆశ్చర్యపోయాను అంటూ ఆ సంఘటన గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఖుషి మూవీలో 80 శాతం సీన్లలో నేను నేచురల్ లుక్‌లోనే ఉన్నాను. కొన్ని కీలక సన్నివేశాల్లో మాత్రమే లైట్ మేకప్ వేసుకున్నాను. ఆ నేచురల్ లుక్‌కి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది అని వెల్లడించింది భూమిక. ఖుషి సినిమా పవన్ కళ్యాణ్ కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్స్‌లో ఒకటిగా నిలవడమే కాక, భూమికను కూడా స్టార్ హీరోయిన్‌ని చేసింది.

## 60 ప్లస్ అంటూ వెంకటేష్ సినిమాకి ఇంట్రెస్టింగ్ టైటిల్



విక్టరీ వెంకటేష్ వైవిధ్యమైన సినిమాలతో ప్రేక్షకులని అలరిస్తూ బాక్సాఫీస్ వద్ద రికార్డులు కూడా తిరగరాస్తున్నాడు. ఆయన చివరి చిత్రం సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఏకంగా 300కిపైగా కలెక్షన్స్ రాబట్టింది. ఇక ఇప్పుడు త్రివిక్రమ్‌తో చిత్రం చేసేందుకు సిద్ధమయ్యాడు. వెంకటేష్, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' లాంటి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్లతో వీరిద్దరూ సంచలన విజయం సాధించారు. ఇప్పుడు మళ్లీ అదే రిపీట్ చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నారు. అయితే త్రివిక్రమ్ ఆ రెండు చిత్రాలకి రచయితగా పని చేస్తే తాజా చిత్రానికి దర్శకుడిగా వర్క్ చేయనున్నారు.ఇక వెంకటేష్ % త్రివిక్రమ్ కలయికలో తెరకెక్కబోయే కొత్త చిత్రానికి 'వెంకటరమణ' అనే టైటిల్ ఫిక్స్ చేసినట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. తాజాగా ఈ సినిమాకి డిఫరెంట్ టైటిల్ ఫిక్స్ చేసినట్టు సోషల్ మీడియాలో జోరుగా ప్రచారాలు సాగుతున్నాయి. అబ్బాయి గారు 60ం అనే టైటిల్‌ని త్రివిక్రమ్-వెంకీ మూవీకి అనుకున్నట్టు టాక్. మరి దీనికి సంబంధించి క్లారిటీ ఎప్పుడు వస్తుందో చూడాలి. ఇది పూర్తిగా ఫ్యామిలీ ఆడియన్స్‌ను టార్గెట్ చేసిన వినోదభరితమైన చిత్రమవుతుందని చెబుతున్నారు. త్రివిక్రమ్ ఇప్పటికే స్క్రిప్ట్‌ను ఫినిష్ చేశారట. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జోరుగా సాగుతున్నాయి. త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనుందని సమాచారం. ఓ మిడిల్ క్లాస్ కుటుంబానికి సంబంధించిన భావోద్వేగాలు, హాస్యం మేళవించిన కథతో ఈ సినిమా ఉండబోతోందట.గతంలో 'ఆడవారి మాటలకు అర్థాలే వేరులే', 'ఓం నమో వెంకటేశాయ' చిత్రాల్లో వెంకటేష్‌కి జోడీగా నటించిన త్రిషను చిత్రంలో కథానాయికగా తీసుకునే అవకాశాలు ఉన్నాయి. గతంలో రుక్మిణి వసంత్ పేరు వినిపించినా, ఇప్పుడు త్రిషపై ఆసక్తి చూపుతున్నట్టు టాక్. త్రివిక్రమ్-కుటుంబానికి సంబంధించిన త్రిష 'అతడు' సినిమా తర్వాత మళ్లీ కలిసి చేసింది లేదు. ఇక ఈ చిత్ర షూటింగ్‌ను మూడు నుంచి నాలుగు నెలల వ్యవధిలో పూర్తిచేసి, త్వరగా సినిమాను థియేటర్లకు తీసుకురావాలన్నది త్రివిక్రమ్ ప్లాన్. ఈ సినిమా తర్వాత త్రివిక్రమ్.. ఎన్టీఆర్‌తో మైథాలజికల్ పాన్ ఇండియా ఫాంటసీ ప్రాజెక్ట్ మొదలు పెట్టనున్నాడు.

## అనంత పద్మనాభ స్వామిని దర్శించుకున్న సాయి ధరమ్ తేజ్

టాలీవుడ్ నటుడు సాయి ధరమ్ తేజ్ కేరళ తిరువనంతపురంలోని అనంత పద్మనాభ స్వామిని దర్శించుకున్నాడు. గురువారం ఉదయం తన స్నేహితులతో కలిసి ఆలయానికి వెళ్లిన సాయితేజ్‌కి ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఇక అనంతశయన రూపంలో కొలువై ఉన్న స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశాడు సాయితేజ్. అనంతరం వేదపండితులు అతడికి తీర్థప్రసాదాలు అందజేశారు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి.



## 'నువ్వుంటే చాలే' అంటున్న రామ్ పోతినేని

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని, దర్శకుడు మహేష్ బాబు పీ కాంబినేషన్‌లో వస్తున్న 'ఆంధ్ర కింగ్' చిత్రంపై భారీగా అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టైటిల్ గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన లభించింది. దీంతో తాజాగా చిత్ర బృందం సినిమాలోని మొదటి సింగిల్ 'నువ్వుంటే చాలే' ప్రోమోను విడుదల చేసింది. ఈ పాట యొక్క పూర్తి వెర్షన్‌ను జులై 18న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. రామ్ లిరిక్స్ అందించిన ఈ పాటకు వివేక్ %ఆ% మార్విన్ సంగీతం అందిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్




పాడాడు.రామ్ ఒక సూపర్ స్టార్‌కి డై-హార్డ్ అభిమానిగా కనిపించబోతున్న ఈ చిత్రంలో కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర ముఖ్య పాత్రలో నటిస్తుండగా, భాగ్యశ్రీ బోర్స్ కథానాయికగా నటిస్తుంది. రావు రమేష్, మురళి శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, విటివి గణేష్ ఇతర ప్రముఖ నటీనటులు కీలక పాత్రలలో కనిపించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది.

## ఆ మూడురోజులు థియేటర్లలో రివ్యూలను బ్యాన్ చేయాలి



కొత్త సినిమాలు విడుదలైన తొలి మూడురోజుల వరకు థియేటర్లలో పబ్లిక్ రివ్యూలను షూట్ చేయకుండా నిలిపివేయాలని తమిళ హీరో, నడిగర్ సంఘం ప్రధాన కార్యదర్శి విశాల్ మీడియా ప్రతినిధులతో పాటు థియేటర్ నిర్వాహకులకు విజ్ఞప్తి చేశారు. తమిళ చిత్రం 'రెడ్ ఫ్లవర్' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సినిమా బతికేందుకు తొలి 12 షోలకు థియేటర్‌లో ప్రేక్షకుల రివ్యూలను రికార్డ్ చేయకుండా ఆపివేయాల్సిన అవసరాన్ని విశాల్ నొక్కి చెప్పారు. మీడియా, ఎగ్జిబిటర్స్ అసోసియేషన్‌ను విశాల్ విజ్ఞప్తి చేశారు. ప్రేక్షకుల అభిప్రాయాలను సేకరించే ముందు కంటెంట్ క్రియేటర్లు సైతం థియేటర్‌లోనే సినిమా చూడాలని విశాల్ సూచించారు. యూట్యూబర్లు, కంటెంట్ క్రియేటర్లు సినిమా చూసిన తర్వాత సమీక్షలు చేస్తే.. ఆ తర్వాత ప్రేక్షకుల అభిప్రాయాలు తెలుసుకుంటే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఫీజు కట్టడానికి డబ్బు లేక 10వ తరగతి తర్వాత చదువు మానేసింది ఇప్పుడు స్టార్ హీరోలతో సినిమాలు

సినీరంగుల ప్రపంచంలో తమదైన నటనతో, ప్రతిభతో ఆకట్టుకుంటున్న తారలు చాలా మంది ఉన్నారు. కానీ వెండితెరపై అలరించిన సెలబ్రెటీల జీవితాలు అంత విలాసవంతంగా సాగవు. నటీనటులుగా ఇప్పుడు స్టార్ డమ్ సంపాదించుకున్న తారలు.. ఒకప్పుడు ఎన్నో కష్టాలు అనుభవించిన వారే. టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్ ఇండస్ట్రీలో తమకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న చాలామంది అనేక పోరాటల తర్వాత తమ కెరీర్ నిర్మించుకు న్నారు. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న తార సైతం జీవితంలో అనేక ఒడిదుడుకులను చూసింది. మంచి, చెడు రెండు పరిస్థితుల్లోనూ తమ అద్భుతమైన భవిష్యత్తును నిర్మించుకోవడానికి ధైర్యంగా నిలబడింది. ఒకప్పుడు స్కూల్ ఫీజు కట్టేందుకు డబ్బులు లేకపోవడంతో 10వ తరగతి తర్వాత చదువు మానేసింది. కానీ ఇప్పుడు తన అందం, అభినయంతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది. ఆమె మరెవరో కాదు.. తేజస్విని పండిట్.తేజస్విని 10వ తరగతి వరకు మాత్రమే చదువుకుంది. ప్రస్తుతం ఆమె మరాఠి, హిందీ చిత్రపరిశ్రమలో మంచి గుర్తింపు తెచ్చుకున్న నటి. ఇప్పుడు స్టార్ హీరోల సినిమాల్లో కీలకపాత్రలు పోషిస్తుంది. ప్రస్తుతం ఆమె 'యే రే యే రే పైసా 3' ప్రమోషన్‌లో బిజీగా ఉంది. ఈ సందర్భంగా ఆమె ఒక యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన జీవితం గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంది. తాను నటనారంగంలోకి అడుగుపెట్టాలని ఎప్పుడూ అనుకోలేదని.. చిన్నప్పటి నుంచి ఇంటీరియర్ డిజైనింగ్ లేదా ఫ్యాషన్ డిజైనింగ్ పైనే ఎక్కువ ఆసక్తి ఉండేదని తెలిపింది. కానీ ఈ రెండు కోర్సులకు ఫీజులు రూ.80 వేల




వరకు ఉన్నాయని.. తన తండ్రి డబ్బు లేకపోవడంతో ఆ చదువులు చదవలేదని తెలిపింది.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com